Pubilshed from Eluru PRGI NO : APTEL/25/A1219

# ప్రజాభూమి

ఇది ప్రజల వెలుగు

Prajabhoomi Telugu Daily

www.prajabhoomi.com




ఏలూరు ELURU | సంపుటి : 02 | సంచిక : 114 | శుక్రవారం | మార్చి 27, 2026 | ఎడిటర్ : రామమోహన్ రెడ్డి అంకిరెడ్డిపల్లి | పేజీలు : 12 | వెల : 3 రూ

Vol.No : 02 | Issue No : 114 | Friday | 27 MARCH 2026 | Editor : Ankireddypalle Ramamohan Reddy | Pages 12 | Rs 3/-

Published From : Vijayawada, Anathapuramu, Eluru, Kadapa, Kakiknada, Tirupathi Circulated at Andharapradesh & Telangana



## మార్చి 28న బెంగాల్ ఎన్నికల ప్రచారానికి అమిత్ షా

న్యూఢిల్లీ : పశ్చిమ బెంగాల్ అసెంబ్లీ ఎన్నికల్లో తృణమూల్ కాంగ్రెస్ (టిఎంసి), బిజెపిల మధ్యే ప్రధానంగా పోటీ నెలకొననుంది. దీంతో ఇరుపార్టీలు ఎన్నికల ప్రచారం హోరాహోరీగా సాగిస్తున్నాయి. మార్చి 28న కేంద్ర హోంమంత్రి అమిత్ షా బెంగాల్‌లో పర్యటించనున్నారు. ఈ సందర్భంగా అధికారంలో ఉన్న టిఎంసి అవకతవకల్ని బయటపెట్టేందుకు ఆయన మీడియా సమావేశం ఏర్పాటు చేసి ప్రజల ముందుంచనున్నారు.

- మిగతా 2లో..

## ప్రజల గుండెల్లో ఎన్టీఆర్ పదిలం



### దేశంలోనే మొదటిసారి మహిళలకు ఆస్తిలో సమానహక్కు

- ఎన్టీఆర్ స్ఫూర్తితో ప్రజా సంక్షేమమే ధ్యేయంగా సీఎం చంద్రబాబు పాలన
- సమగ్ర ప్రణాళికతో ఆదర్శ నియోజకవర్గంగా కుప్పం - పెద్ద ఎత్తున పరిశ్రమల రాకతో కుప్పానికి మహర్దశ
- 3వ రోజ కుప్పం పర్యటనలో నారా భువనేశ్వరి

**ప్రజాభూమి ప్రతినిధి,కుప్పం:**

"పరిశ్రమల రాకతో కుప్పానికి మహర్దశ పట్టబోతోందని, అన్ని రంగాల్లో నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నిర్దిష్ట ప్రణాళికలు రూపొందించారని ఎన్టీఆర్ మెమోరియల్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ నారా భువనేశ్వరి తెలిపారు. కుప్పం నియోజకవర్గంలో నాలుగు రోజుల పర్యటనలో భాగంగా 3వ రోజు భువనేశ్వరి పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ముందుగా శాంతిపురం మండలం శివ పురంలోని నివాసంలో స్థానిక నేతలతో నారా భువనేశ్వరి బ్రేక్ ఫాస్ట్ మీటింగ్ నిర్వహించారు. అనంతరం శాంతిపురంలో అన్న క్యాంటీన్ ను ప్రారంభించారు. ఆ తర్వాత రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన ఐటీడీపీ కార్యకర్త రవి కుటుంబసభ్యులను నారా భువనేశ్వరి పరామర్శించారు. రామకుప్పం,మణేంద్రంలో ఎన్టీఆర్ విగ్రహాలను ఆవిష్కరించారు. రామకుప్పంలో శ్రీ కాశీ విశ్వేశ్వర స్వామి ఆలయంలో నిర్వహిస్తున్న ఉత్సవాల్లో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం రామకుప్పం మండలం బల్ల గ్రామంలో మహిళలతో నారా భువనేశ్వరి సమావేశమయ్యారు."

అనంతరం రామకుప్పంలో టీడీపీ కార్యకర్త ముజాహిద్ ఇంటికి వెళ్లి కుటుంసభ్యులతో మాట్లాడారు. సంక్షేమ కార్యక్రమాలు అందుతున్న తీరును అడిగి తెలుసుకున్నారు. అక్కడి నుంచి రామకుప్పం మండలం గోవిందపల్లి గ్రామానికి వెళ్లిన నారా భువనేశ్వరి ఇటీవల మరణించిన టీడీపీ కార్యకర్త ఆనంద్ కుటుంబాన్ని పరామర్శించి ధైర్యం చెప్పారు. పార్టీ అండగా ఉంటుందని వారికి భరోసా ఇచ్చారు.

**ఎన్టీఆర్ హయాంలో మహిళాభ్యున్నతికి బాటలు :**

కుప్పం నియోజకవర్గం రామకుప్పంలో ఎన్టీఆర్ కాంస్య విగ్రహావిష్కరణ కార్యక్రమానికి కార్యకర్తలు, అభిమానులు భారీగా తరలివచ్చారు. దీంతో కిలోమీటరు మేర వారితో పాటే భువనేశ్వరి కలిసి నడిచారు. విగ్రహావిష్కరణ అనంతరం భువనేశ్వరి మాట్లాడుతూ సమాజమే దేవాలయం - ప్రజలే దేవుళ్లు అనే నినాదంతో ఎన్టీఆర్ తెలుగుదేశం స్థాపించారు. ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన ఎన్టీఆర్ విగ్రహాన్ని ఆవిష్కరించడం నా అదృష్టంగా భావిస్తున్నాను.

2 - పేజీలో..





## మార్కాపురంలో ఘోర ప్రమాదం

### 13 మంది సజీవదహనం

**ప్రజాభూమి ప్రతినిధి, మార్కాపురం :** ఆంధ్రప్రదేశ్‌లోని మార్కాపురం జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. గురువారం తెల్లవారుజామున ప్రైవేట్ బస్సు, టిప్పర్ లారీ ఢీకొన్న ఘటనలో 13 మంది ప్రయాణికులు సజీవ దహనమయ్యారు. ఈ ప్రమాదంలో పలువురు తీవ్రంగా గాయపడ్డారు.హైదరాబాద్ నుంచి ప్రకాశం జిల్లా పామూరుకు సుమారు 40 మంది ప్రయాణికులతో ఒక ప్రైవేట్ బస్సు బయలుదేరింది. మార్కాపురం జిల్లా రాయవరం సమీపంలోని క్వారీల వద్దకు రాగానే, ఎదురుగా వస్తున్న టిప్పర్ లారీని బస్సు బలంగా ఢీకొట్టింది. ఈ ప్రమాద తీవ్రతకు బస్సు డీజిల్ ట్యాంక్ పగిలిపోయి ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. వేగంగా వ్యాపించిన మంటల్లో బస్సు, టిప్పర్ రెండూ చిక్కుకున్నాయి.

- మిగతా 2లో..



## బస్సు నదిలో పడి 24మంది మృతి

ఢాకా : బంగ్లాదేశ్‌లో ఘోర ప్రమాదం చోటుచేసుకుంది. ఫెర్రీ ఎక్కేందుకు ప్రయత్నిస్తున్న బస్సు నదిలో పడిపోవడంతో 24 మంది ప్రాణాలు కోల్పోయారు. పలువురు గల్లంతైనట్లు అధికారులు తెలిపారు. ఈ ప్రమాదం రాజ్‌బారి జిల్లాలోని దౌలాడియా టెర్మినల్ వద్ద బుధవారం సాయంత్రం సుమారు 5.15 గంటల ప్రాంతంలో జరిగింది. బస్సు పద్మానదిలో పడిపోయినట్లు వెల్లడించారు. దీనికి సంభవించిన వీడియోలు సోషల్ మీడియాలో షేర్ చేశారు.

- మిగతా 2లో..


## ఏపీలో పూర్వీకుల స్థలాల రిజిస్ట్రేషన్‌లో వీడిన చిక్కులు

- కొత్తగా మార్గదర్శకాలు జారీ చేసిన ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం
- ఇకపై రిజిస్ట్రేషన్‌కు రెవెన్యూ శాఖ సర్టిఫికెట్ తప్పనిసరి కాదు
- ఏపీలో పూర్వీకుల నుంచి వచ్చిన స్థలాలను ఈజీగా రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చు..

2 లో..

**అమరావతి ప్రజా భూమి ప్రతినిధి :** ఏపీలో పూర్వీకుల నుంచి వారసత్వంగా వస్తున్న వ్యవసాయేతర స్థలాల రిజిస్ట్రేషన్‌కు చిక్కుముడులు వీడాయి. ఈ మేరకు ఏపీ ప్రభుత్వం కొత్త మార్గదర్శకాలను విడుదల చేసింది. ఈ స్థలాలను ఈజీగా రిజిస్ట్రేషన్ చేసుకునేందుకు అవకాశం కల్పించింది. ఇకపై రిజిస్ట్రేషన్‌కు రెవెన్యూ శాఖ సర్టిఫికెట్ అవసరం లేదు. సెల్ఫ్ డిక్లరేషన్ ఇస్తే సరిపోతుందని ఏపీ ప్రభుత్వం తెలిపింది.. పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వారసత్వంగా పూర్వీకుల నుంచి వచ్చే వ్యవసాయేతర స్థలాల రిజిస్ట్రేషన్లకు సంబంధించి కీలక నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు ఈ భూముల రిజిస్ట్రేషన్‌లకు సంబంధించిన వివాదాలకు పరిష్కరించేందుకు కొత్త మార్గదర్శకాలు జారీ చేసింది. ఈ మేరకు గ్రామీణ ప్రాంతాల్లో వ్యవసాయేతర (నాన్ యూఎల్‌బీ) స్థలాలకు సంబంధించి రిజిస్ట్రేషన్‌కు రెవెన్యూ శాఖ సర్టిఫికెట్ తప్పనిసరి కాదని తెలిపారు.





## వంట గ్యాస్, పెట్రోలు, డీజిల్ కొరత లేదు

### నెల రోజుల్లో లక్ష పీఎన్జీ కనెక్షన్లు లక్ష్యం

- 24 గంటల్లో పీఎన్జీ కనెక్షన్ లకు అనుమతులు ఇస్తాం
- అపార్ట్మెంట్ లు, వాణిజ్య వర్గాలు పీఎన్జీ సదుపాయాన్ని సద్వినియోగం చేసుకోవాలి
- పర్యావరణ హితం,ధర తక్కువ కాబట్టి పీఎన్జీ సదుపాయంపై అవగాహన పెంచుకోవాలి
- దీపం పథకం లబ్ధిదారులు పీఎన్జీ కి మారే విధంగా అవకాశం కల్పిస్తున్నాం
- సోషల్ మీడియా లో మాత్రమే గ్యాస్, పెట్రోల్ కొరత అంటూ అబద్ధాలు ప్రచారం
- ప్రజలు పుకార్లను నమ్మవద్దు.. ఆందోళన చెందవద్దు
- రాష్ట్రంలో సరిపడా నిల్వలు ఉన్నాయి.
- రాష్ట్రంలోని అన్ని అంగన్ వాడీలకు ఇండక్షన్ స్టవ్ లు అందిస్తున్నాం
- వంట గ్యాస్, పెట్రోల్, డిజిల్ బ్లాక్ మార్కెట్ కు పాల్పడితే కఠిన చర్యలు
- రాష్ట్ర పౌరసరఫరాల శాఖా మాత్యులు నాదెండ్ల మనోహర్

ప్రజాభూమి ప్రతినిధి,అమరావతి: రాష్ట్ర వ్యాప్తంగా నెల రోజుల్లో లక్షకు పైగా పైప్డ్ నేచురల్ గ్యాస్ (పీఎన్జీ) కనెక్షన్లు అందించాలని లక్ష్యంగా నిర్ణయించుకున్నామని రాష్ట్ర పౌర సరఫరాలు,ఆహారం, వినియోగదారుల వ్యవహారాల శాఖామాత్యులు నాదెండ్ల మనోహర్ తెలిపారు.రాష్ట్ర మంత్రి మండలి ఆమోదించిన ముఖ్య నిర్ణయమైన పీఎన్జీ కనెక్షన్లు పెంపుపై ఏపీ సచివాలయంలో గురువారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మంత్రి నాదెండ్ల మనోహర్ వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోని విజయవాడ,గుంటూరు, నెల్లూరు,కాకినాడ, విశాఖపట్నం, తిరుపతి తదితర నగర ప్రాంతాల్లోని ఎల్పీజీ సిలిండర్లు వినియోగిస్తున్న వినియోగ దారులను ఆయా నగరాల్లో పైప్డ్ నేచురల్ గ్యాస్ (పిఎన్‌జీ) వైపు మళ్లించే చర్యలు తీసుకుంటున్నామని వివరించారు.

2 - పేజీలో..



## రైతన్నల సంక్షేమమే లక్ష్యం..

- మరింత అంకితభావంతో పనిచేస్తా
- మంత్రి అచ్చెన్నాయుడు
- ప్రజాభివృద్ధే లక్ష్యంగా సుదీర్ఘ సేవ... అచ్చెన్నపై సీఎం ప్రశంసల వర్షం
- సచివాలయంలో సీఎం చంద్రబాబు, మంత్రి లోకేష్ సమక్షంలో మంత్రి అచ్చెన్న పుట్టినరోజు వేడుకలు

వివరాలు 2లో..



## పారిశ్రామికవేత్తలుగా వడ్డెర్లు

- వడ్డెర సామాజిక వర్గీయులకు ఆర్థిక, సామాజిక భరోసే మా లక్ష్యం
- వడ్డెర సొసైటీలకు మైనింగ్ లీజుల్లో 15 శాతం కేటాయింపులు
- సీనరేజీలో 50 శాతం మినహాయింపు బిల్లుకు కేబినెట్ లో ఆమోదం
- ఈ బిల్లుతో వడ్డెర్లకు ఆర్థిక మేలు అంటూ మంత్రి సవిత హర్షం

**ప్రజాభూమి ప్రతినిధి,అమరావతి:** వడ్డెర్లను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని, వారిని ఆర్థికంగా మేలు చేయడమే సీఎం చంద్రబాబు సంకల్పమని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత స్పష్టంచేశారు. దీనిలో భాగంగానే వడ్డెర సొసైటీలకు మైనింగ్ లీజులు కేటాయింపుల్లో 15 శాతం మేర రిజర్వేషన్లు కల్పిస్తున్నామన్నారు. సీనరేజీలో 50 శాతం మినహాయింపు ఇవ్వడానికి కూడా కూటమి ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. సీఎం చంద్రబాబు నేతృత్వంలో గురువారం జరిగిన కేబినెట్ భేటీలో మంత్రిమండలి బిల్లు కూడా ఆమోదించిందని తెలిపారు.

- మిగతా 2లో..

## రాహుల్ కంటే ప్రియాంక బెటర్..

### విపక్ష నేతపై కిరణ్ రిజిజు కీలక వ్యాఖ్యలు



న్యూఢిల్లీ : లోక్‌సభలో విపక్ష నేతగా కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ కంటే ఆయన సోదరి ప్రియాంక గాంధీ వాద్రా మెరుగైన ఎంపిక అయి ఉండేవారని కేంద్ర పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజిజు ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు.

వివరాలు 2లో..

ప్రజాభూమి
శుక్రవారం, మార్చి 27, 2026


# ప్రజల గుండెల్లో ఎన్టీఆర్ పదిలం

మొదటి పేజీ తరువాయి

పేదల అభ్యున్నతి కోసం అనేక సంక్షేమ కార్యక్రమాలు ప్రవేశపెట్టి విజయవంతంగా అమలు చేశారు. పేదలకు పట్టెడన్నం పెట్టేందుకు రూ. 2 కే కిలో బియ్యం పథకం ప్రవేశపెట్టిన మహనీయుడు ఎన్టీఆర్. మగవారితో సమానంగా మహిళలకు ఆస్తిలో హక్కు కల్పించారు. రిజర్వేషన్లు కల్పించారు. ప్రత్యేకంగా మహిళల కోసం పద్మావతి మహిళా యూనివర్సిటీ స్థాపించారు. ఎన్టీఆర్ స్ఫూర్తితో ముఖ్యమంత్రి చంద్రబాబు పాలన సాగిస్తున్నారు. డ్వాక్రా స్థాపించి మహిళల ఆర్థిక అభ్యున్నతికి బాటలు వేశారు. పేదలకు పట్టెడన్నం పెట్టాలనే ఉద్దేశంతో అన్న క్యాంటీన్లు ప్రవేశపెట్టారని నారా భువనేశ్వరి అన్నారు. అనంతరం రామకుప్పంలోని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి భువనేశ్వరి పూలమాల వేసి నివాళులర్పించారు.

**కుప్పం అభివృద్ధికి సమగ్ర ప్రణాళిక**

రామకుప్పం మండలం బల్ల గ్రామంలో పర్యటించిన నారా భువనేశ్వరి మహిళలతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా భువనేశ్వరి మాట్లాడుతూ ...ఎన్టీఆర్ స్ఫూర్తితో చంద్రబాబు గారు అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నారని చెప్పారు. సీఎం చంద్రబాబు స్వర్ణాంధ్ర, స్వర్ణ కుప్పం లక్ష్యంగా ముందుకు వెళుతున్నారు. పేదల ఆకలి తీర్చేందుకు రాష్ట్ర వ్యాప్తంగా అన్న క్యాంటీన్లు ఏర్పాటు చేశారు. పేదల సొంతింటి కల నెరవేరుస్తున్నారు. యువతకు 20 లక్షల ఉద్యోగాల కల్పన దిశగా చర్యలు తీసుకుంటున్నారు. రాష్ట్రానికి పెద్ద ఎత్తున పెట్టుబడులు రావడం చంద్రబాబు సమర్థ నాయకత్వానికి నిదర్శనం. విశాఖలో గూగుల్ డేటా సెంటర్ , అనకాపల్లి జిల్లాలో అతిపెద్ద స్టీల్ ప్లాంట్ ఏర్పాటవుతున్నాయి. చంద్రబాబు ని 8 సార్లు ఎమ్మెల్యేగా గెలిపించిన కుప్పం ప్రజలకు రుణపడి ఉంటాం. కుప్పానికి పరిశ్రమల రాకతో స్థానికంగా ఉద్యోగ, ఉపాధి అవకాశాలు పెరుగుతాయి. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు తల్లికి వందనం కింద కుటుంబంలో ఎంతమంది పిల్లలుంటే అందరికీ ఆర్థిక సాయం చేస్తున్నారు. దీపం పథకం ద్వారా మహిళలకు ఏడాదికి 3 గ్యాస్ సిలిండర్లు ఉచితంగా అందిస్తున్నారు. పేదలకు ఆరోగ్య భరోసా కల్పించేందుకు సంజీవని ప్రాజెక్టు తెచ్చారు. ఇళ్లపై సోలార్ ప్యానెల్స్, చెత్త నుంచి సంపద సృష్టి కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నారు. హంద్రీనీవా ద్వారా కృష్ణా జలాలను కుప్పానికి తీసుకొచ్చారు. డ్వాక్రా స్థాపించి మహిళలకు ఆర్థిక భద్రత కల్పించారు. కుప్పంలో ఎలీప్ సంస్థలో శిక్షణ తీసుకుంటున్న మహిళలు పారిశ్రామికవేత్తలుగా ఎదుగుతున్నారు. చంద్రబాబు కి ప్రజలే ముఖ్యమని, సాయం కోసం వచ్చిన వారు ఏ పార్టీ అని ఆలోచించరని, అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందేలా చర్యలు తీసుకుంటారని నారా భువనేశ్వరి తెలిపారు.

## సంపాదకీయం

### ట్రంప్ మూర్ఖానికి ప్రపంచదేశాలు మూల్యం !



అమెరికా, ఇజ్రాయిల్ దేశాలు ఈ సంవత్సరపు అతిపెద్ద విలన్లుగా ప్రపంచంలో అవతరించారు. తమ యుద్ధ దాహానికి ప్రపంచాన్ని బలి తీసుకున్నారు. ఆయుధ సంపత్తి ఉందికదా అని ఇరాన్‌పై విచ్చలవిగిగా జరిపిన బాంబు దాడిలో ఇప్పటికే ఇరాన్ బాగా దెబ్బతింది. ఇరాన్ దాడుల్లో గల్ఫ్ దేశాలు కూడా దెబ్బిన్నాయి. ఈ క్రమంలో ఏం సాధించారో ట్రంప్ ప్రపంచానికి చెప్పాలి. గతంలో ఇరాక్‌లో ఇలాంటి దడి చేసి సద్దాం హెస్సేన్‌ను ఉరేశారు. ఇక్కడ ఖమేనీని చంపేశారు. వీరి యుద్ధాలు ప్రపంచానికి సంకటంగా మారాయి. ట్రంప్ తీరుతో ప్రపంచం కొరివితో తలగోక్కున్నట్లుగా తయారయ్యింది. ఇరాన్‌ను లొంగదీసుకుంటానని ప్రగల్భాలు పలికిన అమెరికా అధ్యక్షుడు ట్రంప్.. క్రమంగా వెనక్కి జారుకున్నారు. చర్చలు జరుగుతు న్నాయని, ఐదు రోజులపాటు యుద్ధానికి విరామం ఇస్తున్నామని ప్రకటించారు. అయితే, ఇరాన్ మాత్రం.. యుద్ధం మొదలైనప్పటి నుంచీ ఇప్పటి వరకూ.. తమకూ అమెరికాకు మధ్య ఎటువంటి చర్చలు జరగలేదని, తాము చర్చలకు సిద్ధంగా లేమని స్పష్టం చేసింది. మీరు దాడులు మొదలు పెట్టి మీరే షరతులు పెడతారా అని నిలదీసింది. మేమూ షరతలు పెడతామని చెప్పింది. మొత్తమ్మీద, ట్రంప్ మాటలకు విశ్వసనీయత లేద ని, రోజుకో మాట మాట్లాడటమే ఆయన తీరని మరోసారి రుజువైంది. ఏదేమైనా.. ట్రంప్ వెనక్కి తగ్గటం మాత్రం కాదనలేని వాస్తవం. ట్రంప్ తీరుపై స్వదేశంలోనూ తీవ్ర వ్యతిరేకత వస్తోంది. ఇజ్రాయిల్ కోల్పోయిందేమీ లేదు క అనీ, అమెరికా భారీగా నష్టాన్ని మూటగట్టుకుంది. ఓ రకంగా చెప్పాలంటే యుద్ధంలో ఇరాన్ గెలిచిందనే చెప్పాలి. ఇరాన్ మీద కయ్యానికి కాలు దువ్వినప్పుడు అమెరికా-ఇజ్రాయెల్ లకు ఓ స్పష్టమైన లక్ష్యం లేదు. ఖమేనీ సారథ్యంలోని ప్రభుత్వాన్ని పడగొడతామని ఒకసారి, ఇరాన్ అణ్వాయుధాలను తయారు చేయకుండా చూడటం అని మరోసారి, ఇరాన్ నుంచి అమెరికాకు ముప్ప పొంచి ఉందని, ఆ దేశాన్ని లొంగదీసుకుంటామని ఇంకోసారి.. ఇలా పూటకో మాట చెప్పారు ట్రంప్. మరోవైపు, తమ మీద రుద్దిన ఈ యుద్ధాన్ని ఎదుర్కొని తమ దేశ సమగ్రతను కాపాడుకునే ఏకైక, స్పష్టమైన లక్ష్యంతో ఇరాన్ యుద్ధంలోకి దిగింది. అంతులేని యుద్ధాలకు ముగింపు పలుకుతానని, అమెరికాను మళ్లీ గొప్ప దేశంగా మారుస్తానంటూ రెండోసారి అధికారంలోకి వచ్చిన ట్రంప్.. అమెరికాకు ఏ విధంగానూ అవసరం లేని యుద్ధం చేస్తున్నారన్న భావన అమెరికన్లలో వ్యాపించింది. తాము కట్టిన పన్నుల్ని నెతన్యాహూ కోసం ఎందుకు ఖర్చు చేస్తున్నారని వారు ప్రశ్నిస్తున్నారు. మరోవైపు, అమెరికాలో పెట్రోల్, డీజిల్ ధరలు ఇటీవలి కాలంలో ఎన్నడూ లేనంత పెరిగాయి. స్థిరచిత్తం లేని ట్రంప్ మాటలతో, చేతలతో అమెరికా అధ్యక్ష పదవి ఓ జోకులాగా తయారైంది. స్వయంగా ట్రంప్ మద్దతుదారులు కూడా ఈ యుద్ధాన్ని సమర్థించటం లేదు. సర్వేల్లో ట్రంప్ ప్రజాదరణ రోజురోజుకీ దిగజారుతోంది. మరోవైపు, ఈ ఏడాది చివర్లో అమెరికా ప్రతినిధుల సభకు ఎన్నికలు జరగనున్నాయి. అధికారపక్షమైన రిపబ్లికన్ పార్టీకి పరిస్థితులు ఏమాత్రం సానుకూలంగా లేవన్న సంకేతాలు వెలువడుతున్నాయి. ఈ నేపథ్యంలోనే, తాజాగా వెనక్కి తగ్గారన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. వెనెజువెలాలో అధ్యక్షుడు మదురో అధికారిక నివాసంపై దాడి చేసి రాత్రికి రాత్రి కిడ్నాప్ చేసి అమెరికాకు తీసుకొచ్చిన ట్రంప్.. ఇరాన్ మీద కూడా అదే ఎ÷-లాన్ అమలు చేయాలని భావించారు. ఇరాన్ సుప్రీం లీడర్ ఖమేనీ రాజధాని టెహ్రాన్‌లో సైనిక, పౌర ఉన్నతాధికారులతో సమావేశమైన తరుణంలో వారి మీద అమెరికా, ఇజ్రాయెల్ అకస్మాత్తుగా బాంబులు కురిపించాయి. వారిని హత్య చేసి యుద్ధం ప్రారంభించాయి. ఖమేనీ హత్య తర్వాత.. అప్పటి వరకూ ఉన్న అంతర్గత విభేదాలు, ప్రభుత్వం మీద ఉన్న అసమ్మతిని కూడా పక్కనపెట్టి.. దేశ పరిరక్షణకు యావత్ ఇరాన్ ఒక్కటైంది. ఆ దేశంలోని ప్రతీ పట్టణంలో.. ఓవైపు క్షిపణులు, బాంబులు పడుతున్నా కూడా బెదరకుండా.. రోడ్ల మీదికి పెద్ద సంఖ్యలో వచ్చి ప్రభుత్వానికి మద్దతు ప్రకటిస్తూ ర్యాలీలు జరిపారు. ఇప్పటికీ ఇవి కొనసాగుతున్నాయి. ఇరాన్ బలాబలాలేమిటి అన్నది సమగ్రంగా సమీక్షించకుండానే ట్రంప్ ఈ యుద్ధంలోకి దిగారు. అమెరికా సైన్యాధికారులతో సంప్రదించలేదు. ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహు నేతృత్వంలోని శక్తిమంతమైన యూదు లాబీ మాటలువిని ట్రంప్ యుద్ధం నిర్ణయం తీసుకున్నారని స్వయంగా అమెరికా ఉగ్రవాద నిరోధక విభాగం డైరెక్టర్ జో కెంట్ వెల్లడించి నిరసనగా పదవికి రాజీనామా చేశారు. గల్ఫ్ మొత్తానికి యుద్ధాన్ని విస్తరిస్తుందని ట్రంప్, నెతన్యాహు ఊహించి ఉండరు. ఇక హొర్ముజ్ జలసంధిని అడ్డుకోవటం ద్వారా ఇరాన్ తన వద్ద ఉన్న బ్రహ్మాస్త్రాన్ని ప్రయోగించింది. దీంతో యుద్ధం ప్రభావం యావత్ ప్రపంచం మీద పడింది. దీనికి ట్రంప్ దూకుడే కారణం. ప్రపంచం యావత్తూ గ్యాస్, ఇంధనాల కొరతతో అల్లుడుతోంది. ఆయా దేవాల ఆర్థిక స్థితి దారుణంగా పడిపోయింది. ఇప్పట్లో ఈ నష్టాల నుంచి కోలుకోవడం ఎవరికైనా కష్టమే.

# వంట గ్యాస్, పెట్రోలు, డీజిల్ కొరత లేదు



పిఎన్‌జీ ద్వారా గ్యాస్ నిరంతర సరఫరా అందుబాటులో ఉండడంతో పాటు అపార్ట్‌మెంట్లు, పారిశ్రామిక యూనిట్లు ఈ సదుపాయాన్ని వినియోగిస్తే కేంద్ర ప్రభుత్వ ప్రోత్సాహకాలు లభిస్తాయని వివరించారు. అలాగే ప్రముఖ పుణ్యక్షేత్రాలైన తిరుపతి, విజయవాడ కనకదుర్గ దేవస్థానం, శ్రీ కాళహస్తి, అన్నవరం, సింహాచలం దేవాలయాల్లో కూడా పీఎన్జీ కనెక్షన్లు ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. అంతేకాకుండా అన్న క్యాంటిన్లకు కూడా పీఎన్జీ కనెక్షన్లు అందించాలన్న నిర్ణయం తీసుకున్నామన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పీఎన్జీ కనెక్షన్లు పెంచే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారన్నారు. అందులో భాగంగానే పీఎన్జీ కనెక్షన్లకు దరఖాస్తు చేసుకున్న అపార్ట్ మెంట్లు, హోటళ్లు తదితర కమర్షియల్ యూనిట్లు, పారిశ్రామిక యూనిట్లకు 24 గంటల్లో కనెక్షన్లు మంజూరు చేసే విధంగా చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. అవసరమైతే ఆటోమేటిక్ అనుమతి వ్యవస్థను అమలు చేస్తామని పేర్కొన్నారు. గత ప్రభుత్వం జీఎస్టీ 5 శాతం నుండి 25 శాతంకు పెంచడం వల్లే పీఎన్జీ వినియోగంపై వినియోగదారులు ఆసక్తి చూపలేదని మంత్రి నాదెండ్ల మనోహర్ అభిప్రాయం వ్యక్తం చేశారు. దీపం సబ్సిడీ పథకాన్ని పీఎన్జీ వినియోగదారులకు కూడా వర్తింపజేసే దిశగా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. దీపం పథకం కింద నాలుగు నెలలకు ఒకసారి ఉచిత సిలిండర్ అందిస్తుండగా, పిఎన్‌జీ వినియోగదారులకు నిబంధనల మేరకు రెండు నెలలకు ఒకసారి సబ్సిడీ ప్రయోజనం అందే విధంగా మార్పులు చేయనున్నట్లు వెల్లడించారు. మూడు సిలిండర్లకు సంబంధించిన రూ. 2400 డిబిటి మొత్తాన్ని పీఎన్జీ వినియోగదారులకు బదిలీ చేయనున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో దాదాపు 94 లక్షల దీపం పథకం లబ్ధిదారులు ఉన్నారన్నారు. సోషల్ మీడియాలో వ్యాప్తి చెందుతున్న వదంతులను ఖండిస్తూ, రాష్ట్రంలో ఎక్కడా గ్యాస్ కొరత లేదని మంత్రి నాదెండ్ల మనోహర్ స్పష్టం చేశారు. ప్రస్తుతం ప్రతి రోజూ సుమారు 2 లక్షల 70 వేల గ్యాస్ సిలిండర్లు సరఫరా జరుగుతున్నాయని చెప్పారు. అయితే గ్యాస్ కొరత అంటూ సోషల్ మీడియాలో వదంతులు ప్రచారం కావడంతో వినియోగదారులు అవసరం లేకపోయినా గ్యాస్ సిలిండర్ లు బుక్ చేయడంతో కొంత ఇబ్బందికర పరిస్థితులు నెలకొన్నాయన్నారు. కాని నేడు పరిస్థితి అదుపులోకి వచ్చిందన్నారు. సాధారణంగా రోజుకు 2.70 లక్షల నుండి 2.80 లక్షల సిలిండర్లు డెలివరీ అవుతున్నాయని, ఒక్కో రోజు 3.30లక్షల సిలిండర్లు కూడా డెలివరీ చేశామని వివరించారు. గ్యాస్, ఆయిల్ బ్లాక్ మార్కెట్ కు పాల్పడినా, ధరలు పెంచి అమ్మకాలు చేసినా కఠిన చర్యలు తప్పవన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర పౌర సరఫరాల శాఖ కమిషనర్ సౌరవ్ గౌర్ పాల్గొన్నారు.

## ఏపీలో పూర్వీకుల స్థలాల రిజిస్ట్రేషన్‌లో వీడిన చిక్కులు

మొదటి పేజీ తరువాయి



అయితే స్థలం యజమానులు సెల్ఫ్ డిక్లరేషన్ ఇవ్వాల్సి ఉంటుంది. రాష్ట్రంలోని అన్ని రిజిస్ట్రార్ కార్యాలయాల్లో ప్రభుత్వం జారీ చేసిన ఈ మార్గదర్శకాలను అమలు చేయాలని ఆదేశించారు. చాలామందికి వారసత్వంగా పూర్వీకుల నుంచి వ్యవసాయేత భూములు వచ్చాయి. అయితే భూముల రిజిస్ట్రేషన్ చేసేందుకు హక్కు ఉన్నట్లు వీరి ఎలాంటి ఆధారాలు లేవు. అందుకే భవిష్యత్తులో చిక్కులు ఎదురవ్వకుండా రెవెన్యూ అధికారుల నుంచి యాజమాన్య హక్కు ఉన్నట్లుగా పొజిషన్ సర్టిఫికెట్ తీసుకురమ్మని రిజిస్ట్రార్లు అడుగుతున్నారు. అయితే రెవెన్యూ శాఖ నుంచి సర్టిఫికెట్ తీసుకోవడం ఇబ్బంది అవుతోంది. అందుకే ఈ ఇబ్బందులకు పరిష్కారంగా, వివాదాలను నివారించేందుకు ప్రభుత్వం కొత్తగా మార్గదర్శకాలను జారీ చేసింది..

అంతేకాదు ఈ భూముల (గ్రామీణ ప్రాంతాల్లో పూర్వీకుల నుంచి సంక్రమించిన వ్యవసాయేతర స్థలాలు) రిజిస్ట్రేషన్ సమయంలో ఇంకో సూచన చేశార. అంతేకాదు ఈ ఆస్తి వారసత్వంగా వచ్చిందని, ఇతరులకు హక్కు లేదని, నిషేధిత జాబితా (22ఏ)లో లేదని కచ్చితంగా డాక్యుమెంట్‌లో స్పష్టంగా ప్రస్తావించాలి. రిజిస్ట్రేషన్ చేయబోయే స్థలానికి పూర్తి హక్కుదారు తామేనని సెల్ఫ్ డిక్లరేషన్ కచ్చితంగా ఇవ్వాల్సిందే. ఒకవేళ రిజిస్ట్రేషన్ సమయంలో తప్పుడు సమాచారం ఇచ్చినట్లు తేలితే సివిల్, క్రిమినల్ చర్యలు తీసుకుంటారని ప్రభుత్వం హెచ్చరించింది. అంతేకాదు రిజిస్ట్రార్లు ఆధార్ ఆధారంగా బయోమెట్రిక్ ధ్రువీకరణ తప్పనిసరి చేయాలని ప్రభుత్వం ఆదేశించింది. ఒకవేళ కుటుంబ వివాదాలు, ప్రభుత్వ భూమి అనే అనుమానాలు వస్తే కనుక ఆ భూమి రిజిస్ట్రేషన్ నిలిపివేస్తారు.. ఆ అధికారం అధికారులకు ఇచ్చింది ప్రభుత్వం. మొత్తం మీద ఏపీ ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాల్లో పూర్వీకుల నుంచి సంక్రమించిన వ్యవసాయేతర స్థలాల రిజిస్ట్రేషన్‌పై కీలక నిర్ణయం తీసుకుంది.

## రాహుల్ కంటే ప్రియాంక బెటర్..

రాహుల్ గాంధీకి ఇంకా రాజకీయ పరిణతి రాలేదని ఆయన విమర్శించారు. గురువారం ఢిల్లీలో జరిగిన 'టైమ్స్ నౌ సమ్మిట్ 2026'లో మాట్లాడుతూ రిజిజు ఈ వ్యాఖ్యలు చేశారు. లోక్‌సభలో రాహుల్ గాంధీ వ్యవహరించే తీరు, అంశాలను లేవనెత్తే విధానంలో విపక్ష నేతకు ఉండాల్సిన గంభీరత కనిపించడం లేదని రిజిజు అన్నారు. "రాహుల్ గాంధీలో రాజకీయ పరిపక్వత లోపించిందని నేను భావిస్తున్నాను" అని ఆయన పేర్కొన్నారు. కేవలం ప్రభుత్వాన్ని విమర్శించడమే కాకుండా, నిర్మాణాత్మక సూచనలు ఇవ్వడంలో విపక్ష నేత పాత్ర కీలకమని, కానీ రాహుల్ గాంధీలో అది కొరవడిందని అసంతృప్తి వ్యక్తం చేశారు. రాహుల్‌తో పోలిస్తే ప్రియాంక గాంధీకి రాజకీయాలపై మంచి అవగాహన ఉందని, ప్రజలతో కలిసిపోయే నైపుణ్యం ఆమెకు ఎక్కువగా ఉందని రిజిజు అభిప్రాయపడ్డారు. ఒకవేళ ఆమె విపక్ష నేతగా ఉండి ఉంటే, సభలో చర్చలు మరింత అర్థవంతంగా సాగి ఉండేవని అన్నారు. అయితే, రిజిజు వ్యాఖ్యల వెనుక రాజకీయ వ్యూహం ఉందని కాంగ్రెస్ వర్గాలు ఆరోపిస్తున్నాయి. రాహుల్ గాంధీ ఇమేజ్‌ను దెబ్బతీయడంతో పాటు, గాంధీ కుటుంబంలో విభేదాలు సృష్టించేందుకే బీజేపీ నేతలు ఉద్దేశపూర్వకంగా ప్రియాంక పేరును తెరపైకి తెస్తున్నారని విమర్శిస్తున్నాయి. మొత్తంగా, విపక్ష నేత విషయంలో రిజిజు చేసిన ఈ పోలిక జాతీయ రాజకీయాల్లో కొత్త చర్చకు దారితీసింది.

## రైతన్నల సంక్షేమమే లక్ష్యం..



**ప్రజాభూమి ప్రతినిధి, అమరావతి:** వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు పుట్టినరోజు సందర్భంగా అమరావతిలోని సచివాలయంలో సీఎం ఛాంబర్‌లో మంత్రుల సమక్షంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్వయంగా కేక్ కట్ చేయించి మంత్రి అచ్చెన్నాయుడికి తినిపించి శుభాకాంక్షలు తెలిపారు. అలాగే యువనేత, మంత్రి నారా లోకేష్ సమక్షంలో క్యాబినెట్ మంత్రులంతా కలిసి కేక్ కట్ చేసి మంత్రి అచ్చెన్నాయుడికి తినిపిస్తూ ఆత్మీయ అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ అభివృద్ధికి అచ్చెన్నాయుడు చేసిన కృషిని ముఖ్యమంత్రి చంద్రబాబు కొనియాడారు. సుదీర్ఘకాలంగా ఎమ్మెల్యేగా ప్రజల అభ్యున్నతికై నిత్యం ఆలోచిస్తూ, మంత్రిగా బాధ్యతలు నిర్వర్తిస్తూ ఆయా శాఖల అభివృద్ధికి పాటుపడి రాష్ట్ర పురోగతికి బాటలు వేసిన నాయకుడిగా ఆయనను అభినందించారు. ఈ సందర్భంగా మంత్రి అచ్చెన్నాయుడు మాట్లాడుతూ, రాష్ట్ర క్యాబినెట్ సమావేశం అనంతరం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మంత్రి లోకేష్ సమక్షంలో తన జన్మదిన వేడుకలు జరగడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ముఖ్యమంత్రి తనపై ప్రత్యేక వాత్సల్యంతో స్వయంగా కేక్ కట్ చేయించి ఆశీర్వదించడం గర్వకారణమని పేర్కొన్నారు. ఈ వేడుకలో పాల్గొని శుభాకాంక్షలు తెలిపిన యువనేత నారా లోకేష్, మంత్రివర్గ సహచరులు, ప్రజాప్రతినిధులకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. అందరి ఆత్మీయత, ఆశీస్సులు తనకు మరింత ఉత్సాహాన్ని ఇస్తున్నాయని, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలో రాష్ట్ర అభివృద్ధి, రైతన్నల సంక్షేమం కోసం మరింత అంకితభావంతో పనిచేస్తానని మంత్రి అచ్చెన్నాయుడు స్పష్టం చేశారు.

## మార్చి 28న బెంగాల్ ఎన్నికల ప్రచారానికి అమిత్ షా

అలాగే టిఎంసిపై ఛార్జిషీటును దాఖలు చేయనున్నారు. కాగా, మార్చి 28వ తేదీన హోం మంత్రి అమిత్ షా ఒక ముఖ్యమైన పత్రికా సమావేశం నిర్వహించి, టిఎంసి ప్రభుత్వంపై ఛార్జిషీట్ దాఖలు చేయనున్నారు. గత కొన్నేళ్లుగా టిఎంసి ప్రభుత్వ హయాంలో జరిగిన అవినీతి, పాలనా వైఫల్యాలు, శాంతిభద్రతల సమస్యలపై ఛార్జిషీట్‌లో సమగ్ర వివరాలు పొందుపరిచే అవకాశం ఉందని బెంగాల్ బిజెపి పార్టీ తెలిపాయి. ఛార్జిషీట్‌తోపాటు మమతా 15 ఏళ్ల పాలనలో అవినీతి, ఇతర అంశాలను ఎత్తిచూపుతూ బిజెపి ఒక శ్వేతపత్రాన్ని విడుదల చేయనుంది.

## మార్కాపురంలో ఘోర ప్రమాదం

మొదటి పేజీ తరువాయి

ప్రమాదం జరిగినప్పుడు ప్రయాణికులు గాఢ నిద్రలో ఉండటంతో ఏం జరుగుతుందో తెలుసుకునేలోపే జరగాల్సిన నష్టం జరిగిపోయింది. కొందరు ప్రయాణికులు బస్సు అద్దాలు పగలగొట్టుకుని బయటకు దూకి ప్రాణాలు కాపాడుకున్నారు. అయితే, 13 మంది మాత్రం మంటల్లో చిక్కుకుని బయటకు రాలేక సజీవ దహనమయ్యారు. సమాచారం అందుకున్న వెంటనే పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకుని మంటలను అదుపులోకి తెచ్చారు. క్షతగాత్రులను మార్కాపురం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మృతదేహాలు పూర్తిగా కాలిపోవడంతో వారిని గుర్తించడం పోలీసులకు సవాలుగా మారింది. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. గాయపడిన వారిలో కొందరి పరిస్థితి విషమంగా ఉండటంతో మృతుల సంఖ్య పెరిగే అవకాశం ఉందని అధికారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

## బస్సు నదిలో పడి 24మంది మృతి

రక్షణ చర్యల్లో భాగంగా రెస్క్యూ బృందాలు క్రేన్‌ల సహాయంతో బస్సును బయటకు తీశాయి. బస్సులోపల 14 మృతదేహాలు లభించగా, డైవర్లు మరో ఇద్దరు మహిళల మృతదేహాలను గుర్తించారు. దాదాపు ఆరు గంటల శ్రమ అనంతరం బస్సును బయటకు తీశారు. ప్రమాద సమయంలో 11 మంది ప్రయాణికులు ఈదుకుంటూ సురక్షితంగా ఒడ్డుకు చేరుకున్నట్లు పోలీసులు తెలిపారు. సైన్యం, పోలీసులతో కలిసి అగ్నిమాపక సిబ్బంది, కోస్ట్‌గార్డ్ డైవర్లు గల్లంతైన వారి కోసం గాలింపు కొనసాగిస్తున్నారు. ఈ బస్సు ఢాకాకు వెళుతుండగా, అందులో పిల్లలతో సహా సుమారు 40 మంది ప్రయాణికులు ఉన్నట్లు సమాచారం. వారిలో చాలామంది ఈద్ సెలవుల అనంతరం తిరిగి వస్తున్న వారేనని అధికారులు తెలిపారు. ప్రధానమంత్రి తారిఖ్ రెహమాన్ ఘటనపై ఆరా తీసి, సహాయక చర్యలను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ ప్రమాదంపై పూర్తి స్థాయి విచారణకు కూడా ఆదేశాలు జారీ చేశారు. ఫెర్రీ ఎక్కుతుండగా మరో చిన్న యుటిలిటీ ఫెర్రీని ఢీకొట్టడంతో బస్సు అదుపుతప్పి నదిలో పడిపోయిందని టెర్మినల్ సూపర్‌వైజర్ తెలిపారు. ప్రయాణికులలో పలువురు ఒకే కుటుంబానికి చెందినవారని సమాచారం.

## పారిశ్రామికవేత్తలుగా వడ్డెర్లు

ఎన్నికల ముందు యువగళం పాదయాత్ర సందర్భంగా మంత్రి నారా లోకేశ్ ఇచ్చిన హామీని నెరవేర్చడంపై హర్షం వ్యక్తంచేశారు. మాటల నిలబెట్టుకున్నందుకు సీఎం చంద్రబాబుకు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కు, మంత్రి నారా లోకేశ్ కు మంత్రి సవిత ధన్యవాదాలు తెలియజేశారు. ఈ మేరకు గురువారం ఆమె ఒక ప్రకటన విడుదల చేశారు. ఎన్నికల ముందు మంత్రి నారా లోకేశ్ యువగళం పాదయాత్ర నిర్వహించారని, ఆ సమయంలో వడ్డెర సామాజిక వర్గీయులు ఆయన్ని కలిసి తమ గోడును వెళ్లబోసుకున్నారన్నారు. రాళ్లు కొట్టడం, మట్టి పనులు చేసుకోవడం తమ జీవనోపాధిని, ప్రభుత్వ ఆధీనంలోని కొండ పోరంబోకు భూముల్లో మైనింగ్ లీజులు కల్పిస్తే తాము గౌరవప్రదంగా జీవనం సాగిస్తామని మంత్రి లోకేశ్ కు అప్పట్లో వినతిపత్రం అందజేశారు. వడ్డెర సామాజిక వర్గీయులు వినతికి సానుకూలంగా స్పందించిన లోకేశ్, తాము అధికారంలోకి రాగానే తప్పకుండా న్యాయం చేస్తామని అప్పట్లో భరోసా ఇచ్చారని మంత్రి సవిత గుర్తు చేశారు. ఇచ్చిన హామీకి కట్టుబడుతూ, వడ్డెర సొసైటీలకు మైనింగ్ లీజులు కేటాయించాలని కూటమి ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. దీనిలో భాగంగా సీఎం చంద్రబాబునాయుడు నేతృత్వంలో భేటీ అయిన మంత్రిమండలి సమావేశంలో మైనింగ్ లీజుల్లో వడ్డెర సొసైటీలకు 15 శాతం మేర రిజర్వేషన్లు కేటాయిస్తూ మంత్రిమండలి ఆమోదం తెలపడంపై మంత్రి సవిత హర్షం వ్యక్తంచేశారు. సీనరేజీలో కూడా 50 శాతం ఫీజు మినహాయించాలని ఆ బిల్లులో ఉందన్నారు. ఎన్నికల హామీని నెరవేర్చినందుకు సీఎం చంద్రబాబుకు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కు, మంత్రి నారా లోకేశ్ కు ధన్యవాదాలు తెలియజేశారు. మైనింగ్ లీజుల్లో కేటాయింపులు, సినరేజీ మినహాయింపులపై కూటమి ప్రభుత్వం త్వరలోనే జీవో జారీచేయనుందని వెల్లడించారు. త్వరలో ప్రారంభం కాబోయే ఆదరణ 3.0 పథకంలో వడ్డెర్లకు ప్రాధాన్యమివ్వనున్నామన్నారు. మైనింగ్ లో వినియోగించేలా వడ్డెర్లకు ఆధునిక మిషన్లు అందజేయాలని నిర్ణయించామన్నారు.



వెనుకబడిన వడ్డెర్లను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దాలన్నదే సీఎం చంద్రబాబు లక్ష్యమన్నారు. అందుకనుగుణంగా మైనింగ్ లీజుల కేటాయింపుల్లో వడ్డెర సొసైటీలకు ప్రాధాన్యమిస్తున్నామని మంత్రి సవిత తెలిపారు.

## మార్కాపురం బస్సు ప్రమాదం బాధాకరం

మచిలీపట్నం/ప్రజాభూమి ప్రతినిధి



బస్సు దహన ప్రమాదంలో 13 మంది సజీవ దహనమయ్యారన్న వార్త తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసిందని రాష్ట్ర గనులు భూగర్భ మైనింగ్ ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర ఆవేదన వ్యక్తం చేశారు.గురువారం ఆయన మీడియాతో మాట్లాడుతూ మార్కాపురం జిల్లా రాయవరంలో ట్రావెల్స్ బస్సు ప్రమాదం తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేసిందన్నారు. సుమారు 13 మంది సజీవ దహనమయ్యారన్న వార్త కలచివేసిందన్నారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.గాయాలపాలైన వారికి మెరుగైన వైద్య సదుపాయం అందించాలన్నారు. దుర్ఘటనలో ప్రాణాలు కోల్పోయిన వారి ఆత్మకు శాంతి చేకూరాలని దేవుడిని ప్రార్థిస్తూబాధిత కుటుంబాలకు మనో ధైర్యం కలగాలని కోరుకుంటున్నానన్నారు. బాధితుల వివరాలు తక్షణమే సేకరించి వారి కుటుంబ సభ్యులకు ప్రభుత్వం తరఫున అండగా నిలుస్తామన్నారు. ప్రయాణ సమయంలో భద్రతా నిబంధనలను అధికారులు పర్యవేక్షించాలని మంత్రి రవీంద్ర తెలిపారు.

## రైతులకు యూరియా కొరత లేకుండా చర్యలు తీసుకోండి

### కృష్ణాజిల్లా కలెక్టర్ డీకే బాలాజీ.

మచిలీపట్నం ప్రజాభూమి ప్రతినిధి

రాబోయే ఖరీఫ్ పంట కాలంలో రైతులకు యూరియా పంపిణీలో ఎలాంటి ఇబ్బంది కలగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అధికారులను ఆదేశించారు. గురువారం జిల్లా కలెక్టర్ నగరంలోని వారి చాంబ ర్లో సంయుక్త కలెక్టర్ ఎం నవీన్ తో కలిసి వ్యవసాయ శాఖ అనుబంధ అధికారులు తో యూరి యా సరఫరా ఏర్పాట్లపై సన్నద్ధత సమావే శం నిర్వహించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గత అనుభవాలను దృష్టిలో ఉంచుకొని జిల్లాలో రైతులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా యూరి యా సరఫరా అయ్యే విధంగా ముందస్తుగానే తగిన చర్యలు తీసుకోవాల్సి ఉందన్నారు.జిల్లాకు సరిపడినంత యూరియాను సకాలంలో తెప్పించుకునే ఏర్పాటు చేయాలన్నారు. జిల్లాలో వరి, ఉద్యాన పంటలు 1.80 హెక్టాలలో సాగు చేసే అవకాశం ఉన్నందున అందుకు తగ్గట్టుగా 36




వేల మెట్రిక్ టన్నుల యూరియా అవసరం ఉందని అంచనా వేయడం జరిగిందన్నారు. జిల్లాకు అందిన యూరియాను మండలాల వారీగా పంటల సాగు విస్తీర్ణాన్ని బట్టి సక్రమంగా కేటాయించాలన్నారు. రైతులకు అవసరమైనంత యూరియా మాత్రమే విడతల వారీగా పంపిణీ చేయాలన్నారు. మార్క్ ఫెడ్ గోదాములలో అవసరమైనంతగా యూరియా బఫర్ నిల్వలు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంచుకోవాలన్నారు. గ్రామస్థాయిలో గ్రా మ వ్యవసాయ సహాయ కు లు (వీఏఏలు) రైతులందరికీ అవసరమైనంత మేరకే యూరి యా వాడకంపై అవగాహన కలిగించాలన్నారు. యూరియా పై రైతు ల్లో ఎలాంటి ఆందోళన లేకుండా ముందుగానే అప్రమత్తంగా ఉండా లన్నారు.క్షేత్ర స్థాయిలో పంటల విస్తీర్ణము, యూరియా అవసరాలు తదితర అంశాలపై ఎప్పటికప్పుడు జిల్లా యంత్రాంగానికి నివేదికలు అందజేయాలన్నారు.అదనపు ఎస్పీ వివి నాయుడు, జిల్లా వ్యవసాయ అధికారి పద్మావతి, మార్క్ఫెడ్ డి ఎం మురళీ కిషోర్, డి సి ఓ చంద్రశేఖర్, వ్యవసాయ శాఖ ఏడీలు మనిధర్, కవిత, శ్యామల, రమాదేవి, జయప్రద, శ్రీనివాస్, ఏవో శాంత, స్పిక్, క్రిభ్కో కంపెనీల ప్రతినిధులు, టోకు అమ్మక డీలర్లు తదితరులు పాల్గొన్నారు .

## మచిలీపట్నం రూరల్‌లో ఓపెన్ బార్ దందా! నిబంధనలు గాలికి

మచిలీపట్నం ప్రజాభూమి రూరల్

బెంబేలెత్తుతున్న స్థానికులుమచిలీపట్నం గిరిపురం మెయిన్ రోడ్ తాళ్లపాలెం పంచాయతీ వైన్ షాపు అంటే కేవలం మద్యం విక్రయించే చోటు.. కానీ మచిలీపట్నం రూరల్ పరిధిలోని వసుధ వైన్స్ వద్ద పరిస్థితి చూస్తుంటే అది వైన్ షాపా లేక ఓపెన్ బారా అనే అనుమానం కలుగుతోంది. నిబంధనల ప్రకారం మద్యం విక్రయించి పంపించాల్సింది పోయి, అక్కడ కూర్చుని తాగడానికి అన్ని వసతులు కల్పించడంతో మందుబాబులు వీరంగం సృష్టిస్తున్నారు.నిబంధనలు తుంగలో.. అధికారుల మౌనంనిబంధనల ప్రకారం వైన్ షాపు చుట్టూ ప్రహరీ గోడ ఉండాలి మరియు బహిరంగంగా మద్యం సేవించడానికి అనుమతి ఉండకూడదు. కానీ ఇక్కడ అవేవీ అమలు కావడం లేదు.

ఎక్సైజ్ శాఖ అధికారులకు అన్నీ తెలిసినా, మామూళ్ల మత్తులో కళ్ళు మూసుకుంటున్నారనే విమర్శలు బలంగా వినిపిస్తున్నాయి. స్థానిక రాజకీయ నేతల ఒత్తిడి కారణంగానే అధికారులు చర్యలు తీసుకోవడం లేదని



స్థానికులు ఆరోపిస్తున్నారు.కుటుంబాలతో వెళ్లాలంటేనే భయంమచిలీపట్నం నుండి గిరిపురం గ్రామానికి వెళ్లే రోడ్లో వైన్ షాపు ఉండటంతో స్థానికులు ఆ గ్రామ ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. తాజాగా దుబాయ్ నుండి వచ్చిన ఒక పర్యాటక కుటుంబానికి చేదు అనుభవం ఎదురైంది.ఫ్యామిలీతో బీచ్‌కు వెళ్తుంటే వసుధ వైన్స్ వద్ద మందుబాబుల ప్రవర్తన చాలా అసభ్యకరంగా ఉంది. మహిళలు అటువైపు వెళ్లాలంటేనే భయపడే పరిస్థితి నెలకొంది. పవిత్రమైన యాత్రా స్థలానికి వెళ్లే దారిలో ఇలాంటి వాతావరణం ఉండటం దారుణం,అని వారు ఆవేదన వ్యక్తం చేశారు.ప్రభుత్వ పర్యవేక్షణపై సందేహాలురాష్ట్రంలో ఎన్డీయే (NDA) ప్రభుత్వం ఉన్నప్పటికీ, క్షేత్రస్థాయిలో పాత పద్ధతులే కొనసాగుతుండటంపై ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. నిబంధనలను అతిక్రమించి, ప్రజల భద్రతకు విఘాతం కలిగిస్తున్న ఇటువంటి షాపులపై తక్షణమే విచారణ జరిపి, కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు మరియు పర్యాటకులు డిమాండ్ చేస్తున్నారు.



## దివిసీమలో ఎర్రటి ఎండలు.. ఎర్ర సిలిండర్ కోసం పాట్లు

అవనిగడ్డ/ దివిసీమ ప్రజాభూమి ప్రతినిధి

ఎర్ర గ్యాస్ సిలిండర్ గ్యాస్ కోసం
ఉదయం నుంచే బారులు తీరు
ఎర్రటి ఎండను లెక్కచేయకుండా
గ్యాస్ ఏజెన్సీల ముందర.. వందల
వినియోగదారులు ఎదురు చూపులు..!
ముందుగా నమోదు చేస్తేనే
సిలిండరు గ్యాస్ పంపిణీలు
ఓటీపీ రాకుంటే లేదు బండ
గ్యాస్ ఏజెన్సీల నిబంధనావళి..!
కూలీ పనులు మానుకొని
దివిసీమ లో పలు మండలాల
సామాన్య ప్రజలు అవస్థలు
ఎర్రటి ఎండలోన పడి గాపులు...!
పశ్చిమాసియా యుద్ధం ముగిసినా
దివిసీమలో సిలిండర్ "దర్" పోలేదు
రోజు రోజుకూ పెరుగుతుండే..ఎర్ర
సిలిండరు కావాలంటూ డిమాండ్లు..!
వంట గ్యాస్ కొరత లేదంటూ
పాలకులు విచిత్ర మైన ప్రకటనలు
అలాంటప్పుడు ఇంటింటికి వెళ్లి
గ్యాస్ సిలిండర్లు ఇవ్వొచ్చుగా అని
మధ్య,సామాన్య తరగతుల సూటి ప్రశ్న..!

## విశాఖ జిల్లా రాధా రంగా మిత్రమండలి కమిటీ నియామకం

బుల్లెట్ ధర్మారావు

మచిలీపట్నం/ప్రజాభూమి ప్రతినిధి.

మచిలీపట్నంలో విశాఖ జిల్లా రాధా రంగా మిత్ర మండలి కమిటీని అంగరంగ వైభవంగా ఏర్పాటు చేశారు. రెండు తెలుగు రాష్ట్రాల అధ్యక్షులు బుల్లెట్ ధర్మారావు ఆధ్వర్యంలో రాష్ట్ర రాధా రంగా మిత్రమండలి కార్యాలయం నందు గురువారం విశాఖ జిల్లా అధ్యక్షులుగా గేదెల మురళీకృష్ణ ని,ఉత్తరాంధ్ర జిల్లాల ప్రధాన కార్యదర్శిగా దుర్గా కృష్ణ చైతన్య లను నియమించి వారికి నియామక పత్రాలు అందించారు. ఉత్తరాంధ్ర జిల్లాల అధ్యక్షులు కుంచె దత్తాత్రేయులు సహకారంతో ఈ కమిటీ ఏర్పాటు చేయడం శుభ పరిణామం అని వక్తలు కొనియాడారు. ఈ సందర్భంగా గేదెల మురళీకృష్ణ మాట్లాడుతూ తానురాధా రంగా మిత్రమండలి కమిటీలో ఉండి ప్రజాసేవ చేయాలనే జీవితాశయంతో పనిచేస్తున్నానన్నారు. అందులో భాగంగా రంగా ఆశయాలను కుల,మతాలకు అతీతంగా మహిళలను అందరినీ కలుపుకుని ప్రజల్లోకి తీసుకెళ్తున్నట్టుగా తెలిపారు. రెండు తెలుగు రాష్ట్రాల్లో బుల్లెట్ ధర్మారావుఎంతో కృషి



చేస్తున్నారని వారి చేతులు మీదుగా తాను ఈ నియామక పత్రం అందుకోవడం ఎంతో ఆనందంగా ఉందని విశాఖపట్నం నుండి మచిలీపట్నం వచ్చినందుకు ఎంతో సంతోషంగా ఉందని అన్నారు.విశాఖ జిల్లాలో ఉత్తరాంధ్ర జిల్లాల్లో కూడా అన్ని కులాల వారిని మహిళలను అందరిని కలుపుకుని రాధా రంగా మిత్రమండలి బలోపేతం చేస్తామని నియామక పత్రం అందుకున్న వారు చెప్పారు. వచ్చే నెల మూడవ తేదీ రాధా రంగా మిత్రమండలి విశాఖ జిల్లా ఆత్మీయ సమావేశము నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యేలు, కూటమి నాయకులు, పెద్దలు ముఖ్య అతిథులుగా హాజరవుతున్నందున బుల్లెట్ ధర్మారావు ని వారి కమిటీ సభ్యులను కూడా తాము ఆహ్వానించడం కోసం మచిలీపట్నం రావడం కూడా జరిగిందని తప్ప కుండా ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయవలసిందిగా కోరారు.ఈ సందర్భంగా బుల్లెట్ ధర్మారావు కి కుంచె దత్తాత్రేయులకి ధన్యవాదాలు తెలిపారు. బుల్లెట్ ధర్మారావు నూతన పదవి అందుకున్న వారికి శుభాకాంక్షలు తెలిపారు .వారి ఆహ్వానం మేరకు తప్పకుండా వస్తామని తెలిపారు. బడుగు ఉమాదేవి,జూపూడి శాంత కుమారి,అమ్ముల కళ్యాణి, ముంగండ బాలాకుమారి. కప్పరాడ సంతోష్, పెదపూడి దుర్గాప్రసాద్, ఆకుల జయకుమార్, ధూళిపాళ్ల శ్రీరామచంద్ర మూర్తి,వల్లభుని శేఖర్, వన్నెంరెడ్డి ప్రసాదు, మట్ట దత్తుడు, విన్నకోట సుబ్బారావు, మత్తి వెంకటేశ్వరరావు, కటకం ఆంజనేయులు, వెన్న నాగఫణి తదితరులు పాల్గొన్నారు.

## బ్రాహ్మణులకు అండగా ఉంటాం

తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు, పల్లా శ్రీనివాసరావు



మచిలీపట్నం ప్రజా భూమి జిల్లా బ్యూరో బ్రాహ్మణు లకు ఎల్లవే ళలా అండగా ఉంటామని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు అన్నారు.బ్రాహ్మణ వెల్ఫేర్ కార్పొరేషన్ డైరెక్టర్, పి. వి. ఫణి కుమార్శ్రీనివాస రావు కువినతి పత్రం అందించారు.తెలుగు దేశం పార్టీ జాతీయ కార్యాలయంలో రెండవ రోజు గురువారం జరిగిన క్లస్టర్ శిక్షణ శిబిరం లో బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ పివి ఫణి కుమార్ కుమార్ బ్రాహ్మణ సమస్యలను వివరించారు.ఈ సందర్భంగా పి. వి. ఫణి కుమార్ మాట్లాడుతూనిరుపేద బ్రాహ్మణ కుటుంబాలకు అండగా ఉండాలనితెలిపామన్నారు. బ్రాహ్మణుల ఎదుర్కొంటున్న సమస్య లను పల్లా శ్రీనివాసరావు దృష్టికి తీసుకు వెళ్లినట్లు ఫణి కుమార్ తెలిపారు. బ్రాహ్మణుల సమస్యలు పరిష్కరించే విధంగా ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టికి తీసుకువెళ్లి త్వరలోనే పరిష్కరిస్తామని పల్లా హామీ ఇచ్చారన్నారు. బ్రాహ్మణులకు ఏ సమస్య వచ్చినా అండగా ఉంటామని పల్లా శ్రీనివాసరావు తెలిపారన్నారు. తెలుగుదేశం పార్టీ పటిష్టత కోసం విశేష కృషి చేయాలని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు, పల్లా శ్రీనివాసరావు పి. వి. ఫణి కుమార్ కి సూచించారు.

## షర్మిల పై వైసీపీ నేతలు చేస్తున్న ఆరోపణలు ఖండించిన కాంగ్రెస్ నాయకులు

మచిలీపట్నం/ ప్రజాభూమి

ప్రతిపక్ష పాత్ర పోషించవలసిన వైఎస్ ఆర్ సిపి పార్టీ నాయకులు, శ్రేణులు, తమ బాధ్యతలను మరిచి కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు వైఎస్ షర్మిళా రెడ్డి పై చేసిన అనుచి త వ్యాఖ్యలను కాంగ్రెస్ పార్టీ నాయకులు ఖండించారు. గురువారం కృష్ణాజిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు సొంటి నాగరాజు మాట్లాడుతూ దివంగత ముఖ్యమంత్రి, వైయస్ రాజశేఖర్ రెడ్డి కుమార్తె షర్మిళా రెడ్డి పై వైయస్ ఆర్ సిపి నాయకులు అనుచిత వ్యాఖ్యలు చేయడం సబవు కాదన్నారు. ప్రతిపక్ష పాత్ర పోషించ వలసిన వైయస్ ఆర్ సిపి పార్టీ బాధ్యతలను మరిచి ప్రవర్తించారని మండిపడ్డారు. ప్రస్తుత రాజకీయ పరిస్థితులలో రాష్ట్రస్థితి గతులను ప్రశ్నించకుండా అనవసరమైన వ్యాఖ్యలు చేయడం సబవు కాదని హెచ్చరించారు. మరొకసారి ఇటువంటి ప్రయత్నాలు చేస్తే తగిన రీతిలో బుద్ధి చెప్తామన్నారు. పెన్షన్ దారుల సమస్యలు కూటమి ప్రభుత్వం సమర్ధవంతముగా తీర్చలేకపోవడం వల్లే కొంతమంది జనం ఆత్మహత్యలకు పాల్పడుతున్నారన్నారు. కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ హామీలు ఏమి నెరవేర్చిందో ప్రజలకు వివరించాల న్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో మచిలీపట్నం నియోజకవర్గంలో అన్ని ప్రాంతాల నుంచి కాంగ్రెస్ అభ్యర్థులు పోటీ చేస్తారని తెలిపారు. ఈ కార్యక్రమం మచిలీపట్నం నగర కాంగ్రెస్ అధ్యక్షులు, మచిలీపట్నం అసెంబ్లీ నియోజకవర్గ కోఆర్డినేటర్ అబ్దుల్ మతీన్, కో పిసిసి డెలిగేట్ కోకా ఫణి భూషణ్ , షేక్ అయ్యూబ్ జిల్లా అసంఘటిత కార్మిక కాంగ్రెస్ చైర్మన్, శానం పవన్ ధీర్, విస్సంశెట్టి విజయభాస్కర్, పుల్లంకి లోకేష్, నల్లబోలు శామ్యూల్, వెంకటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు





## ఆపరేషన్ కి వితరణ అందించిన ఎన్టీఆర్ చారిటబుల్ ట్రస్ట్

మచిలీపట్నం/ప్రజాభూమి ప్రతినిధి

ఉదారత సేవాగుణం బహు కొద్ది మందిలో ఉన్న ఈ రోజుల్లోఎన్టీఆర్ చారిటబుల్ సొసైటీ తరఫున లంకె బాలరాజు కి అపరేషన్ నిమిత్తం 50 వెలు ఆర్థిక సహాయం అందింది. మచిలీపట్నం మండలం గిలకలదిండి వాస్తవ్యుడు లంకె బాలరాజు గత కొన్ని నెలలుగా హెర్నియా వ్యాధితో బాధపడుతున్నాడు. గిలకలదిండి తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ వాటపల్లి రమేష్ ను సంప్రదించగా, ఎన్టీఆర్ చారిటబుల్ సొసైటీ రాష్ట్ర అధ్యక్షులు చిన్నం వెంకటేశ్వర రావుతో చర్చించి సాయం అందించాలని కోరారు.

వెంటనే స్పందించి అపరేషన్ నిమిత్తం 50 వేల రూపాయలు ఆర్థిక సహాయం చేశారు. ఈ సందర్భంగా చిన్నం వెంకటేశ్వర రావు మాట్లాడుతూ మచిలీపట్నం లోని దివ్య శంకర్ హాస్పిటల్ నందు సొసైటీ తరఫున లంకె బాలరాజు కి అపరేషన్ నిమిత్తం 50 వేలు ఆర్థిక సహాయం చేశామని తెలిపారు. బాలరాజు త్వరగా కొలుకోవాలని ఆకాంక్షించారు. ఈ సహాయ కార్యక్రమంలో ఎన్టీఆర్ చారిటబుల్ సొసైటీ వాటపల్లి రమేష్, చింత శ్రీనివాస్, యార్లగడ్డ చంద్రశేఖర్, షేక్ రసూల్ బి, పతకమురి గిరి, గొల్ల రవితేజ, నక్క విజయ శేఖర్, ఒడుగు బసవయ్య తదితరులు పాల్గొన్నారు..



## మధ్యాహ్న భోజన పథకం అమలు పరిశీలించిన ఎమ్మెల్యే మండలి బుద్ధ ప్రసాద్

అవనిగడ్డ/ప్రజాభూమి ప్రతినిధి

అవనిగడ్డ మండలం మోదుమూడి ఎంపీయూపీ పాఠశాలను గురువారం ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ ఆకస్మిక తనిఖీ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం అమలు తీరు పరిశీలించారు. విద్యార్థులకు అందిస్తున్న రాగి జావ నాణ్యత పరిశీలించారు. మెనూ ఖచ్చితంగా అమలు చేసి ప్రభుత్వ ఆకాంక్షల ప్రకారం విద్యార్థులకు పౌష్టిక ఆహారం అందించాలని హెచ్ఎం బీఎస్ఎన్ జ్యోతికి సూచించారు. ఆయన వెంట డీసీ వైస్ చైర్మన్ బచ్చు రఘునాథ ప్రసాద్, పీఆర్ డీఈ పగడాల సురేష్ ఉన్నారు.

## అన్నా క్యాంటీన్ నిర్మాణ పరిశీలన

అవనిగడ్డ/ ప్రజాభూమి ప్రతినిధి



అవనిగడ్డలో బస్టాండ్ సమీపంలో సిద్ధం అవుతున్న అన్నా క్యాంటీనును ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ గురువారం పరిశీలించారు. ముడా నిధులు రూ.61లక్షలతో నిర్మిస్తున్న ఈ క్యాంటీన్ పనులను వారం పది రోజుల్లో పూర్తి చేస్తామని పబ్లిక్ హెల్త్ ఏఈఈ కాగిత కృష్ణకాంత్ ఎమ్మెల్యేకు తెలిపారు. ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా అన్నా క్యాంటీన్ సిద్ధం చేయాలని ఎమ్మెల్యే సూచించారు. పీఆర్ డీఈఈ పగడాల సురేష్, డీసీ వైస్ చైర్మన్ బచ్చు రఘునాథ ప్రసాద్ పాల్గొన్నారు.

## మోదుమూడి రోడ్డు నిర్మాణ పనులు పరిశీలించిన ఎమ్మెల్యే



అవనిగడ్డ/ మోపిదేవి ప్రజాభూమి ప్రతినిధి

అవనిగడ్డ మండలం మోదుమూడి గ్రామ ప్రధాన రహదారి నిర్మాణ పనులను ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ గురువారం పరిశీలించారు. డిప్యూటీ సీఎం కొణిదెల పవన్ కళ్యాణ్ తన పంచాయతీ రాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖ ద్వారా మంజూరు చేసిన ఉపాధి హామీ పథకం నిధులు రూ.91లక్షలతో రెండు కిలోమీటర్ల తారు రోడ్డు నిర్మిస్తున్నారు. పల్లె పండుగ 2.0 కార్యక్రమం ద్వారా నిర్మిస్తున్న ఈ రోడ్డును నాణ్యతా ప్రమాణాలతో నిర్మించాలని ఎమ్మెల్యే సూచించారు. ఆయన వెంట పంచాయతీ రాజ్ డీఈఈ పగడాల సురేష్, డీసీ వైస్ చైర్మన్ బచ్చు రఘునాథ ప్రసాద్ ఉన్నారు.

## గ్రూప్ 2 శిక్షణార్థులకు కలెక్టర్ డీకే బాలాజీ దిశా నిర్దేశం



మచిలీపట్నం/ప్రజాభూమి ప్రతినిధి

గ్రూప్ 2 కి ఎంపిక కాబడి 15 రోజుల శిక్షణ నిమిత్తం 11మంది స్థానిక కలెక్టరేట్ కు రావడం జరిగింది. వారిని ఉద్దేశించి జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ పలు సూచనలు చేశారు. గ్రూప్ 2లో జే. అసిస్టెంట్ గా ఎంపిక కాబడి సీసీఎల్ఏ కార్యాలయము నుండ శిక్షణ నిమిత్తం రావడం జరిగింది. ప్రాముఖ్యంగా రీ - సర్వే ను పూర్తి అవగాహనతో చేసుకోవాలని, ఈ ఆఫీసులో ఫైల్స్ ను పంపుట గురించి పూర్తి తర్ఫీదు పొందాలని సూచించారు. జాయింట్ కలెక్టర్ నవీన్ జిల్లా రెవెన్యూ అధికారి కె. చంద్రశేఖర రావు కలెక్టరేట్ పరిపాలన అధికారి రాధిక ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## కానూరు పి ఎ సి ఎస్ మహాజన సభ

### సంఘాభివృద్ధిపై కీలక చర్చ

### ముఖ్య అతిథిగా టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి గోపు సత్యనారాయణ

మచిలీపట్నం (ప్రజాభూమి) రూరల్

కానూరు పంచాయతీ ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం పిఏసిఎస్ మహాజన సభ గురువారం అత్యంత ఉత్సాహభరిత వాతావరణంలో నిర్వహించబడింది. ఈ సమావేశానికి కృష్ణా జిల్లా తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి గోపు సత్యనారాయణ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. సంఘం ప్రెసిడెంట్ గోపు ప్రతాప్ నరేష్ కుమార్ అధ్యక్షతన జరిగిన ఈ సభలో సంఘం అభివృద్ధికి సంబంధించిన పలు కీలక అంశాలపై చర్చించారు.భవన నిర్మాణం - ఆడిట్ అంశాలపై చర్చఈ సమావేశంలో ప్రధానంగా సంఘం యొక్క నూతన భవన నిర్మాణం గురించి చర్చించి, త్వరితగతిన పనులు పూర్తి చేసేలా నిర్ణయాలు తీసుకున్నారు. అనంతరం 2024-25 సంవత్సరానికి సంబంధించిన ఆడిట్ దాఖలాలు, సంఘం గడించిన లాభనష్టాల నివేదికను సభ్యుల ముందు ఉంచారు. వాయిదా మీరిన బకాయిల వసూలుపై ప్రత్యేక దృష్టి సారించాలని, బకాయిదారులపై చట్టపరంగా తీసుకో వలసిన చర్యల గురించి వివరించారు.ప్రకృతి వ్యవసాయంపై అవగాహన డి ఎం ఎం టి గోగూరి స్వామి బాబు గారు మాట్లాడుతూ.. ప్రకృతి వ్యవసాయం యొక్క ప్రాముఖ్యతను రైతులకు వివరించారు. రైతు సేవా కేంద్రాల ద్వారా ప్రభుత్వం కల్పిస్తున్న వివిధ సదుపాయాలు, రాయితీలను రైతులు ఏ విధంగా సద్వినియోగం చేసుకోవాలో ఈ సందర్భంగా తెలియజేశారు.సొసైటీ డైరెక్టర్లు దివి మహేష్, చెక్కా నాగరాజు, సెక్రెటరీ అడపా శ్రీనివాసరావు పా ల్గొ న్నారు. అలాగే గోపు నగేష్ కుమార్, బొలిశెట్టి నాని, గణపాబత్తుల చూడామనిరావు, మాగంటి నాగ శివ, పుప్పాల నాగేశ్వరరావు, సిద్దిరెడ్డి పాండు, గణపాబత్తుల రామకోటయ్య, గణపాబత్తుల తాత య్య, గణపాబత్తుల నాగ పాము మరియు పెద్ద సంఖ్యలో సొసైటీ సభ్యులు, రైతులు పాల్గొన్నారు.



# ప్రజాభూమి

ఏలూరు, పశ్చిమగోదావరి




శుక్రవారం 27, మార్చి 2026

## క్షయ రోగులకు పౌష్టికాహార పంపిణీ




ప్రజాభూమి ప్రతినిధి-కొత్తపేట

ప్రపంచ క్షయ నిర్మూలన దినోత్సవం సందర్భంగా ఊబలంక ప్రభుత్వ ఆసుపత్రిలో 16 మంది పేద క్షయ రోగులకు పౌష్టికాహారం పంపిణీ చేశారు. డాక్టర్ కె. శ్రీకాంత్ సూచన మేరకు క్షయ రోగులకు పౌష్టికాహారం అవసరాన్ని ల్యాంప్ అడ్వకేసీ కోఆర్డినేటర్ బడుగు సుబ్బాయమ్మ దృష్టికి తీసుకెళ్లగా, ఆమె స్పందించి శ్రీ కాశి అన్నపూర్ణ దేవి స్వచ్ఛంద సేవా సంస్థ సహకారంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రతి రోగికి గుడ్లు, చిక్కీ, కంది పప్పు, గోధుమపిండి, బెల్లం, బియ్యం, రాగి పిండి వంటి ఆహార పదార్థాలు అందజేశారు. ఈ సందర్భంగా అడిషనల్ డీఎం హెచ్ఓ భాగ్యలక్ష్మి, డాక్టర్ శ్రీకాంత్, ల్యాబ్ టెక్నీషియన్ జి. సత్యనారాయణ హెల్త్ సిబ్బంది, సేవా సమితి సభ్యులను అభినందించారు. సుబ్బాయమ్మ మాట్లాడుతూ, ప్రాణాలను నిలబెట్టడం కష్టతరమని, ఇలాంటి సేవా కార్యక్రమాలు సమాజానికి ఎంతో అవసరమని తెలిపారు. ఈ కార్యక్రమంలో పారా స్వచ్ఛంద సేవా సంస్థ సిబిఆర్ వర్కర్ బి. మహిమరావు, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

## వాకర్స్ క్లబ్ పాలకొల్లు ఆధ్వర్యంలో మందుల పంపిణీ

ప్రజాభూమి ప్రతినిధి-పాలకొల్లు




పాలకొల్లు పట్టణం మరియు రూరల్ కు చెందిన దీర్ఘకాలిక వ్యాధితో బాధపడుతున్న 4 గురు పేద రోగులకు 20 వేల రూపాయలు విలువైన మందులను వాకర్స్ క్లబ్ పాలకొల్లు తరపున అధ్యక్షుడు తటవర్తి సుధాకరరావు సభ్యులతో కలిసి గురువారం కొత్త కుళాయి చెరువు వద్ద అందించారు. కార్యక్రమంలో క్లబ్ కార్యదర్శి షేక్ పీర్ సాహెబ్, ఉపాధ్యక్షులు మానెం బసవరాజు, ధనాని శ్రీరామమూర్తి, కోశాధికారి పోతుల ఉమాశంకర్ రావు,సభ్యులు జవ్వాజి కల్యాణ్, టంగుటూరి నాగేశ్వరరావు, కటారి నాగేంద్ర కుమార్, వెంకయ్య మాస్టారు తదితరులు పాల్గొన్నారు.

## ఏలూరు బి ఫార్మసీ విద్యార్థిని ఆత్మహత్య.



ప్రజాభూమి ప్రతినిధి-ఏలూరు

ఏలూరు లోని సి ఆర్ రెడ్డి ఫార్మసీ కళాశాలలో బి ఫార్మసీ మూడో సంవత్సరం చదువుతున్న చిలుకూరి సువర్షిణి బుధవారం అర్ధరాత్రి సుమారు 11:30 సమయంలో హాస్టల్ భవనం పై నుండి దూకి ఆత్మహత్య చేసుకుంది అని గమనించిన హాస్టల్ వార్డెన్ మరియు తోటి విద్యార్థులు ఆమెను ఏలూరు సర్వజన ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకురావడం జరిగింది. సువర్షిణి పరిస్థితి విషమంగా ఉండడంతో మెరుగైన వైద్యం కోసం విజయవాడ తీసుకువెళ్ళమన్న ఏలూరు ప్రభుత్వ సిబ్బంది. విజయవాడ తీసుకెళ్లే మార్గమధ్యంలోనే మరల సీరియస్ అయిందని మళ్లీ వెనుకకు ఏలూరు ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకురావడం సువర్షిణి మరణించడం జరిగింది. సువర్షిణి మరణం వెనక తమకు అనుమానాలు ఉన్నాయని వ్యక్తం చేస్తున్న కుటుంబ సభ్యులు. స్థానిక ఏలూరు మూడవ పట్టణం పోలీస్ లు సంఘటన స్థలాన్ని క్లూస్ టీం తో దర్యాప్తు చేస్తున్నామని వివరించారు.

## తల్లిపాల ప్రాముఖ్యతపై అంగన్వాడీ కార్యకర్తలకు అవగాహన

### -శిశు ఆరోగ్యానికి తల్లిపాలే అమృతం



ప్రజా భూమి ప్రతినిధి-ఆగిరిపల్లి

ఏలూరు జిల్లా ఆగిరిపల్లి మండల పరిధిలోని ఆగిరిపల్లి, సగ్గూరు గ్రామాలలో తల్లిపాల ప్రాముఖ్యతపై అంగన్వాడీ కార్యకర్తలకు అవగాహన, శిక్షణ కార్యక్రమాలు నిర్వహించారు. ఆగిరిపల్లి బస్టాండ్ సమీపంలోని మెయిన్ స్కూల్‌లో మరియు సగ్గూరు సెక్టార్‌లో జరిగిన ఈ కార్యక్రమాల్లో తల్లి బిడ్డకు పాలు ఇచ్చే సరైన విధానాలు, పాటించాల్సిన జాగ్రత్తలు వివరించారు. ఈ సందర్భంగా హెల్త్ అసిస్టెంట్లు సింధు, దీపిక, కోట సమత మాట్లాడుతూ తల్లిపాలు శిశువుకు సంపూర్ణ ఆహారమని, జననం తర్వాత మొదటి ఆరు నెలలు పూర్తిగా తల్లిపాలే ఇవ్వడం అత్యంత అవసరమని తెలిపారు. తల్లిపాలలో ఉండే సమతుల్య పోషకాలు శిశువు శారీరక, మానసిక ఎదుగుదలకు దోహదపడటంతో పాటు వ్యాధినిరోధక శక్తిని పెంపొందించి అనేక అంటువ్యాధుల నుంచి రక్షణ కల్పిస్తాయని వివరించారు. తల్లిపాలు సులభంగా జీర్ణమవుతూ శిశువుకు ఆరోగ్యకరమైన పెరుగుదలను అందిస్తాయని, అలాగే తల్లికి గర్భనిరోధక ప్రయోజనం కొంతవరకు లభించడమే కాకుండా రొమ్ము క్యాన్సర్ వంటి వ్యాధుల ప్రమాదం తగ్గుతుందని తెలిపారు. తల్లి-బిడ్డల మధ్య అనుబంధాన్ని బలపరచడంలో తల్లిపాలు కీలక పాత్ర పోషిస్తాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆగిరిపల్లి, సగ్గూరు సెక్టార్‌ల సూపర్వైజర్లు రాజ్యలక్ష్మి, జి. రాగమయి, అంగన్వాడీ కార్యకర్తలు, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

# వంట గ్యాస్, పెట్రోల్ కు ఎటువంటి కొరతా లేదు..ప్రజలెవ్వరూ ఆందోళన చెందవద్దు

## జిల్లాలో గ్యాస్, పెట్రోల్ సరఫరాపై అధికారులు, ఆయిల్ కంపెనీల ప్రతినిధులతో కలెక్టర్ సమీక్ష

ప్రజా భూమి ప్రతినిధి-ఏలూరు జిల్లా.

జిల్లాలో వంట గ్యాస్, పెట్రోల్ కు ఎటువంటి కొరతా లేదని ప్రజలు ఎటువంటి ఆందోళన చెందవద్దని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి చెప్పారు. స్థానిక కలెక్టరేట్ లో గురువారం జిల్లాలో గ్యాస్, పెట్రోల్ సరఫరాపై అధికారులు, ఆయిల్ కంపెనీల ప్రతినిధులతో కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ జిల్లాలో గృహ వినియోగదారులకు గ్యాస్ సరఫరాలో ఎటువంటి కొరతా లేదని, ప్రజల భవిష్యత్తు అవసరాలకు కూడా సరిపడా గ్యాస్, పెట్రోల్, డీజిల్ నిల్వలు ఉన్నాయని, ప్రజలు ఆందోళన చెందవద్దన్నారు. జిల్లాలో గృహ వినియోగదారులకు సంబంధించి వంట గ్యాస్ రోజుకు సగటున 10 వేల వరకు బుకింగ్స్ నమోదవుతున్నాయని, వాటికి నిర్ణయించిన సమయంలోగా అందిస్తున్నామన్నారు. అదేవిధంగా పెట్రోల్, డీజిల్ కూడా ప్రజల అవసరాల మేరకు నిల్వ లు ఉన్నాయన్నారు. గ్యాస్ బుక్ చేసుకున్నవారికి ఎక్కువ రోజులు వేచిఉండకుండా నిర్ణీత సమయంలోగా గ్యాస్ సరఫరా చేసేలా గ్యాస్ ఏజెన్సీస్ చర్యలు తీసుకోవాలన్నారు. పి ఎన్ జి గ్యాస్ కనెక్షన్ చాలా తక్కువ ఖర్చుతోనే ఏర్పాటు చేసుకోవచ్చని, జిల్లాలో పైపు లైన్





ద్వారా నాచురల్ గ్యాస్ సరఫరా పై ప్రజలకు విస్తృతమైన అవగాహన కలిగించి గృహ, వాణిజ్య అవసరాలకు పి ఎన్ జి గ్యాస్ కనెక్షన్ల ప్రోత్సహించేలా చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో నిత్యాన్నదానం నిర్వహించే దేవాలయాలు, సంక్షేమ వసతి గృహాలకు గ్యాస్ కొరత లేకుండా చూడాలని, పి .ఎన్ .జి. గ్యాస్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు.కొంతమంది దురుద్దేశ్యపూర్వకంగా సోషల్ మీడియా ద్వారా గ్యాస్, పెట్రోల్ కొరత ఉందని వదంతులను వ్యాప్తి చేస్తున్నారని, వాటిని నమ్మవద్దని, అవసరానికి మించి గ్యాస్, ఆయిల్ కొనుగోలు చేసి నిల్వ ఉంచుకోవద్దని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. గ్యాస్, పెట్రోల్, డీజిల్ కొరత ఉన్నదంటూ వదంతులు వ్యాప్తి చేసేవారిపై చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హెచ్చరించారు. ప్రస్తుత సమయంలో గృహ వినియోగ గ్యాస్ వాణిజ్య అవసరాలకు మరలకుండా పటిష్టమైన నిఘా పెట్టాలని, బ్లాక్ మార్కెట్ చేసే ఏజెన్సీలపై కేసులు నమోదు చేయాలన్నారు. పెట్రోల్, డీజిల్ కూడా ప్రజల అవసరాల మేరకు నిల్వలు ఉన్నాయని, ఎటువంటి ఆందోళనకు గురికావద్దని ప్రజలకు అధికారులు తెలియజేయాలన్నారు. సమావేశంలో జాయింట్ కలెక్టర్ డా. ఎం.జె. అభిషేక్ గౌడ, నూజివీడు సబ్ కలెక్టర్ బి.వినూత్న, జిల్లా పౌర సరఫరాల అధికారి డి.వి. విలియమ్స్, జిల్లా పౌర సరఫరాల సంస్థ జిల్లా మేనేజర్ శివరామమూర్తి, ఇండియన్ ఆయిల్, భారత్ , హిందూస్తాన్ పెట్రోలియం కంపెనీల ప్రతినిధులు మహేష్, సందీప్, సూర్య, గ్యాస్ ఏజెన్సీస్ అసోసియేషన్ ప్రతినిధి బ్రహ్మానందం, పెట్రోల్ బంక్ యాజమాన్యాల అసోసియేషన్ ప్రతినిధి స్వర్ణ శేఖర్, పి ఎన్ జి ఏజెన్సీలకు సంబంధించి గోదావరి గ్యాస్ పైప్ లైన్ , మేఘా గ్యాస్ పైప్ లైన్ కంపెనీల ప్రతినిధులు పాల్గొన్నారు.

# ఎల్పిజి గ్యాస్ సరఫరాపై అపోహలు సృష్టిస్తే కఠిన చర్యలు డీఎస్ఓ

## జిల్లా పౌరసరఫరాల అధికారి అడపా ఉదయభాస్కర్

ప్రజాభూమి ప్రతినిధి-అమలాపురం

ఎల్పిజి గ్యాస్ సరఫరాపై అపోహలు సృష్టిస్తే కఠిన చర్యలు గైకొనడం జరుగుతుందని జిల్లా పౌరసరఫరాల అధికారి అడపా ఉదయభాస్కర్ గ్యాస్ ఏజెన్సీల ప్రతినిధులకు సూచించారు. గృహ సిలిండర్లు వాణిజ్య అవసరాలకు వాడవద్దన్నారు.గ్యాస్ విని యోగంపై ఎవరైనా అనవసర ప్రచారాలు నిర్వహించి అపోహలు సృష్టిస్తే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా గ్యాస్ కొరత నేపథ్యంలో గృహ గ్యాస్ వినియోగానికి సంబంధించి కోనసీమ జిల్లాలో ఎలాంటి కొరత లేదన్నారు. అయితే గ్యాస్ కొరత ఏర్పడుతున్న ఉద్దేశంతో కొంతమంది అధిక బుకింగ్ చేసుకోవడం వల్ల సాంకేతిక సమస్య ఏర్పడుతోందని, గ్యాస్ సరఫరాలో ఎలాంటి లోపాలు లేవన్నారు. గ్యాస్ బుకింగ్, సరఫరాలో ఇబ్బందులు ఎదురైతే కమాండ్ కంట్రోల్ నెంబర్. 94416 92275 లో ఫిర్యా దు చేయవచ్చన్నారు.గృహ అవసరాలకు ఉపయోగించే గ్యాస్ సిలిండర్లను ఎట్టి పరిస్థితుల్లోనూ వాణిజ్య అవసరాలకు వినియోగిం చరాదన్నారు.అలా వినియోగిస్తే చట్టపరమైన చర్యలు తీసుకొని కేసులు నమోదు చేస్తామని హోట ల్ రెస్టారెంట్ క్యాటరింగ్ యాజమాన్యాలను హెచ్చ రించారు.గ్యాస్ ఏజెన్సీల నిర్వహకులు గృహ అవసరాల సిలిండర్లను వాణిజ్య అవసరాలకు విక్రయిస్తే ఆయా ఏజెన్సీలపై కూడా



చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. మండలాల్లోని తహసిల్దార్లు, సివిల్ సప్లై డిప్యూటీ తహసిల్దార్ ను ప్రతిరోజు గ్యాస్ ఏజెన్సీలో నిలువలను పరిశీలించి ఎప్పటికప్పుడు నివేదికలను పంపాలన్నారు. అదేవిధంగా హోటళ్లు, రెస్టారెంట్లు, తోపుడు బండ్లపై నిర్వహించే హోటళ్లపై తనిఖీలు నిర్వహించి గృహ అవసర సిలిండర్లను వినియోగిస్తున్నట్లయితే నిత్యావసరాల చట్టం ప్రకారం కేసులు నమోదు చేయాలని డీఎస్ఓ ఆదేశించారు. ఎల్పీజీ పేరుతో అదనపు చార్జీలు వసూలు చేయరాదని హోటళ్లు, రెస్టారెంట్లకు కేంద్ర ప్రభుత్వం కీలక మార్గదర్శకాలు జారీ చేసిందన్నారు. ఎల్పీజీ పేరుతో అదనపు చార్జీలు వసూలు చేయకూడదని స్పష్టం చేసిందన్నారు. గ్యాస్ కొరతను చూపిస్తూ అదనపు సేవల ఛార్జీ వసూలు చేస్తే చర్యలు తీసుకుంటామని కేంద్ర వినియోగదారుల పరిరక్షణ అథారిటీ (సీసీపీఏ) హెచ్చరించిందన్నారు. ఎల్పీజీ గ్యాస్ కొరత పేరుతో కొన్ని హోటళ్లు, రెస్టారెంట్లు అదనపు ఛార్జీలు వసూలు చేస్తున్నట్లు వార్తలు వస్తున్నాయని. ఈ నేపథ్యంలో సీసీపీఏ స్పందించిందన్నారు ఎల్పీజీ గ్యాస్ పేరుతో కొన్నిహోటళ్లు, రెస్టారెంట్లు వినియోగదారుల నుంచి అదనంగా ఛార్జీలు వసూలు చేస్తున్నట్లు తమ దృష్టికి వచ్చినట్లు తెలిపిందన్నారు.

# వాడపల్లి వెంకన్న కళ్యాణోత్సవాలకు అచ్చెన్నాయుడికి ఆహ్వానం

## కొత్తపేట మార్కెట్ కమిటీ ప్రమాణస్వీకారానికి కూడా ఆహ్వాన పత్రిక అందజేత.

ప్రజాభూమి ప్రతినిధి-కొత్తపేట

కోనసీమ తిరుమలగా పేరుగాంచిన వాడపల్లి శ్రీ వేంకటేశ్వర స్వామివారి దివ్య కళ్యాణ మహోత్సవాలకు జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడును ఆహ్వానించిన కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు. విజయవాడలోని క్యాంపు కార్యాలయంలో మంత్రిని కలుసుకున్న ఎమ్మెల్యే బండారు సత్యానందరావు, స్వామివారి కళ్యాణ మహోత్సవ ఆహ్వాన పత్రికతో పాటు ప్రసాదాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఈనెల 31వ తేదీన



నిర్వహించనున్న కొత్తపేట మార్కెట్ కమిటీ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి కూడా హాజరుకావాలని ప్రత్యేకంగా ఆహ్వానించారు. వాడపల్లి శ్రీ వేంకటేశ్వర స్వామివారి కళ్యాణ మహోత్సవాలు ఈ నెల 28వ తేదీ సాయంత్రం 5 గంటలకు ధ్వజారోహణంతో ప్రారంభమవుతాయని, ఏప్రిల్ 3వ తేదీ వరకు ఏడు రోజుల పాటు భక్తిశ్రద్ధలతో నిర్వహించనున్నట్లు ఎమ్మెల్యే మంత్రి అచ్చెన్నాయుడికి వివరించారు. ఈ మహోత్సవాలకు విచ్చేసి స్వామివారి ఆశీస్సులు పొందాలని మంత్రి అచ్చెన్నాయుడిని ఎమ్మెల్యే బండారు సత్యానందరావు ఆహ్వానించారు. భక్తుల పెద్ద ఎత్తున రాకపోకలు ఉండనున్న నేపథ్యంలో దేవస్థానం విస్తృత ఏర్పాట్లు చేస్తున్నట్లు సమాచారం.

# దెందులూరు నియోజకవర్గం పరిధిలో రామాలయాలకు బెల్లం పంపిణీ

ప్రజా భూమి ప్రతినిధి-పెదవేగి

దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ శ్రీరామ నవమిని పురస్కరించుకుని పానకం నిమిత్తం దెందులూరు నియోజకవర్గంలోని దాదాపు 450పైగా రామాలయాలకు సుమారు 7500 కేజీల బెల్లం దిమ్మెలను కానుకగా పంపిణీ చేశారు.పెదవేగి మండలం దుగ్గిరాల లోని క్యాంపు కార్యాలయంలో గురువారం ఉదయం దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ బెల్లం దిమ్మలను పంపిణీ చేశారు. ప్రతి ఏటా రామాలయాలకు శ్రీరామ నవమి పురస్కరించుకుని బెల్లం దిమ్మలను కానుకగా అందించడం జరుగుతుందని, వాటిలో భాగంగానే ఈ ఏడాది కూడా దాదాపు 7500



కేజీల బెల్లం పంపిణీ చేయిస్తున్నామని తెలిపారు. ఆ రాముల వారి ఆశీస్సులు మన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం పైన అలాగే కూటమి ప్రభుత్వం పైన అమరావతి రాజధాని నిర్మాణం పైన పోలవరం ప్రాజెక్టు పైన ప్రజలందరి పైన ఉండాలని మనసారా కోరుకుంటున్నాను అని, ఈ సందర్భంగా ప్రజలందరికీ శ్రీరామనవమి పండగ శుభాకాంక్షలు తెలియజేస్తున్నట్లు దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ తెలిపారు.. ఈ కార్యక్రమంలో దెందులూరు మార్కెట్ యార్డ్ చైర్పర్సన్ గారపాటి రామసీత, తెలుగు దేశం పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు బొప్పనసుధ, జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ ఉప్పలపాటి రాంప్రసాద్, మండల పార్టీల అధ్యక్షులు ఈడ్పుగంటి అనిల్, రాష్ట్ర యాదవ కార్పొరేషన్ డైరెక్టర్ పెనుబోయిన మహేష్ యాదవ్, మరడాని రవి, నంబూరి నాగరాజు, తెలుగు యువత అధ్యక్షులు మోతుకూరు నాని సహా పలువురు సొసైటీల చైర్మన్లు, క్లస్టర్ ఇంచార్జిలు యూనిట్ ఇన్చార్జిలు బూత్ కమిటీ కన్వీనర్లతో పాటు పలువురు కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు..

## కాయిత రాములు కుటుంబానికి మానవతా ఆర్థిక సహాయం



ప్రజాభూమి ప్రతినిధి-తాళ్లపూడి

పక్షవాతంతో మరణించిన అన్నదేవరపేట వాసి కాయిత రాములు మట్టి ఖర్చులకు మానవత స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో 6 వేల రూపాయల ఆర్థికసాయం అందజేయడమైనదని సంస్థ అధ్యక్షులు వెలుగుబంటి శ్రీనివాస్ తెలిపారు. కష్టాల్లో ఉన్నవారి ఒక్క కన్నీటిబొట్టునైనా తుడవాలన్నదే మానవత ధ్యేయమని అన్నారు. సంస్థ అధిక మొత్తంలో విద్య, వైద్య సేవల కోసం ఖర్చు పెడుతుందని తెలిపారు. ఇంజరపు వెంకట కృష్ణ సత్యనారాయణ మాట్లాడుతూ కష్టాల్లోనూ ఆపదలోనూ ఉన్నవారు మానవతను ఆశ్రయిస్తే తగు సహాయం చేస్తామని అన్నారు. సంస్థ ఫౌండర్ రామచంద్రారెడ్డి ఆశయాల మేరకు మానవులకు సేవ చేయడమే సంస్థ లక్ష్యమని తెలిపారు.ఈ కార్యక్రమంలో వెలుగుబంటి శ్రీనివాస్, సనపల రాజశేఖర్, ఇంజరపు వెంకటకృష్ణ సత్యనారాయణ, రామన శ్రీనివాస్, వెంకటలక్ష్మి, వెలుగుబంటి రఘుకిషోర్, తదితరులు పాల్గొన్నారు.

## సొసైటీ అభివృద్ధికి సహకరించాలి.

### జగన్నాథగిరి సొసైటీ అధ్యక్షులు కొండమూరి.



ప్రజాభూమి ప్రతినిధి-కాజులూరు

సొసైటీ అభివృద్ధికి ప్రతీ ఒక్కరూ సహకరించాలని జగన్నాదగిరి సొసైటీ అధ్యక్షులు కొండమూరి సత్యనారాయణ పేర్కొన్నారు. ఈమేరకు గురువారం కాజులూరు మండలం జగన్నాదగిరి సొసైటీలో మహాజన సభ నిర్వహించారు. ఈసంధర్బంగా సొసైటీ అధ్యక్షులు కొండమూరి సత్యనారాయణ మాట్లాడుతూ రైతులు సకాలంలో బాకీలు చెల్లించి సంఘం అభివృద్ధికి సహకరించాలని కోరారు. అలాగే రైతులకు అవసరమైన రుణాలు, ఎరువులు సకాలంలో అందించాలన్నారు. ఈకార్యక్రమంలో సొసైటీ సిఇవో కొండమూరి వెంకట నరేష్,పర్సన్స్ వీరబోయిన వెంకట్రావు, నల్లా శ్రీవసంత హరిణి, రైతులు గొల్లపల్లి సింహాంద్రిరావు, కొటికలపూడి విర్రాజు, కాజులూటి శ్రీరామకృష్ణ, కాకర్లపూడి సత్యన్నారాయణరాజు , నల్లాపల్లంజు, గొల్లపల్లి ఈశ్వరరావు, పోతుల వెంకన్న, చొల్లంగి ధనరాజు, గుత్తుల రామరావు , సొసైటీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు .

# శ్రీ చైతన్య స్కూల్లో ఘనంగా జరిగిన గ్రాడ్యుయేషన్ డే

ప్రజాభూమి ప్రతినిధి-కొత్తపేట

స్థానిక రావులపాలెం శ్రీ చైతన్య పాఠశాలలో గ్రాడ్యుయేషన్ డే వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా శ్రీ చైతన్య ప్రిన్సిపాల్ జగదీష్ మాట్లాడుతూ 5వ తరగతి పూర్తి చేసుకుని 6 వ తరగతిలోకి వస్తున్న విద్యార్థులకు ప్రతి సంవత్సరం ఈ గ్రాడ్యుయేషన్ డే నిర్వహిస్తున్నామని తెలియజేశారు. విద్యార్థులకు పై తరగతుల పట్ల అవగాహన కల్పించడానికి ఈ కార్యక్రమం ఎంతగానో ఉపయోగపడుతుందని తెలియజేశారు. ఈ సందర్భంగా ఐదో తరగతి విద్యార్థులకు సర్టిఫికెట్,





ప్రశంసా పత్రాలను అందించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన శ్రీ చైతన్య మండపేట రీజినల్ ఇంచార్జ్ ఎం వి ఎల్ నరేష్ మాట్లాడుతూ విద్యార్థులు మెరుగైన ఫలితాలు సాధించి భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సి బ్యాచ్ ఇంచార్జ్ మూర్తి, డీన్ నాగేంద్ర, ప్రైమరీ ఇంచార్జ్ బేబీ కుమారి, ప్రీ ప్రైమరీ ఇంచార్జ్ రాజేశ్వరి పాల్గొన్నారు. అనంతరం విద్యార్థులచే సాంస్కృతిక కార్యక్రమాలను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన విద్యార్థుల తల్లిదండ్రులు తమ పిల్లలను గ్రాడ్యుయేషన్ డ్రెస్ లో చూసి సంతోషాన్ని వ్యక్తపరిచారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, ఉపాధ్యాయేతర సిబ్బంది, విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారంలో అలసత్వం వద్దు

ప్రజాభూమి ప్రతినిధి-తాళ్లపూడి

ప్రజల సమస్యలను పరిష్కరించటం లో అలసత్వం వహించవద్దని, రీ సర్వే కి సంబంధించిన విషయాలు కూడా ఎప్పటికప్పుడు పరిష్కరించాలని కొవ్వూరు నూతన ఆర్డీవో కె. ఆనంద్ రావు తాళ్లపూడి మండల రెవెన్యూ సిబ్బందిని ఆదేశించారు. కొవ్వూరు ఆర్డీవో గా భాధ్యతలు స్వీకరించిన అనంతరం ఆయన మొదటి సారిగా తాళ్లపూడి తహసిల్దార్ కార్యాలయానికి విచ్చేసారు. ఈ సందర్భంగా సిబ్బందితో సమీక్ష చేపట్టారు. అనంతరం మీడియా తో మాట్లాడుతూ తహశీల్ధార్ కార్యాలయానికి వచ్చిన వారిని రిసీవ్ చేసుకుని సంబంధిత అధికారి వద్దకు పంపేందుకు ప్రత్యేక హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేస్తున్నామని ఆయన తెలిపారు. ప్రభుత్వం ప్రజలకు అందించే వివిధ పౌర (ఈ) సేవల ను సచివాలయం లో పొందాలని ప్రభుత్వం ఆదేశించినా ఆ సేవలు అందు



బాటు లోకి రాని విషయాన్ని మీడియా ఆర్డీవో దృష్టికి తీసుకు రాగా ఆ విషయం గురించి తెలుసుకుంటానని తెలిపారు. తహశీల్ధార్ లక్ష్మీ లావణ్య, సర్వేయర్ సత్యనారాయణ, ఆర్.ఐ రామకృష్ణ, వి.ఆర్.ఓలు, సిబ్బంది హాజరయ్యారు.

ప్రజాభూమి

కాకినాడ, తూర్పుగోదావరి 5

శుక్రవారం 27, మార్చి 2026

జిల్లాను పారిశ్రామికంగా మరింత అభివృద్ధి చేసేందుకు

# నూతన పారిశ్రామిక వేత్తలు ముందుకు రావాలి

**జిల్లా పారిశ్రామిక మరియు ఎగుమతి ప్రోత్సాహక కమిటీ (డిఐఈపిసి) సమావేశంలో అధికారులతో జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి సమీక్ష**



ప్రజా భూమి ప్రతినిధి-ఏలూరు జిల్లా.

జిల్లా కలెక్టరేటు గౌతమీ సమావేశ మందిరంలో గురువారం జిల్లా పారిశ్రామిక మరియు ఎగుమతి ప్రోత్సాహక కమిటీ (డి ఐ ఈ పి సి) సమావేశంలో సంబంధిత శాఖలు అధికారులతో జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి అధ్యక్షతన సమావేశాన్ని నిర్వహించారు. జిల్లా కలెక్టరుతో పాటు జిల్లా జాయింటు కలెక్టరు డా. యం.జె.అభిషేక్ గౌడ, సంబంధిత శాఖలు అధికారులతో కలసి జిల్లా కలెక్టరు కె.వెట్రి సెల్వి జిల్లాలో పరిశ్రమలు ప్రగతిని,గత మాసంలో జరిగిన జిల్లా పారిశ్రామిక మరియు ఎగుమతి ప్రోత్సాహక కమిటీ సమావేశంలో తీసుకున్న నిర్ణయాలుపై జరిగిన ప్రగతిని, పెండింగ్లో ఉన్నవి, భవిష్యత్తు కార్యాచరణను మండలాలు, శాఖలు వారీగా సుదీర్ఘంగా సమీక్షించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి మాట్లాడుతూ జిల్లాలో కోకో సిటీని పెదవేగి మండలం రామసింగవరంలో ఏర్పాటుచేసేందుకు ప్రతిపాదనలు సమర్పించడం జరిగిందన్నారు. 173 ఎకరాల్లో క్షేత్రస్థాయిలో పనులు వేగవంతం చేస్తు ఎప్పటికప్పుడు నివేదికలు అందించాలని సూచించారు. జిల్లా గిరిజన ప్రాంతాల్లో పరిశ్రమలు, ఫుడ్ ప్రాసెసింగు యూనిట్లు మరింత ఎక్కువగా స్థాపించుటకు ప్రత్యేక దృష్టిపెట్టాలని అన్నారు. గిరిజన తండాల్లో యువతీ, యువకులకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు మరింత పెంచి గిరిజన కుటుంబాలకు ఆర్థికంగా బలోపేతం చెయ్యాలని అన్నారు. జిల్లాలో ఫుడ్ ప్రాసెసింగు యూనిట్లు లక్ష్యం 168 కాగా వివిధ , 85 ఏర్పాటు చేయడం జరిగిందని, మిగిలినవి ఈ నెల చివరినాటికి పూర్తి చెయ్యాలని సూచించారు. ఆయా బ్యాంకులకు స్వయంగా వెళ్ళి సంప్రదించి రుణాలు మంజూరు చేయించాలని అన్నారు. చింతలపూడి నియోజవర్గంలోని ఇండస్ట్రియల్ పార్కులో రోడ్డులు, డ్రైనేజీలు పూర్తయ్యాయని మిగతా పనులు వారం రోజుల్లో పూర్తి చెయ్యాలని ఆదేశించారు. ఏలూరు నియోజకవర్గంలో భూసేకరణ పూర్తి చేసి, వారం రోజులు లోపుగా పనులు మొదలు పెట్టాలని సూచించారు. పోలవరం నియోజకవర్గంలో భూమి లెవెలింగు పనులు పూర్తి చెయ్యాలని, దెందులూరు నియోజకవర్గంలో భూములు ఇచ్చిన రైతులకు భూమి పరిహారం మంజూరుకు త్వరితగతిన చర్యలు తీసుకోవాలని సూచించారు. ఉంగుటూరు నియోజక వర్గంలో భూములు ఇచ్చిన రైతులకు భూమి పరిహారం మంజూరుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. నూజివీడు నియోజకవర్గంలో డిపట్టాదారులతో జిల్లా జాయింటు కలెక్టరు అధ్యక్షతన సమావేశం నిర్వహించి, భూ పరిహారాన్ని నిర్ణయించాలని అన్నారు. కైకలూరు నియోజక వర్గంలో పశువర్ధక శాఖ నుండి క్లియరెన్స్ కోసం ప్రభుత్వానికి నివేదికలు పంపించడం జరిగిందని, మంజూరు ఉత్తర్వులు రాగానే ఏపిఐఐసి అప్పగించాలని సూచించారు. సింగిల్ విండో పథకం ద్వారా త్వరితగతిన అనుమతులు ఇవ్వాలని, అవసరాన్ని బట్టి ఒక్క రోజులోనే అనుమతులు మంజూరు చేసి ప్రతి యూనిట్ ను ప్రారంభించేలా చర్యలు చేపట్టాలన్నారు. ఋణాలు మంజూరులో ప్రత్యేక దృష్టి సారించాలని, దీర్ఘకాలికంగా పెండింగ్లో ఉన్న రుణాలను క్షేత్రస్థాయిలో పర్యటించి సమస్యలను పరిష్కరించాలని అన్నారు. పరిశ్రమలు, ఫుడ్ ప్రాసెసింగు యూనిట్లు, టూరిజం, వ్యవసాయ అనుబంధ రంగాలు, ఆక్వా రంగాలలో నూతన వరవడులు గుర్తించి ప్రైవేటు పెట్టుబడులు దారులను మరింత ఆకర్షించేలా జిల్లా అభివృద్ధికి తోడ్పడాలని సూచించారు. ప్రైవేటు పెట్టుబడిదారులను ఆహ్వానించి ప్రభుత్వం నుండి వారికి కావలసిన సౌకర్యాలు, సహాయం అందించడం కోసం వారితో సమావేశాలు ఎప్పటికప్పుడు ఏర్పాట్లు చేసి, మంచి ప్రగతిని సాధించాలని అధికారులకు సూచించారు.ఈ సమావేశంలో జిల్లా పరిశ్రమలు కేంద్ర జియం ఆర్.వెంకటరావు, జిల్లా వ్యవసాయ శాఖ జెడి షేక్ హబీబ్ భాషా, ఏపి ఐఐసి జోనల్ మేనేజరు కె.బాబ్జీ, గ్రౌండు వాటరు డిడి పైలా కోదండరామ్, ఏపి యంఐపి పిడి డా.యస్. రామ్మోహన్,జిల్లా ఉద్యానవన శాఖ అధికారి కె.షాజానాయక్, జిల్లా అగ్నిమాపకదళ అధికారి సి.హెచ్. రత్నబాబు, జిల్లా ట్రాన్స్ పోర్టు అధికారి యస్.బి.శేఖరు, జిల్లా మత్స్య శాఖ డిడి బి.రాజ్ కుమార్, జిల్లా పరిశ్రమలు తనిఖీ అధికారి కె.కృష్ణమూర్తి, డిఆర్డిఏ పిడి టి.వి.విజయలక్ష్మి, జిల్లా పంచాయతీశాఖ అధికారి కె.అనురాధ, జిల్లా స్కిల్ డెవలప్మెంటు అధికారి యన్.జితేంద్రబాబు, సెట్ వేల్ సిఇవో కె.యస్.ప్రభాకర రావు, యల్డియం డి.నీలాద్రి, సంబంధిత శాఖలు అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## దారా కుటుంబ సభ్యులను పరామర్శించిన మాజీ ఎంపీ చింతా అనురాధ



ప్రజాభూమి ప్రతినిధి - ఉప్పలగుప్తం

ఉప్పలగుప్తం మండలం యస్ యానాం గ్రామ పంచాయతీ గొల్లపల్లివారిపేటకు చెందిన దారా శిల ఇటీవల మరణించగా,వారి చిత్రపటానికి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించిన అమలాపురం మాజీ పార్లమెంట్ సభ్యులు చింతా అనురాధ. ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి గెడ్డం సంపదరావు ఎంపీటీసీ పెట్టా అప్పారావు లంకే శ్రీను,బడుగు అబ్బులు పట్టా సత్తిబాబు,యనమదల పల్లంరాజు, అంబికా శ్రీను, యాగ కృషమూర్తి, నక్కా చిన్నా మొసలి దుర్గారావు తదితరులు పాల్గొన్నారు,

## రెడ్డిపల్లిలో రైతులకు శిక్షణా కార్యక్రమం



ప్రజాభూమి ప్రతినిధి - అమలాపురం

అమలాపురం మండలం రెడ్డి పల్లిలో రైతులకు పూర్వ అభ్యాసానికి గుర్తింపు శిక్షణా కార్యక్రమం నిర్వాహించారు. రైతులకు పలు సూచనలు సలహాలు అందించారు. వ్యవసాయ సాంకేతిక యాజమాన్య సంస్థ ఆత్మ సర్టిఫికేట్లను గ్రామ సర్పంచ్ కరాటం ప్రసన్న ప్రవీణ్ ఆద్వర్యం లో అందించారు.ఈ కార్యాక్రమం లో ఎ.డి కెనడీ,ఎ.బి.కె.ప్రవీణ్, మనోహర్, కార్యదర్శి.కె. గణపతి,ఎ.ఇ.బి.ప్రేమ్కుమార్,మాజి సర్పంచ్ కారాటం సూర్య భాస్కరరావు,సొసైటీ డైరెక్టర్ కొలిశెట్టి జయప్రకాష్, అప్పారి.వెంకటరమణ, దోరబాబు, జ్యోతి, గాయత్రి, వెంకటలక్ష్మి, గుర్రంధర్మరాజు, కె.వెంకటేశ్వర్రావు, రేలంగి అబ్బులు స్థానిక రైతులు పాల్గొన్నారు.ప్రకృతి వ్యావసాయం పై అవగాహన రైతులు కు కల్పించారు.ఎ.డి కెనడీ,ఎ.బి.కె.ప్రవీణ్, మనోహర్ లను సత్కరించారు,

## కొత్తపేట గ్రామంలో 100 కెవి విద్యుత్ ట్రాన్స్ఫర్మర్ ప్రారంభం




ప్రజాభూమి ప్రతినిధి - పాలకొల్లు

పాలకొల్లు మండలం కొత్తపేట గ్రామంలో 100 కె.వి విద్యుత్ ట్రాన్ఫార్మర్ను కూటమి నాయకులు ప్రారంభించారు ఈ కార్యక్రమంలో ఏం సి చైర్మన్ కోడి జభాస్కర్, సర్పంచ్ కౌరుభారతి భాస్కరరావు, ఎంపీటీసీ వెంకటరత్నం, కౌరు మురళీకృష్ణ, కౌరు సందీప్ కుమార్, అందే కోటి వీరభద్రం, అంబాటి శేషగిరి, పోతుల సూరిబాబు, రాయ ప్రసాద్, పితాని దుర్గారావు ఇబ్బ రాంబాబు, కేతా రామకృష్ణ, గుబ్బల రామకృష్ణ, గుబ్బల నాగేశ్వరరావు, కట్ట మురళీధర్, కేతా సత్యనారాయణ, కేతరాజు, మల్లా సాంబమూర్తి, శీలంఅశోక్ కుమార్ గ్రామ ప్రజలు తదితరు నాయకులు పాల్గొన్నారు.

## అంగ వైకల్యాన్ని జయించిన ఆణిముత్యం 'సింహాద్రి శృతి'

- ఏపీ పారా అథ్లెటిక్ ఛాంపియన్షిప్ లో పలు పతకాలు గెలుపు
- భవిత దివ్యాంగ క్రీడాకారిణికి అభినందనలు





ప్రజాభూమి ప్రతినిధి - రామచంద్రపురం

కాకినాడ జిల్లా కాజులూరు మండలం పెనుమళ్ళ గ్రామానికి చెందిన భవిత కేంద్రం దివ్యాంగ క్రీడాకారిణి సింహాద్రి శృతి 8వ ఆంధ్రప్రదేశ్ స్టేట్ పారా అథ్లెటిక్స్ ఛాంపియన్షిప్ -2026 పోటీలలో ప్రతిభ కనబరిచి పలు పతకాలు సాధించిన సందర్భంగా సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ చైర్మన్ వాసంశెట్టి సత్యం ఆమెను అభినందించి రూ. 4 వేలు నగదు బహుమతి అందజేశారు. నెల్లూరులోని ఏ.సి. సుబ్బారెడ్డి స్టేడియంలో 2026 జనవరి 27న నిర్వహించిన రాష్ట్ర స్థాయి పారా అథ్లెటిక్స్ పోటీలలో సింహాద్రి శృతి టి/ఎఫ్--20 విభాగంలో మహిళల షాట్పుట్ పోటీలో తృతీయ స్థానం (3.94 మీటర్లు), 400 మీటర్ల పరుగు పందెంలో ద్వితీయ స్థానం (2:07.2 సెకండ్లు) సాధించి ప్రతిభ చాటి జిల్లాకు రాష్ట్రస్థాయిలో కీర్తి ప్రతిష్టలు అందించింది. అదేవిధంగా ఇతర విభాగాల్లో కూడా పాల్గొని ప్రశంసలు అందుకుంది. ఈ సందర్భంగా వాసంశెట్టి సత్యం మాట్లాడుతూ దివ్యాంగులు క్రీడల్లో రాణించడం ఎంతో గర్వకారణమని, సింహాద్రి శృతి వంటి క్రీడా కారిణులకు తాము ఎల్లప్పుడూ అండగా ఉంటామని తెలిపారు. రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ భవిత సెంటర్లకు ఫిజియోథెరపీ పరికరాలు, వినికిడి యంత్రాలు, ట్రై సైకిల్ అందజేసినట్లు గుర్తు చేశారు. సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ ఆధ్వర్యంలో భవిత కేంద్రంలో చదువుకుంటున్న దివ్యాంగ, మానసిక విద్యార్థులకు పలుమార్లు ఆర్థిక సహాయం అందించామన్నారు. భవిష్యత్తులో మరింత ఉన్నత స్థాయిలో పతకాలు సాధించి రాష్ట్రానికి పేరు తీసుకురావాలని, భవిష్యత్తులో సింహాద్రి శృతికి మరింత ప్రోత్సాహం అందిస్తామని హామీ ఇచ్చారు. శృతికి శిక్షణ ఇచ్చిన కోచ్ జయప్రకాశ్ రెడ్డిని ప్రత్యేకంగా అభినందించారు.

## ఏపీ డబ్ల్యూ జేఎఫ్, ఏపీ బీజేప యూనియన్ తరపున సుబ్రహ్మణ్యం కుటుంబానికి 10 వేల ఆర్థిక సహాయం అందజేత



ప్రజాభూమి ప్రతినిధి - అమలాపురం

పత్రికా రంగంలో నిరంతరం వార్త సేకరణలో దశతాబ్ద కాలంగా సేవలందించిన సీనియర్ విలేకరి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా పి గన్నవరం నియోజకవర్గం అయినవిల్లి మండలం వీరవల్లి పాలెం గ్రామానికి చెందిన ముద్దన సుబ్రహ్మణ్యం అకస్మాక మృతి పట్ల ఏపీడబ్ల్యూజేఎఫ్ యూనియన్ తరపున కుటుంబ సభ్యులను పరామర్శించి ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం పలువురు మాట్లాడుతూ సుబ్రహ్మణ్యం గుండెపోటుతో మరణించడం బాధాకరమన్నారు. స్నేహశీలి అయిన సుబ్రహ్మం మరణం అత్యంత బాధాకరమని వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ రాష్ట్ర నాయకులు వాతాడ నవీన్. జర్నలిస్టులు మట్టపర్తి శ్రీనివాస్, సమయమంతుల హరి,కడలి రాజు ,పెయ్యల వెంకటేశ్వరరావు,కడలి సూరిబాబు, పరమట బీమా మహేష్, మోత వెంకటేశ్వర రావు,ముత్తాబత్తుల నీలకంఠం కే మూర్తి,బి అగ్ని,బి రాము, బడుగు వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు,

## దొంగతనం ఛేదన.. 27 గ్రాముల బంగారం స్వాధీనం

ప్రజా భూమి ప్రతినిధి - ఆగిరిపల్లి

ఏలూరు జిల్లా ఆగిరిపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని నెక్కలం గొల్లగూడెం గ్రామంలో జరిగిన చోరీ కేసును పోలీసులు ఛేదించి నిందితురాలిని అరెస్ట్ చేశారు. గ్రామానికి చెందిన ఉప్పలపాటి శోభ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. విచారణలో అదే గ్రామానికి చెందిన చదల వెంకటేశ్వరమ్మ ఈ దొంగతనానికి పాల్పడినట్లు తేలింది. నిందితురాలి వద్ద నుండి మొత్తం 27.070 గ్రాముల బంగారు ఆభరణాలు స్వాధీనం చేసుకున్నారు. ఇందులో 18.830 గ్రాముల గొలుసు, 8.240 గ్రాముల నల్లపూసల గొలుసు ఉన్నాయి. కేసును త్వరగా ఛేదించిన పోలీసు సిబ్బందిని ఉన్నతాధికారులు అభినందించారు.

## అన్నదాతల సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యం

**చొప్పెల్ల లో జరిగిన రైతన్నా మీకోసం కార్యక్రమంలో యువ నాయకులు బండారు సంజీవ్**



ప్రజాభూమి ప్రతినిధి - కొత్తపేట

అన్నదాతల సంక్షేమమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందని తెలుగుదేశం యువ నాయకులు బండారు సంజీవ్ వ్యాఖ్యానించారు. ఆలమూరు మండలం చొప్పెల్లలో జరిగిన రైతన్నా మీకోసం కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. అనంతరం రైతన్నా మీకోసం కరపత్రాలను ఇంటింటికి వెళ్లి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సూపర్ సిక్స్ లో భాగంగా కూటమి ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీని నిలబెట్టుకుందన్నారు. పీఎం కిసాన్, అన్నదాత సుఖీభవ పథకం కింద రూ.20వేలను మూడు దఫాలుగా రైతుల ఖాతాల్లో జమ చేయడం జరిగిందన్నారు. రైతులకు మద్దతుగా అనేక అంశాల్లో ప్రభుత్వం చేదోడు అందిస్తుందన్నారు. నీటి భద్రత కింద ప్రతి ఎకరాకు సాగునీరు అందించాలనే లక్ష్యంతో ప్రాజెక్టులను నిర్మిస్తూ రైతన్నల అభ్యున్నతి కోసం ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. రైతులు అమ్ముకున్న ధాన్యానికి 24 గంటల్లోనే నగదు చెల్లిస్తుందని తెలిపారు. అగ్రిటెక్ లో భాగంగా ఆధునిక వ్యవసాయ యంత్ర పరికరాలు, డ్రోన్లు మొదలైనవి సబ్సిడీపై అందిస్తుందన్నారు. రైతులకు ఉన్న ఇబ్బందులను యాప్ ద్వారా నివేదిస్తే వెంటనే ఆ ఇబ్బందులు తొలగించేలా పనిచేస్తుందన్నారు. డిమాండ్ ఆధారిత పంటల మీద ప్రభుత్వం అవగాహన కల్పిస్తుందని రైతులు వాటిపై దృష్టి పెట్టాలని కోరారు. ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమలు, వ్యవసాయధారిత పరిశ్రమలు ఏర్పాటుకు కృషి చేస్తుందని తెలిపారు. పుంత రోడ్ల అభివృద్ధికి పాటుపడుతుందన్నారు. ఎమ్మెల్యే బండారు సత్యానందరావు ఫుడ్ ప్రాసెసింగ్, వ్యవసాయ ఆధారిత పరిశ్రమల ఏర్పాటుకు కృషి చేస్తున్నారని, మన జిల్లాలో వాటిని ఏర్పాటు చేయాలని అసెంబ్లీ వేదికగా ప్రభుత్వానికి నివేదించడం జరిగిందన్నారు. ఈ విధంగా అన్నదాతల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం అన్ని విధాల కృషి చేస్తుందన్నారు.

## శ్రీ కృష్ణ సాయికి చంద్రమోహన్ స్మారక విద్యారత్న పురస్కారం

**ప్రముఖుల చేతుల మీదుగా ప్రధానం**



ప్రజాభూమి ప్రతినిధి - రామచంద్రపురం

విద్యారంగంలో 30 సంవత్సరాలకు పైగా సుదీర్ఘ అనుభవంతో ప్రదానంగా సైన్స్ ప్రచారం,శాస్త్రీయ విద్యకు చేస్తున్న కృషికి గాను హైదరాబాద్ చెందిన వసుంధర విజ్ఞాన వికాస మండలి తనను బి. చంద్రమోహన్ స్మారక విద్యా రత్న పురస్కారాన్ని, హైదరాబాద్ రవీంద్ర భారతిలో అందుకున్నట్టు రేవతి సైన్స్ ఫౌండేషన్ అధ్యక్షులు కె. శ్రీకృష్ణ సాయి గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ మరియు తెలంగాణ సాహిత్య అకాడమీ సౌజన్యంతో ఈ కార్యక్రమం జరిగినట్లు ఆయన తెలిపారు. ప్రస్తుతం ప్రభుత్వ జిల్లా విద్య శిక్షణ సంస్థ డైట్ బొమ్మూరు నందు భౌతిక శాస్త్ర అధ్యాపకులుగా పనిచేస్తున్నారు. శ్రీకృష్ణ సాయి అవార్డుకు ఎంపికైనందుకు రామానుజను గణిత అకాడమీ అధ్యక్షులు డాక్టర్ కె వి వి సత్యనారాయణ, ప్రముఖ వైద్యులు డాక్టర్ సి స్టాలిన్, మోడరన్ విద్యాసంస్థల అధినేత జివి రావు తదితరులు అభినందించారు.

## అటవీ సంరక్షణ అందరి బాధ్యత




ప్రజాభూమి ప్రతినిధి - వి.ఆర్,పురం

మనమందరం చేయి చేయి కలుపుదాం, అడవులను కాపుదామని, అటవీ సంరక్షణ అందరి బాధ్యత అని ఫారెస్ట్ రేంజ్ అధికారి రామకృష్ణ అన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ అటవీ శాఖ, వి.ఆర్.పురం రేంజ్ ( క్యాంప) ఆధ్వర్యంలో బురుగువాడ సెక్షన్ పరిధిలోని బురుగువాడ గ్రామంలో స్థానిక నివాసితులకు అటవీ సంరక్షణపై గురువారం అవగాహన సదస్సు నిర్వహించారు. వి.ఆర్.పురం ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ రామకృష్ణ అధ్యక్షతన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎఫ్ ఆర్ ఓ రామకృష్ణ మాట్లాడుతూ, అడవుల సంరక్షణ కేవలం ప్రభుత్వ బాధ్యత మాత్రమే కాదని, ప్రతి పౌరుడి బాధ్యత అని పేర్కొన్నారు. వన్యప్రాణుల రక్షణ, పర్యావరణ సమతుల్యత మరియు మానవ-వన్యప్రాణి సంఘర్షణ నివారణపై గ్రామస్థులకు అవగాహన కల్పించారు. అడవులను కాపాడుకోవడం ద్వారానే మనకు కావాల్సిన స్వచ్ఛమైన గాలి, నీరు లభిస్తాయని ఆయన వివరించారు.గ్రామస్తులందరూ ప్లాస్టిక్ రహిత గ్రామాన్ని సాధించాలని మరియు అటవీ సంరక్షణలో తమ వంతు సహకారం అందించాలని అధికారులు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో వి.ఆర్.పురం డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ ధర్మయ్య , జీడిగుప్ప డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ శ్రీనివాసరెడ్డి, బురుగువాడ ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ ఎం. రాధ, జీ టీవీ డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ పి. నాగమణి, అటవీ శాఖ రేంజ్ సిబ్బంది మరియు బురుగువాడ గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## అమరావతికి మద్దతిస్తున్నామనడం హాస్యాస్పదం

**ఎమ్మెల్యే కాల్వ శ్రీనివాసులు**



ప్రజాభూమి ప్రతినిధి - అమరావతి

వైసీపీ నాయకుడు సజ్జల రామకృష్ణారెడ్డి అమరావతికి మద్దతు ఇస్తున్నామని చెప్పడం హాస్యాస్పదంగా ఉందని, ఇది ఆ పార్టీకి ఒక ఆత్మహత్య సదృశ్య చర్య అని కాల్వ శ్రీనివాసులు విమర్శించారు. గత ఐదేళ్లుగా అమరావతిని అడుగడుగునా అడ్డుకుని, రాజధానిని స్మశానంతో పోల్చిన వైసీపీ.. నేడు ప్రజలు కొట్టిన చెంపదెబ్బతో దారిలోకి వస్తున్నట్లు కనిపిస్తోందని ఎద్దేవా చేశారు. ప్రెస్ మీట్లో కాల్వ శ్రీనివాసులు మాట్లాడుతూ... ఇన్నాళ్లు జగన్ ఎందుకు మౌనంగా ఉన్నారు? : పార్టీలో అధ్యక్ష పదవిలో లేని సజ్జల రామకృష్ణారెడ్డి విధానపరమైన నిర్ణయాలను ఎలా ప్రకటిస్తారు? అసలు వైసీపీకి ఒక స్పష్టమైన విధానం ఉందా? అమరావతిపై నిజంగానే ఆ పార్టీకి చిత్తశుద్ధి ఉంటే, ఆ పార్టీ అధ్యక్షుడు జగన్ మోహన్ రెడ్డి గారు అసెంబ్లీకి వచ్చి తన అభిప్రాయాన్ని సూటిగా చెప్పాలి. "మేం అమరావతికి మద్దతు ఇస్తున్నాం" అని ఆయన నోటి నుండే రావాలని డిమాండ్ చేస్తున్నాం. దీన్ని బట్టి వైసీపీ నాయకులు అమరావతి ద్రోహులు వైసీపీ నాయకులే! అమరావతి నిర్మాణాన్ని ఆపడానికి, రైతుల పోరాటాన్ని అణచివేయడానికి అన్ని రకాల దుష్ట ప్రయత్నాలు చేసింది వైసీపీ నేతలే. అమరావతి రైతులు, అక్కాచెల్లెమ్మలు పడ్డ కష్టాలను, వారిపై చేసిన దాడులను రాష్ట్ర ప్రజలెవరూ మర్చిపోలేదు. ఇప్పుడు మాట మార్చి చిలక పలుకులు పలికితే నమ్మడానికి ప్రజలు సిద్ధంగా లేరు. శరవేగంగా అమరావతి నిర్మాణం జరుగుతోంది. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారి సమర్థ నాయకత్వంలో, ప్రధాని నరేంద్ర మోదీ గారి ఆశీస్సులతో మరియు పవన్ కల్యాణ్ గారి సహకారంతో అమరావతి పనులు నేడు శరవేగంగా జరుగుతున్నాయి. వైసీపీ నాయకులు కుళ్లుకునేలా, ఈర్ష్య పడేలా ఒక అద్భుతమైన రాజధాని ఆంధ్రప్రదేశ్లో రూపుదిద్దుకుంటోంది. రాజకీయంగా వైసీపీ భూస్థాపితం కాక తప్పదు. అమరావతిని నాశనం చేయాలని చూసిన వైసీపీని ఇప్పటికే ప్రజలు రాజకీయంగా దెబ్బకొట్టారు. సజ్జల గారు ఎన్ని వంకర మాటలు మాట్లాడినా, రాబోయే రోజుల్లో ఆ పార్టీకి రాజకీయ సమాధి కట్టడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారు. వచ్చే ఎన్నికల్లో ఇప్పుడున్న సీట్లు కూడా గెలవలేరని హెచ్చరిస్తున్నాం. అమరావతికి జరిగిన అన్యాయానికి వైసీపీ నాయకులు ప్రాయశ్చిత్తం చేసుకోవాలంటే.. ముందుగా తమ తప్పులను ఒప్పుకుని, రాజధాని నిర్మాణానికి బేషరతుగా మద్దతు ప్రకటించాలని కాల్వ శ్రీనివాసులు స్పష్టం చేశారు.

# ప్రజాభూమి

అనంతపురం,శ్రీసత్యసాయి జిల్లా 6

శుక్రవారం 27 మార్చి 2025


## గ్రేటర్ నోయిడా శారద విశ్వవిద్యాలయంలో ఉగాది సంబరాలలో పాల్గొన్న: ఎంపీ అంబిక



ప్రజా భూమి, ప్రతినిధి అనంతపురం

గ్రేటర్ నోయిడాలోని శారదా విశ్వవిద్యాలయంలో తెలుగు కమ్యూనిటీ విద్యార్థుల ఆధ్వర్యంలో నిర్వహించిన "తరంగణి 2026 -- ఉగాది సంబరాలు" కార్యక్రమంలో బుధవారం అనంతపురం పార్లమెంట్ సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ ముఖ్య అతిథిగా పాల్గొనీ మాట్లాడుతూ ఎంతో ఆనందంగా అనిపించిందన్నారు. తెలుగు సంప్రదాయాలు, సంస్కృతిని దూర



ప్రాంతాల్లో కూడా ఇంత అందంగా నిలబెట్టుకుంటూ ఉత్సాహంగా జరుపుకుంటున్న విద్యార్థులను చూసి చాలా సంతోషంగా ఉందన్నారు. నోయిడాలో ఉగాది సంబరాలు (2026 మార్చి 19, శ్రీ పరాభవ నామ సంవత్సరం) తెలుగు సాంప్రదాయాల ప్రకారం ఘనంగా జరుగుతాయి. ఢిల్లీ ఎన్సి ఆర్ తెలుగు సంఘాల ఆధ్వర్యంలో ఉగాది పచ్చడి పంపిణీ, పంచాంగ శ్రవణం, సాంస్కృతిక కార్యక్రమాలు, ప్రత్యేక వంటకాలతో పండుగ వాతావరణం నోయిడా ఉగాది వేడుకల విశేషాలు, ఉగాది పచ్చడి 6రుచుల (తీపి, పులుపు, ఉప్పగా, చేదు, ఘాటు, వగరు) మిశ్రమంతో కూడిన పచ్చడిని సాంప్రదాయకంగా తయారు చేస్తారు. పంచాంగ శ్రవణం పండితులచే వచ్చే ఏడాది ఫలాలను వినడం, సాంస్కృతిక కార్యక్రమాలు, తెలుగు వారి సాంస్కృతిక ప్రదర్శనలు, భరతనాట్యం,జానపద నృత్యాలు, ఆధ్యాత్మికత చైత్ర మాసం శుక్లపక్ష పాడ్యమి రోజు సృష్టి ఆరంభమైందని భావిస్తూ, బ్రహ్మ దేవుని ఆరాధనతో రోజును ప్రారంభిసారు. కార్యక్రమంలో విశ్వవిద్యాలయ అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రజా ఉద్యమాలతోనే ఆర్డీటీ ఎఫ్.సి.ఆర్.ఏ. సాధ్యం

### -ఎం.ఎస్.ఎఫ్.జిల్లా అధ్యక్షులు రవికుమార్



ప్రజాభూమి, హిందూపురం టౌన్

పేద ప్రజల సంక్షేమ,అభివృద్ధి కోసం కృషి చేస్తున్న ఆర్డీటీకి ఎఫ్.సి.ఆర్.ఏ రెన్యూవల్ చేయడం సంతోషకరమని ఎం.ఎస్.ఎఫ్. జిల్లా అధ్యక్షులు రవికుమార్ పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం ఆర్డీటీకి విదేశీ నిధులు వచ్చే విధంగా ఎఫ్.సి.ఆర్.ఏ రెన్యువల్ చేస్తూ నిర్ణయం తీసుకోవడం పట్ల స్థానిక అంబేద్కర్ కూడలిలో హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆర్.డి.టి. వ్యవస్థాపకులు విన్సెంట్ ఫెర్రర్ ఆశయాలు కొనసాగిద్దాం అంటూ నినాదాలు చేశారు. అనంతరం ఎం.ఎస్.ఎఫ్. జిల్లా అధ్యక్షులు రవికుమార్ మాట్లాడుతూ, కుల,మతాలకు అతీతంగా అనేక సేవలందిస్తున్న ఆర్డీటీపై ఆంక్షలు విధిస్తూ విదేశీ నిధులు రాకుండా ఆపడంతో పేద ప్రజలలో ఆవేదన గందరగోళం ఏర్పడిందన్నారు. ఆర్డీటీ ఉమ్మడి జిల్లాను వదిలిపోతే పేదల బతుకుల్లో చీకట్లు ఏర్పడి పేదరికం పెరిగిపోతుందన్నారు. దాదాపుగా ఆర్డీటీ శ్రీలంక, నేపాల్ పోతోందన్న విషయాన్ని జీర్ణించుకోలేక ఆర్డీటీ కోసం పెద్ద ఎత్తున ఉద్యమాలు చేశామని తెలిపారు. అదే విధంగా ఆర్.డి.టి సేవలు గుర్తించి ఎఫ్.సి.ఆర్.ఏ అందించిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు ఉమ్మడి జిల్లాల ప్రజలు రుణపడి ఉంటారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు బీఎస్పీ శ్రీరాములు, ఎంఐఎం మున్నా, తౌసీఫ్, ఏఐబిఎస్పీ హరి,దళిత నాయకులు మధు, గణపతిపల్లి హనుమంతు, మోహన్, తిమోతి, ఊటుకూరు మూర్తి, లోకేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఉపకారాగారాన్ని తనిఖీ చేసిన న్యాయమూర్తి



ప్రజాభూమి, హిందూపురం టౌన్

పట్టణంలోని ఉపకారాగారాన్ని స్థానిక సీనియర్ సివిల్ జడ్జి డి. వెంకటేశ్వర్లు నాయక్ ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రిమాండ్ ఖైదీలతో వివరాలను అడిగి తెలుసుకున్నారు. న్యాయవాదులు లేనిపక్షంలో లిఖిత పూర్వకంగా తెలియజేస్తే ఉచిత న్యాయ సహాయం అందజేస్తామన్నారు. జైలు నుండి బయటకు వెళ్లిన తర్వాత మంచి ప్రవర్తనతో మెలగాలన్నారు. జైలులో ఉన్న ఖైదీల సంక్షేమం కోసం ఎన్నో హక్కులను సైతం కల్పించినట్లు తెలిపారు. ఆ హక్కులను దుర్వినియోగం చేయకూడదన్నారు. సమస్యలను నేరుగా చెప్పుకోలేని పరిస్థితులు ఉంటే లిఖితపూర్వకంగా ఉపకారాగారంలో ఏర్పాటుచేసిన ఫిర్యాదుల పెట్టెలో వేయవచ్చన్నారు. అనంతరం రికార్డులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఏపీపి గోపాలకృష్ణ, న్యాయవాదులు నవేరా, మంచాల ఆంజనేయులు, ఆశ, లోక అదాలత్ సిబ్బంది హేమావతి, రాజా తదితరులు పాల్గొన్నారు.

## గ్యాస్ కు ప్రత్యామ్నాయమే ఇండక్షన్ స్టౌవ్ ప్రోత్సాహం

### –భవిష్యత్ సంక్షోభాల నివారణకు ముందస్తు చర్యలు

ప్రజాభూమి, హిందూపురం టౌన్

ప్రస్తుత యుద్ధ వాతావరణం ప్రభావంతో ఏర్పడుతున్న గ్యాస్ కొరతను అధిగమించేందుకు ప్రత్యామ్నాయ మార్గాలపై ప్రభుత్వం దృష్టి సారించింది. ఈ నేపథ్యంలో ఇండక్షన్ స్టౌవ్ వినియోగాన్ని ప్రోత్సహిస్తున్నట్లు తహసీల్దార్ వెంకటేష్ పేర్కొన్నారు. గురువారం పట్టణంలోని ఎమ్మెల్యే బాలకృష్ణ నివాసం వద్ద ఇండక్షన్ స్టౌవ్ మేళా నిర్వహించి, వాటి వినియోగంపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్, ఎమ్మెల్యే వ్యక్తి గత కార్యదర్శులు వీరయ్య, బాలాజీ, మాజీ మున్సిపల్ చైర్మన్ డిఈ. రమేష్ కుమార్ మాట్లాడారు. ప్రస్తుతం గ్యాస్ కొరత కారణంగా ప్రజలకు ఇబ్బందిగా మారుతున్న నేప



థ్యంలో విద్యుత్ ఆధారిత ఇండక్షన్ స్టౌవ్ లను వినియోగంలోకి తీసుకురావడం అత్యవసరమని పేర్కొన్నారు. గతంలో వంట చెరుకుతో అవసరాలు తీర్చుకునే ప్రజలు, అనంతరం గ్యాస్ వినియోగానికి అలవాటు పడ్డారని, ఇప్పుడు భవిష్యత్తులో తలెత్తే గ్యాస్ సంక్షోభాన్ని ఎదుర్కొనేందుకు ప్రత్యామ్నాయంగా ఇండక్ష న్ స్టౌవ్ లను అలవాటు చేసుకోవాలని సూచించారు. అదే విధంగా ఇండక్షన్ స్టౌవ్ వినియోగ విధానం, ప్రయోజనాలపై ప్రజలకు వివరించారు. ఇండక్షన్ స్టౌవ్ ఒక్కటి ధర రూ.2200 ఉండగా, హిందూపురంలోని గ్యాస్ ఏజెన్సీల నిర్వాహకులు ముందుకొచ్చి 10 మంది లబ్దిదారులకు వాటిని ఉచితంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటి తహసీల్దార్ మైనుద్దీన్, సి.ఎస్.డి.టి. హారతి, మాజీ కౌన్సిలర్ సతీష్ కుమార్, డీలర్ల సంఘం నాయకులు బాబు రెడ్డి, గోపాల్ రెడ్డి, గ్యాస్ ఏజెన్సీ నిర్వాహకులు, తదితరులు పాల్గొన్నారు.

# నగరంలో పారిశుద్ధ్య చర్యలపై ఆకస్మిక తనిఖీలు

- కమిషనర్ తో కలసి వాడల్లో పర్యటన, అన్నా క్యాంటీన్ లో ఎమ్మెల్యే అల్పాహారం
- బదిలీ వర్కర్ల విషయంలో ఎమ్మెల్యే దగ్గుపాటి ఆగ్రహం
- క్షేత్రస్థాయిలో అధికారుల పర్యవేక్షణ మరింత అవసరమన్న దగ్గుపాటి

ప్రజా భూమి, ప్రతినిధి అనంతపురం





అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ గురువారం తెల్లవారుజామున నగరంలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఒక సాధారణ వ్యక్తి లాగా కమిషనర్ జశ్వంత్ రావుతో కలిసి బైక్ పై నగర వీధుల్లో తిరిగారు. పవర్ ఆఫీస్ వద్ద ఉన్న 6వ సర్కిల్ మస్టర్ పాయింట్ ను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. అక్కడ పారిశుద్ధ్య కార్మికులు ఎంతమంది ఉన్నారు.. ఇందులో రెగ్యులర్ ఉద్యోగులు, కాంట్రాక్టు ఉద్యోగులు ఎంతమంది ఉన్నారన్నది ఆరా తీశారు. కొంతమంది రెగ్యులర్ ఉద్యోగుల స్థానంలో బదిలీ వర్కర్లు ఉండటంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. గత కొన్ని రోజులుగా రెగ్యులర్ ఉద్యోగులు పనిచేయకుండా బదిలీ వర్కర్లతో నడిపిస్తుండటం ఏంటని ప్రశ్నించారు. అనారోగ్య పరిస్థితులు లేదా అత్యవసర పరిస్థితుల్లో మాత్రమే బదిలీ వర్కర్లకు అనుమతి ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. అనంతరం ఓల్డ్ టౌన్ ప్రాంతంలో పలు కాలనీల్లో బైక్ పై తిరుగుతూ పారిశుద్ధ్య సమస్యలు నేరుగా తెలుసుకున్నారు. కొంతమంది చెత్తను ఎక్కడపడితే అక్కడ వేయటంపై అసంతృప్తి వ్యక్తం చేశారు. దీనిపై ప్రజలకు అవగాహన కల్పించాలని మున్సిపల్ అధికారులకు ఎమ్మెల్యే సూచించారు. ప్రజలు సహకరించకపోతే నగరంలో పారిశుద్ధ్యం మెరుగు పడదని అన్నారు. చెత్తను చెత్త బండ్లు వచ్చినప్పుడు మాత్రమే ఇవ్వాలని, ప్రజలు ఎక్కడపడితే అక్కడ వేస్తే పారిశుద్ధ్యం ఎలా మెరుగుపడుతుందని ఆయన ప్రశ్నించారు. అనంతరం ఆయన ఓల్డ్ టౌన్ లోని అన్నా క్యాంటీన్ తనిఖీ చేశారు. అక్కడ భోజనం నాణ్యతను తెలుసుకునేందుకు అల్పాహారం తిన్నారు. ఇవాళ్టి మెనూలో ఇడ్లీ, పూరి బాగుందని ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత ఐదేళ్లలో నగరాన్ని పట్టించుకున్న దాఖలాలు లేవన్నారు. పారిశుద్ధ్య సమస్యపై శానిటరీ ఇన్స్పెక్టర్లు, ఎంహెచ్ఓ క్షేత్రస్థాయిలో కచ్చితంగా పరిశీలించాలన్నారు. తాను కూడా ఇలా ఉదయం, సాయంత్రం వేళల్లో కచ్చితంగా ఎక్కడో ఒకచోట ఆకస్మిక తనిఖీలు చేస్తుంటానని చెప్పారు. కూటమి ప్రభుత్వం వచ్చాక అన్నా క్యాంటీన్లను మళ్లీ ప్రారంభించామన్నారు. గతంలో కార్మికులు, పేద వర్గాల వారు బయట భోజనం చేసేందుకు సంపాదించిన దాంట్లో ఎక్కువగా ఖర్చు చేయాల్సిన పరిస్థితి ఉండేదన్నారు. కానీ ఇప్పుడు కేవలం 15రూపాయలతోనే మూడు పూటలా భోజనం తింటూ వారు బయట పనులు చేసుకుంటున్నారన్నారు. నగరంలో మరిన్ని క్యాంటీన్లను ఏర్పాటు చేస్తామని ఎమ్మెల్యే తెలిపారు. మరోవైపు కమిషనర్ జశ్వంత్ రావు మాట్లాడుతూ ప్రజలు ప్లాస్టిక్ వినియోగం వల్ల పారిశుద్ధ్య సమస్య వస్తోందన్నారు. ప్లాస్టిక్ విక్రయాలపై కచ్చితంగా చర్యలు తీసుకుంటామన్నారు. ప్రజలు కూడా ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించాలని సూచించారు. రెగ్యులర్ ఉద్యోగుల స్థానంలో వారే విధులు నిర్వహించాలని.. బదిలీ వర్కర్లతో నడిపిస్తే చర్యలు తీసు కుంటామన్నారు. ఉదయం సాయంత్రం వేళల్లో ఎనిమిది గంటలు విధుల్లో ఉండాలని వేసవికాలంలో ఎండ దృష్ట్యా పనివేళల్లో కూడా మార్పులు చేసినట్లు ఆయన తెలిపారు.

## "పాఠశాల విద్యలో ప్రయోగాలు వద్దు" -ఏటా హేతుబద్ధీకరణ ఆపండి : ఎస్ టి యు



ప్రజాభూమి ఎన్ పి కుంట

ఉపాధ్యాయ పోస్టుల రద్దే లక్ష్యంగా ప్రభుత్వం ప్రతి సంవత్సరం రేషనలైజేషన్ ప్రక్రియకు పూనుకోవడాన్ని సంఘ పక్షాన తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని ఎస్టియు జిల్లా అధ్యక్షులు గజ్జల హరిప్రసాద్ రెడ్డి తెలిపారు. స్థానిక ఉన్నత పాఠశాల నందు ఉపాధ్యాయ సమావేశం సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పటికే పాఠశాలల విలీన ప్రక్రియ వలన ప్రతి మండలంలో పదుల సంఖ్యలో ఏకోపాధ్యాయ పాఠశాలలు దర్శనమిస్తూ విద్యా ప్రమాణాలు కుంటుపడుతున్నాయని తెలిపారు. గత సంవత్సరం రేషనలైజేషన్ సందర్భంగా వందల సంఖ్యలో ఉపాధ్యాయ పోస్టులు రద్దయ్యాయని, సంవత్సరం తిరగకనే మరోమారు రేషనలైజేషన్ కు ప్రభుత్వం సిద్ధమవడంతో పాఠశాలల మనుగడ ప్రశ్నార్థకంగా మారుతుందని తెలిపారు. ఉన్నత పాఠశాలల్లో చాలా సబ్జెక్ట్ టీచర్ల పోస్టులు రద్దు కాబడే ప్రమాదం ఉందని తెలిపారు. మరోవైపు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆదర్శ ప్రాథమిక పాఠశాలల మనుగడ ప్రశ్నార్థకంగా మారుతుందని తెలిపారు. ఏటా రేషన్లైజేషన్ వలన వందల సంఖ్యలో ఉపాధ్యాయ పోస్టులు రద్దు కావడంతో గ్రామీణ ప్రాంతాలలో పాఠశాలలు ఏకోపాధ్యాయ పాఠశాలలగా మారి సామర్ధ్యాదార బోధనకు తీవ్ర ఆటంకం కలుగుతుందని తెలిపారు. ఏటా హేతుబద్ధీకరణ వలన ఉపాధ్యాయులకు అభద్రతాభావం ఏర్పడే ప్రమాదం ఉందని తెలిపారు. ఉపాధ్యాయ విద్యార్థుల నిష్పత్తి ఉన్నత పాఠశాలల్లో 1:40, ప్రాథమిక పాఠశాలల్లో 1:16, ఆదర్శ ప్రాథమిక పాఠశాలల్లో పిల్లల సంఖ్యతో నిమిత్తం లేకుండా ప్రతి తరగతికి ఒక ఉపాధ్యాయుడు ఉండాలని డిమాండ్ చేశారు. ప్రతి ఉన్నత పాఠశాలకు పిల్లల సంఖ్యతో నిమిత్తం లేకుండా ప్రధానోపాధ్యాయుడి పోస్టు, పీఈటీ పోస్టును కేటాయించాలని డిమాండ్ చేశారు. ఏకో ఉపాధ్యాయ పాఠశాలలకు అకాడమిక్ ఇన్స్ట్రక్టర్లను నియమించాలని డిమాండ్ చేశారు. పాఠశాలల్లో పిల్లలను పెంచుకునేందుకు ఉపాధ్యాయులకు వెసులుబాటు ఇచ్చి ఈ సంవత్సరం హేతుబద్ధీకరణ ప్రక్రియను ఆపి ఉపాధ్యాయుల బదిలీలు, ప్రమోషన్లు మాత్రమే నిర్వహించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సందీప్, గోవర్ధన్ రెడ్డి, రమణయ్య, పూర్ణానంద రెడ్డి, శంకర్ రెడ్డి, వెంకట్రామిరెడ్డి, రామ్మోహన్, హబీబుల్లా, లాలు సాబ్ తదితరులు పాల్గొన్నారు.

## నిషేధిత జాబితాలో ఉన్న 22ఏ, డాటెడ్ ల్యాండ్స్ సమస్యల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి

- : కలెక్టరేట్ లోని రెవెన్యూ భవనంలో 22ఏ, డాటెడ్ ల్యాండ్స్ సమస్యల పరిష్కారంపై ప్రత్యేక సమావేశం

- : సమావేశంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్, జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్, డిఆర్ఓ ఏ.మలోల, అసిస్టెంట్ కలెక్టర్ సచిన్ రహర్, ఆర్డీఓలు, తహసీల్దార్లు..






ప్రజాభూమి, ప్రతినిధి అనంతపురం

నిషేధిత జాబితాలో ఉన్న 22ఏ, డాటెడ్ ల్యాండ్స్ సమస్యల పరిష్కారంపై జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్, జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్, డిఆర్ఓ ఏ.మలోల ప్రత్యేక దృష్టి పెట్టారు. ఈ నేపథ్యంలో గురువారం ఉదయం నుంచి రాత్రి వరకు అనంతపురం కలెక్టరేట్ లోని రెవెన్యూ భవనంలో నిషేధిత జాబితాలో ఉన్న 22ఏ, డాటెడ్ ల్యాండ్స్ సమస్యల పరిష్కారం కోసం ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఇందులో జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్, జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్, డిఆర్ఓ ఏ.మలోల, అసిస్టెంట్ కలెక్టర్ సచిన్ రహర్, ఆర్డీఓలు, తహసీల్దార్లు, డిప్యూటీ తహసీల్దార్లు, ఆర్ఐలు, విఆర్ఓలు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిషేధిత జాబితాలో ఉన్న డాటెడ్ ల్యాండ్స్ ని, 22ఏ భూములను తొలగించేందుకు, "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" (పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రసెల్ సిస్టం, పిజిఆర్ఎస్), రెవెన్యూ క్లినిక్ కార్యక్రమంలో వస్తున్న అర్జీలను పరిష్కరించేందుకు అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నారు. అందులో భాగంగా ఈరోజు ప్రత్యేక సమావేశం నిర్వహించారు. వేగవంతంగా డాటెడ్ ల్యాండ్స్ ని, 22ఏ భూములను పరిష్కరించేందుకు జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్, డిఆర్ఓ కృషి చేస్తున్నారు. ఈ సందర్భంగా జిల్లా వ్యాప్తంగా అన్ని మండలాల పరిధిలో వందలాది డాటెడ్ ల్యాండ్స్ క్లెయిమ్స్ ని, 22ఏ కేసులను పరిశీలించి, విచారించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆర్డీఓలు కేశవనాయుడు, వసంతబాబు, శ్రీనివాస్, కలెక్టరేట్ ఈ సెక్షన్ సూపరింటెండెంట్ రియాజుద్దీన్, ఆయా మండలాల తహసీల్దార్లు, తదితరులు పాల్గొన్నారు.

## హిందూపురంలో నైట్ విజన్ డ్రోన్లతో పోలీసుల కఠిన నిఘా

### -అసాంఘిక కార్యకలాపాలపై అధునిక సాంకేతిక పర్యవేక్షణ



ప్రజాభూమి, హిందూపురం టౌన్

హిందూపురం పట్టణంలో అసాంఘిక కార్యకలాపాలు అరికట్టడంపై పోలీసులు కట్టుదిట్టమైన చర్యలు చేపట్టారు. జిల్లా ఎస్పీ ఎస్. సతీష్ కుమార్ అదేశాల మేరకు, డీఎస్పీ కేవీ మహేష్ నేతృత్వంలో ప్రత్యేక నిఘా కొనసాగుతోంది. బుధవారం రాత్రి పోలీసులు నైట్ విజన్ డ్రోన్ కెమెరాలను వినియోగించి పట్టణంలోని పలు కీలక ప్రాంతాల్లో విస్తృతంగా పర్యవేక్షణ చేపట్టారు. వన్ టౌన్ సర్కిల్ పరిధిలో ముక్కిడి పేట, ఎన్టీఆర్ సర్కిల్, గాంధీ సర్కిల్, ఎం.ఎఫ్ సర్కిల్, ఆర్టీసీ బస్టాండ్, పరిగి బస్టాండ్, పరిగి రోడ్డు, మేళాపురం సర్కిల్, రిలయన్స్ సర్కిల్, బీఎస్టీ సర్కిల్ ప్రాంతాల్లో వన్ టౌన్ సీఐ రాజగోపాల్ నాయుడు తన సిబ్బందితో కలిసి నిఘా నిర్వహించారు. ఈ సందర్భంగా డ్రోన్ కెమెరాల ద్వారా అనుమానాస్పద వ్యక్తుల సంచారం, ఓపెన్ డ్రింకింగ్, అక్రమ కార్యకలాపాలను గుర్తించేందుకు ప్రత్యేక దృష్టి సారించారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగిస్తూ ప్రాంతాల భౌగోళిక పరిస్థితులు, మార్గాలు, అనుమానాస్పద కదలికలను రికార్డు చేశారు. పోలీసుల సమాచారం మేరకు, ఇటువంటి నైట్ విజన్ డ్రోన్ పర్యవేక్షణలను తరచుగా నిర్వహించడం ద్వారా నేరాలను ముందుగానే గుర్తించి అరికట్టడం సాధ్యమవుతుందని తెలిపారు. ప్రజలు కూడా తమ పరిసరాల్లో అనుమానాస్పద వ్యక్తులు లేదా కార్యకలాపాలు గమనించిన వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని సిఐ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## వడ్డెర్ల జీవితాల్లో వెలుగులు నింపిన కూటమి ప్రభుత్వం

### -సిఎంను కలిసి కృతజ్ఞతలు తెలిపిన నాయకులు



ప్రజాభూమి, హిందూపురం టౌన్

రాష్ట్రంలో వడ్డెర సామాజికవర్గ అభ్యున్నతికి కూటమి ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. వడ్డెర సొసైటీలకు మైనింగ్ లీజు లను కేటాయించేందుకు రాష్ట్ర క్యాబినెట్ అమోదం తెలపడంపై వడ్డెర సంఘం నాయకులు హర్షం వ్యక్తం చేశారు. గురువారం నాయకులు ముఖ్యమంత్రిని కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా టిడిపి మాజీ జిల్లా అధ్యక్షులు వడ్డే అంజినప్ప మాట్లాడుతూ, యువనేత నారా లోకేష్ తీసుకున్న ఈ నిర్ణయం వడ్డేర్ల జీవితాల్లో వెలుగులు నింపిందని తెలిపారు. పాదయాత్రలో ఇచ్చిన హామీని నిలబెట్టుకుని మాట తప్పని నాయకుడిగా లోకేష్ నిలిచారని అయన కొనియాడారు. వడ్డెర సొసైటీలకు మైనింగ్ లీజులు కేటాయించడం ద్వారా ఆ వర్గం ఆర్థికంగా బలపడటంతో పాటు సామాజికంగా ఎదగడానికి మార్గం సుగమమవుతుందని పేర్కొన్నారు. ఈ నిర్ణయం వడ్డేర్ల చిరకాల వాంఛ నెరవేర్చిన చారిత్రాత్మక ఘట్టమని అభివర్ణించారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు పాల్గొన్నారు.

## దాహార్తి తీర్చడం అభినందనీయం

### -సిఐలు రాజగోపాల్ నాయుడు, అంజినేయులు



ప్రజాభూమి, హిందూపురం టౌన్

వేసవి కాలంలో ప్రజల దాహార్తి తీర్చేందుకు సద్గురు యోగి నారాయణ సేవా సమితి ఆధ్వర్యంలో చలివేంద్రాలు ఏర్పాటు చేయడం అభినందనీయమని వన్ టౌన్ సిఐ రాజగోపాల్ నాయుడు, అప్ గ్రేడ్ స్టేషన్ సిఐ అంజినేయులు పేర్కొన్నారు. పట్టణంలోని అప్ గ్రేడ్ స్టేషన్, వన్ టౌన్ పోలీసుస్టేషన్ ఆవరణలో ఏర్పాటు చేసిన చలి వేంద్రాన్ని సీఐలు గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా సిఐలు మాట్లాడుతూ, గత 14 సంవత్సరాలుగా పట్టణంలో వివిధ పనుల నిమిత్తం వచ్చే ప్రజల దాహార్తి తీర్చేందుకు స్వచ్ఛమైన శుద్ధ నీటిని అందించేందుకు యోగి నారాయణ సేవా సమితి కృషి చేయడం ఎంతో అభినందనీయమన్నారు. మధ్యాహ్నవేళలో ప్రజల ఆకలిని తీర్చేందుకు ఉచిత భోజన సౌకర్యాన్ని కల్పించడంతో పాటు ఇలా దాహార్తి తీర్చేందుకు చలివేంద్రాలను ఏర్పాటు చేయడం పట్ల నిర్వాహకులను అభినందించారు. సమితి అధ్యక్షులు డాక్టర్ రవి శంకర్ మాట్లాడుతూ, ఇప్పటికే పట్టణంలో 2 చలివేంద్రాలు ప్రారంభించామని, మరో 16 ప్రాంతాల్లో ఏర్పాటు చేస్తున్నట్లు వివరించారు. ఈ కార్య క్రమంలో సమితి సభ్యులు రాజ్యలక్ష్మి, మోహన్, రామకృష్ణ, వెంకట రామప్ప, మెకానిక్ బసవరాజు తదితరులు పాల్గొన్నారు.

## నేడు కేవీఐసి ఛైర్మన్ మనోజ్ కుమార్ జిల్లాకు రాక

ప్రజా భూమి, ప్రతినిధి అనంతపురం

భారత ప్రభుత్వ సూక్ష్మ, చిన్న మరియు మధ్య తరహా పరిశ్రమల మంత్రిత్వ శాఖ, న్యూఢిల్లీకి చెందిన కేవీఐసి గౌరవ ఛైర్మన్ మనోజ్ కుమార్ నేడు జిల్లాకు రానున్నారు. గ్రామోద్యోగ్ వికాస్ యోజన కింద, విజయవాడలోని ఖాదీ అండ్ విలేజ్ ఇండస్ట్రీస్ కమిషన్ రాష్ట్ర కార్యాలయం వారు నిర్వహించిన చింతపండు ప్రాసెసింగ్/పేపర్ ప్లేట్ తయారీ/ఎలక్ట్రిక్ కుమ్మరి చక్రం/ఎలక్ట్రీషియన్, ఏసీ మరమ్మత్తు, నిర్వహణ/కుట్టు యంత్రం/నార తీయడం వంటి గ్రామ పారిశ్రామిక కార్యకలాపాలకు చెందిన మొత్తం 430 మంది సాంప్రదాయ చేతివృత్తి కళాకారులకు శిక్షణను పలువురు లబ్ధిదారులు శిక్షణ పూర్తి చేసుకున్నారు. శిక్షణ పొందిన లబ్ధిదారులందరికీ పనిముట్లు/పరికరాల పంపిణీ కార్యక్రమం అనంతపురం నగరంలోని న్యూ టౌన్‌లో ఉన్న ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో ఈనెల 27వ తేదీన ఉదయం 11:00 గంటలకు నిర్వహించడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో కేవీఐసి ఛైర్మన్ మనోజ్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరై లబ్ధిదారులకు పనిముట్ల పంపిణీ చేయనున్నారు.

# క్షేత్రస్థాయిలో బిజెపిని బలోపేతం చేయడమే లక్ష్యం

### స్థానిక సంస్థలో అన్ని పంచాయతీలో బీజేపీ పోటీ చేస్తుంది బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఉట్టి శ్రీనివాసులు, బీజేపీ రాష్ట్ర నాయకులు బుసిరెడ్డి మనోహర్ రెడ్డి



ప్రజాభూమి పోరుమామిళ్ల :

శ్రీ అవధూత కాశినాయన మండలంలో ఈనెల 28,29 తారీకులలో రెండు రోజులపాటు బిజెపి ప్రతి శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తున్నట్టు బిజెపి కడప జిల్లా ప్రధాన కార్యదర్శి ఉట్టి శ్రీనివాసులు,భారతీయ జనతా యువమోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బుసిరెడ్డి మనోహర్ రెడ్డి,బీజేపీ మండల అధ్యక్షుడు బిజీవేముల నారాయణ రెడ్డి తెలిపాడు. క్షేత్రస్థాయిలో పార్టీని బలోపేతం చేయాలని రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో అన్ని చోట్ల నుండి పోటీ చేయాలనే లక్ష్యంతో భారతీయ జనతా పార్టీ రాష్ట్ర శాఖ,జిల్లా శాఖ ఆదేశాలతో ఈ ప్రశిక్షణ కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. అందులో భాగంగా ప్రజా సమస్యలను, రైతు సమస్యలను గుర్తించి వాటి యొక్క పరిష్కారం కోసం భారతీయ జనతా పార్టీ జనత వారధి కార్యక్రమాన్ని తలపెట్టిందన్నారు. తద్వారా ప్రజా సమస్యలు వెంటనే పరిష్కారం చేయుటకు జిల్లా అధ్యక్షులు జంగిటి వెంకటసుబ్బారెడ్డి ,రాష్ట్ర అధ్యక్షులు మాధవ్ వెంటనే స్పందిస్తారన్నారు. పోటీ చేయదలచే బిజెపి కార్యకర్తలకు ఒక ప్రత్యేకమైనటువంటి శిక్షణ ద్వారా ప్రజా సమస్యలను పరిష్కారం చేసే విధంగా చర్యలు చేపట్టి వారి ద్వారా ప్రజా మద్దతును భారతీయ జనతా పార్టీ లభించే విధంగా కృషి చేస్తున్నామన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో వార్డు స్థాయి నుండి,పంచాయతీ సర్పంచ్, ఎంపీటీసీ,జడ్పిటిసి, మునిసిపల్ కౌన్సిలర్, కార్పొరేటర్ మొదలగు అన్ని స్థాయిలలో పోటీ చేయుటకు భారతీయ జనతా పార్టీ సిద్ధమవుతుందన్నారు. కాశినాయన మండలంలో ప్రతి శిక్షణ కార్యక్రమం బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బుసిరెడ్డి మనోహర్ రెడ్డి, కాశి నాయన మండల అధ్యక్షులు బిజి వేముల నారాయణ రెడ్డి, మండల ఉపాధ్యక్షులు భాస్కర్ రెడ్డి, ఓబీసీ మోర్చా మండల అధ్యక్షుడు మునీంద్ర యాదవ్, పోలేరు ల ఆధ్వర్యంలో జరుగుతుందన్నారు.

## అమరావతి రాష్ట్ర రాజధానిగా ఆమోదం తెలిపేందుకు కేంద్రం సిద్ధం

### అమరావతి రాజధానిగా జగన్ బలపరచాలి

### వైకాపా ప్రభుత్వంలో మూడు రాజధానులు అంటూ వెకిలి చేష్టలు

### టిడిపి మాజీ పట్టణ ఇంచార్జ్ మద్దూరు వెంకటరామిరెడ్డి.



ప్రజాభూమి,పులివెందుల

అమరావతి మన రాష్ట్ర రాజధానిగా ఆమోదం తెలిపేందుకు కేంద్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని తెలుగుదేశం పార్టీ మాజీ పట్టణ అధ్యక్షుడు మద్దూరు వెంకటరామిరెడ్డి అన్నారు. గురువారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ అమరావతి నే రాజధానిగా ధ్రువీకరించేందుకు రాష్ట్ర మంత్రివర్గం కేబినెట్ సమావేశం నిర్వహించి 28వ తేదీ ఏక వాక్య తీర్మానంతో కేంద్ర ప్రభుత్వాని కి పంపించేందుకు తీర్మానం చేసిందన్నారు. అంతకు ముందు తెలుగుదేశం పార్టీ ప్రభుత్వంలో చంద్రబాబు నాయుడు అమరావతినే రాజధానిగా ప్రకటించడం జరిగిందని ఆయన గుర్తు చేశారు. గత వైకాపా ప్రభుత్వంలో రాష్ట్రానికి మూడు రాజధానులు అంటూ వెకిరి చేష్టలు చేసినందుకు వైకాపా పార్టీకి మరల 2024ఎలక్షన్లలో 11 సీట్లు ప్రజలు ఇవ్వడం జరిగిందన్నారు.మాజీ ముఖ్యమం త్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రజల సమస్యలపై అసెంబ్లీలో మాట్లాడకుండా ఇంట్లో మాట్లాడితే విలువ ఉండదు అన్నారు. ఇప్పటికైనా వైయస్ జగన్మోహన్ రెడ్డి తన ఎమ్మెల్యేలతో 28వ తేదీన జరిగే అసెంబ్లీ తీర్మానంలో పాల్గొని రాష్ట్రానికి అమరావతి రాజధానిగా ఏర్పాటు చేసేందుకు బలపరచాలని ఆయన కోరారు. లేని పక్షంలో జగన్ తో పాటు వైకాపా ఎమ్మెల్యేలు చరిత్ర హీనులుగా మిగిలిపోతారన్నారు.

## శ్రీ చైతన్య హైస్కూల్ లో ఘనంగా ముందస్తు శ్రీరామ నవమి వేడుకలు

### - కరస్పాండెంట్ బి.చక్రపాణి రెడ్డి



ప్రజాభూమి, వేంపల్లె

స్థానిక శ్రీ చైతన్య హైస్కూల్ లో ముందస్తు శ్రీరామ నవమి వేడుకలు ఘనంగా నిర్వహించినట్లు పాఠశాల కరస్పాండెంట్ బి చక్రపాణి రెడ్డి తెలిపారు. గురువారం పాఠశాల ఆవరణంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు భక్తిశ్రద్ధలతో ఈ



వేడుకలను నిర్వహించారు. ముందుగా కరస్పాండెంట్ జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభించి ప్రత్యేక పూజలు చేశారు. పాఠశాల ప్రాంగణంలో శ్రీరామ నవమి ఉట్టిపడేలా అలంకరించడంతో పండగ వాతావరణం నెలకొంది. విద్యార్థులు సాంప్రదాయ దుస్తులతో పాల్గొని కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. భక్తి గీతాలు ఆలపించి శ్రీరామనవమి ప్రాముఖ్యతను ప్రతిబింబించే సాంస్కృతిక కార్యక్రమాలను ప్రదర్శించారు. శ్రీరాముడు, సీత లవకుశ వేసాధారణలో వచ్చిన చిన్నారులు అందరిని ఆకట్టుకున్నారు. అనంతరం కరస్పాండెంట్ బి. చక్రపాణి రెడ్డి మాట్లాడుతూ శ్రీరాముడు ధర్మానికి ప్రతీక, ఆయన చూపిన మార్గంలో నడుస్తూ సత్యం నీతి విధేయతలను జీవితంలో ఆచరించాలని విద్యార్థులకు సందేశం ఇచ్చారు. శ్రీరామనవమి పర్వదినం యొక్క ఆధ్యాత్మిక, సాంస్కృతిక ప్రాధాన్యతను వివరించి సత్యం, నియమం భక్తి వంటి విలువలను జీవితంలో ఆచరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల మేనేజింగ్ డైరెక్టర్లు చేతన్ రెడ్డి, చైతన్య రెడ్డి, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

## జిల్లా ఖజానా ఆదాయం పెంపే లక్ష్యం!.. అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలి!!..

### జీఎస్టీ వసూళ్లపై ప్రత్యేక దృష్టి - జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్




ప్రజాభూమి బ్యూరో మదనపల్లి

జిల్లా ఖజానాకు ఆదాయం పెంపు కోసం అన్ని ఆదాయార్జన శాఖలు సమన్వయంతో పని చేసి లక్ష్యాలను అధిగమించాలని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ అధికారులను ఆదేశించారు. గురువారం మదనపల్లి కలెక్టరేట్‌లోని పీజీఆర్ఎస్ సమావేశ మందిరంలో ఎక్సైజ్, కమర్షియల్ టాక్స్, రవాణా, మైనింగ్, రిజిస్ట్రేషన్, అటవీ, పంచాయతీరాజ్, మున్సిపల్ శాఖలతో నిర్వహించిన సమావేశంలో కలెక్టర్ శాఖల వారీగా ఆదాయ సాధన పురోగతిని సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... జిల్లాలో పన్నుల వసూళ్లలో పారదర్శకత, సమర్థత పెంపుతో పాటు ఆదాయ వృద్ధి సాధించడం లక్ష్యంగా అధికారులు కట్టుదిట్టంగా పనిచేయాలని కలెక్టర్ పేర్కొన్నారు. మున్సిపల్, పంచాయతీరాజ్ పనుల్లో జీఎస్టీ వసూళ్లు తప్పనిసరిగా జరిగేలా చూడాలని, బిల్లులు ప్రాసెస్ చేసే సమయంలో జీఎస్టీ యాక్టివ్ స్థితిని పరిశీలించాలని ఆదేశించారు. జిల్లాలో జరిగే పనులకు ఉపయోగించే ఇంధనాన్ని రాష్ట్రంలోనే కొనుగోలు చేసేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఎక్సైజ్ శాఖపై సమీక్షిస్తూ, మద్యం దుకాణాలు, బార్లలో సీసీటీవీల పనితీరును పర్యవేక్షించి అవకతవకలు జరగకుండా చూడాలని చెప్పారు. పక్క రాష్ట్రాలైన కర్ణాటక, తమిళనాడు నుంచి అక్రమ మద్యం రవాణాను అరికట్టేందుకు గట్టి చర్యలు తీసుకోవాలని, దీనిపై ఎలాంటి ఉపేక్ష ఉండదని స్పష్టం చేశారు. మండల అభివృద్ధి అధికారులు, గ్రామపంచాయతీలకు జీఎస్టీ రిజిస్ట్రేషన్‌పై అవగాహన కల్పించి, అందరూ రిజిస్ట్రేషన్ చేసుకునేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.

**'రెవెన్యూ వింగ్'తో ప్రత్యేక మానిటరింగ్ :** కెఆర్ఆర్‌సీ డిప్యూటీ కలెక్టర్ చంద్రశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో "రెవెన్యూ వింగ్" ప్రత్యేక మానిటరింగ్ వ్యవస్థ ఏర్పాటు చేసి, రోజువారీ పురోగతిని సమీక్షించాలని సూచించారు. ప్రతి వారం బిల్లుల వివరాలను సేకరించి కమర్షియల్ టాక్స్ శాఖతో మరియు ఇతర శాఖల మధ్య సమన్వయం పెంపొందించాలని సూచించారు. మైన్స్, స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్, రవాణా, అటవీ తదితర శాఖలు తమ లావాదేవీలను క్రమబద్ధంగా నమోదు చేసి పన్నుల వసూళ్లను పెంచాలని తెలిపారు. గత ఆర్థిక సంవత్సరంతో పోల్చితే రెవెన్యూ వృద్ధి సాధించేలా ప్రణాళికలు రూపొందించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## సీతారాముల కళ్యాణం చూద్దాం రారండి

### శ్రీరామనవమికి ఏర్పాటు సర్వం సిద్ధం



ప్రజాభూమి, పులివెందుల

సీతారాముల కల్యాణోత్సవం శ్రీరామనవమి (చైత్ర శుద్ధ నవమి) రోజున అత్యంత వైభవంగా జరుగు తుంది. అందులో భాగంగా పులివెందుల పట్టణంలోని నగరగుట్ట లోఅతి పురాతనమైన ప్రసిద్ధిగాంచిన శ్రీ శ్రీ శ్రీ కోదండరామ స్వామి ఆలయంలో శుక్రవారం శ్రీరామనవమి పండుగను పురస్కరించుకొని సీతారాముల కళ్యాణ వేడుకలు అత్యంత వైభవంగానిర్వహించడం జరుగుతుంద ని, ఇప్పటికే అన్ని ఏర్పాట్లు పూర్తి అయ్యాయని ఆలయ ధర్మకర్త రామచంద్రారెడ్డి నిర్వాహకులు చెన్నారెడ్డి, చంద్రమోహన్ రెడ్డి, ప్రతాప్ రెడ్డి లు అన్నారు. ఈ సందర్భంగా వారు గురువారం మాట్లాడుతూ కోదండ రామాలయాలలో మూల విరాట్ కు అభిషేకాలు ప్రత్యేక అలంకారాలు, సాయంకాల సమయాన గ్రామోత్సవం, ఉదయం 9 గంటల నుండి స్వామివారి కళ్యాణం ఉత్సవమూ ర్తులకు పట్టు వస్త్రాలతో అలంకరించి స్వామివారి కళ్యాణం తలంబ్రాలతో ఈ వేడుక కనులారా సీతారాముల కల్యాణము తిలకించి స్వామివారి ఆశీస్సులు పొంది అన్నప్రసాద, తీర్థప్రసాదాలు స్వీకరించాలని ఆలయ నిర్వహకులు పిలుపునిచ్చారు.

## ఘనంగా ఎమ్మెల్సీ రాంగోపాల్ రెడ్డి జన్మదిన వేడుకలు

### - టిడిపి నేత డి.వి. సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో వృద్ధులకు అన్నదానం



ప్రజాభూమి, వేంపల్లె

రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి జన్మదిన వేడుకలను వేంపల్లెలో ఆయన అభిమానులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా టిడిపి నాయకులు డా. డి.వి. సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో స్థానిక రాజీవ్ నగర్ కాలనీలోని అమ్మ అనాథ వృద్ధాశ్రమంలో వృద్ధులకు అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. జన్మదిన వేడుకల సందర్భంగా ఆయన అభిమానులు రాంగోపాల్ రెడ్డి నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో సంతోషంగా ఉండాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా డా. డి.వి. సుబ్బారెడ్డి మాట్లాడుతూ ఎమ్మెల్సీ రాంగోపాల్ రెడ్డి విద్యావంతుల సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ తన వంతు కృషి చేస్తున్నారని కొనియాడారు. సమాజ సేవ పట్ల ఆయన చూపుతున్న అంకితభావం ఆదర్శప్రాయమని పేర్కొన్నారు. ప్రజల మధ్య సాన్నిహిత్యంగా మెలిగి వారి సమస్యలను తెలుసుకుని పరిష్కరించడంలో ఎమ్మెల్సీ రాంగోపాల్ రెడ్డి ముందుంటారని తెలిపారు. భవిష్యత్తులో ఆయన మరింత ఉన్నత స్థానాలను అధిరోహించాలని ఆయన అభిమానులు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు భాస్కర్ రెడ్డి, ఏమిరెడ్డి కృష్ణారెడ్డి, పోతిరెడ్డి శివ, చంద్రాయుడు తదితరులు పాల్గొన్నారు.

## బస్సు ప్రమాదంపై డాక్టర్ కోలా ప్రసాద్ దిగ్భ్రాంతి

**-బస్సుప్రమాదంలో 8 మంది సజీవదహనం కావడం బాధాకరం**

**-మృతి చెందిన వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి**

**-ఒక్కొక్కరికి 20 లక్షలు రూపాయలు ఎక్స్గ్రేసియా ఇవ్వాలి**


**-దళిత ఫెడరేషన్ ఆఫ్ ఇండియా జాతీయ అధ్యక్షుడు డాక్టర్ కోలా ప్రసాద్**



ప్రజాభూమి,పులివెందుల టౌన్

మార్కాపురం జిల్లాలో గురువారం ఘోర రోడ్డు ప్రమాదం జరగడం. ఆ ప్రమాదంలో 8 మంది మృతి చెందడంజరిగి మృతి చెందినచెందిన వారి కుటుంబాలకు ప్రభుత్వం ఎక్స్గేసియా ఒక్కొక్కరికి 20 లక్షలు ఇవ్వాలని దళిత ఫెడరేషన్ ఆఫ్ ఇండియా జాతీయ అధ్యక్షుడు డాక్టర్ కోలా ప్రసాద్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగిత్యాల నుంచి వింజమూరు వెలుతున్న ప్రవేట్ ట్రావెల్ బస్సు రాయవరం సమీపంలోని క్వారీల వద్ద టిప్పర్ ను ఢీ కొట్టడం జరిగిందన్నారు. ఢీకొట్టిన వెంటనే మంటలు చెలరేగి బస్సు, టిప్పర్ క్షణాల్లోనే పూర్తిగా దగ్ధమయ్యాయి అన్నారు. 8 మంది సజీవదహనం కావడం చాలా బాధాకరమ న్నారు. 18 మందికి గాయాలన్నట్లు గాయాలైన వారికి పది లక్షల చొప్పున ప్రభుత్వం ఎక్స్గేసియా ఇవ్వాలన్నారు.ఆ బస్సులో దాదాపు 40 మంది ఉన్నట్లు స్థానికులు తెలపడం జరిగిందన్నారు. ప్రైవేటు బస్సులు ఇప్పటికే చాలా అగ్నికి ఆహుతి కావడం జరిగిందన్నారు. మరణించిన కుటుంబాల ను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని అన్నారు.

## అంధులకు అల్పాహారం



ప్రజాభూమి,పులివెందుల

ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా పులివెందుల పట్టణంలోని శ్రీనివాస థియేటర్ సమీపంలో ఉన్న వీరనారాయణ స్వామి అంధుల ఆశ్రమంలో అంధులకు గురువారం అల్పాహారాన్ని కడప జిల్లా పార్లమెంట్ ఉపాధ్య క్షుడు తూగుట్ల రాఘవరెడ్డి ఏర్పాటు చేశారు. ఈ అల్పాహారం ప్యాకెట్లను మాజీ కడప జిల్లా కార్య దర్శి వీరభద్రారెడ్డి మైనార్టీ నాయకులు ఇనయతు ల్లా, కులాయప్ప ,రామ్మోహన్ లు అంధులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి ఇలాంటి పుట్టినరోజులు నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో మరెన్నో జరుపు కోవాలని దేవుని ప్రార్థిస్తున్నట్లు వారు తెలిపారు.

## ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డిని కలిసిన మాజీ ఎమ్మెల్యే రఘురామిరెడ్డి



ప్రజాభూమి,పులివెందుల

పులివెందుల పట్టణంలో జగన్ క్యాంప్ కార్యాల యంలో గురువారం ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రజాదర్బార్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మైదుకూరు మాజీ ఎమ్మెల్యే రఘురామి రెడ్డి ఎంపీ అవినాష్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి ఆయనతో ప్రత్యేకంగా మైదుకూరు సమస్యలపై చర్చించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 20 నెలలు అవుతున్న ఇంత ఒక పని కూడా జరగలేదని ఆయన దృష్టికి తీసుకొచ్చారు. మైదు కూరు నియోజకవర్గంలో నెలకొన్న పలు సమస్యల ను ఆయనకు వివరించారు. ఈ సందర్భంగా ఎంపీ అవినాష్ రెడ్డి మీ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని వారికి తెలిపారు.

## తాగునీటి సమస్యపై కమిషన ర్ చర్యలు



ప్రజా భూమి, కడప సిటీ :

కడప నగరపాలక సంస్థ కమి షనర్ రాకేష్ చంద్ర ఈ రోజు మార్నింగ్ విజిట్‌లోనగర పరి ధిలోని ఎన్జీవో కాలనీని సంద ర్శించారు. ఈ సందర్భంగా ఆ ప్రాంతంలో ఉన్న తాగునీటి స మస్యలపై ప్రత్యేకంగా పరిశీల న చేపట్టారు.హౌస్ విజిట్ ని ర్వహిస్తూ స్థానిక ప్రజలతో నే రుగా మాట్లాడి,వారి సమస్య లను అడిగి తెలుసుకున్నారు. తాగునీటి సరఫరా,నాణ్యత, పంపిణీపై ప్రజలు ఎదుర్కొంట న్న ఇబ్బందులను కమిషనర్ తెలుసుకుని,సంబంధిత అది కారులకు తక్షణ చర్యలు తీస కోవాలని ఆదేశాలు జారీ చేశారు.ఆ ప్రాంతంలో వాటర్ టెస్టి శీగ్ నిర్వహించి నీటి నాణ్యత ను పరిశీలించారు.ప్రజలకుసు రక్షితమైన తాగునీరు అందిం చేందుకు అవసరమైన చర్యల వేగవంతం చేయాలని అధికారులకు సూచించారు.

## ఈవీఎంల గోడౌన్లను పరిశీలిం చిన జిల్లా కలెక్టర్



ప్రజా భూమి, కడప సిటీ :

గురువారం ఉదయం స్థానిక కలెక్టరేట్ భవన సముదాయం లోని ఈవీఎం గోడౌన్లను గుర్తిం పు పొందిన అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో జిల్లా కలెక్టర్ డా.శ్రీధర్ చెరు కూరి పరిశీలించారు. ఎన్నికల కమీషన్ ఆదేశాల మేరకు త్రై మాసిక తనిఖీల్లో భాగంగా ఈ వీఎంలను భద్రపరిచి న గోడౌన్ లను తనిఖీ చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జి జిల్లా రెవెన్యూ అధికారి వెంకటపతి,హెచ్ సెక్షన్ సూపర్డెంట్ ఈ.శ్రీకాంత్ రెడ్డి,గుర్తింపు పొం దిన రాజకీయ పార్టీల ప్రతినిధులు లక్ష్మణ్ రావుబిజెపి, జ నార్దన్,జబీవుల్లా తెదేపా, గౌ స్ పీర్ కాంగ్రెస్, ఫయాజ్ అ హ్మద్ వైసిపి, డా.శ్రీనివాసులు ఆప్,విశ్వనాథ్ జేఎస్పీ తదిత రులు పాల్గొన్నారు.

## మార్కాపురం సమీపంలో జరిగిన బస్సు ప్రమాదంపై దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన మాజీ ఆప్కాస్ స్టేట్ బోర్డు మెంబర్ డాక్టర్ కళ్యాణ్



ప్రజాభూమి పోరుమామిళ్ల :

మార్కాపురం జిల్లాలో రాయవరం సమీపంలో జరిగిన బస్సు ఘోర ప్రమాదం చాలా దురదృష్టకరమని ఆప్కాస్ స్టేట్ బోర్డు మెంబర్ డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి దిగ్భ్రాంతిని వ్యక్తపరిచారు. మార్కాపురం జిల్లాలో ఘోర ప్రమాదం జరిగింది. రాయవరం సమీపంలో పలకల క్వారీల వద్ద ఓ ప్రైవేట్ ట్రావెల్స్ బస్సును టిప్పర్ ఢీకొట్టింది. దీంతో ఒక్కసారిగా చెలరేగిన మంటలతో బస్సు పూర్తిగా దగ్ధం అయింది. ఈ ఘటనలో 10 మంది సజీవదహనం చాలా బాధాకరమన్నారు. మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశముందంటున్నారు. మరణించిన ప్రతి ఒక్కరికి రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఆర్థిక సాయం అందించాలన్నారు. అలాగే గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిచారు. ఈ సంఘటన పై సమగ్ర దర్యాప్తు చేయాలన్నారు.

## మొక్కు తీర్చుకున్న వైఎస్ఆర్సీపీ నేత రాజేశ్వరి రెడ్డి

### కడప జిల్లాలో మండలాల విలీనంపై పాదయాత్ర



ప్రజాభూమి, సిద్దవటం: సిద్దవటం, ఒంటిమిట్ట మండలాలు కడప జిల్లాలోనే కొనసాగాలని కోరుకుంటూ మొక్కుకున్న వైఎస్ఆర్సీపీ మహిళా విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏకుల రాజేశ్వరి రెడ్డి గురువారం తన పాదయాత్రను పూర్తి చేశారు. భాకరాపేటలోని శ్రీ భవాని శంకర స్వామి ఆలయంలో ఇరుముడి కట్టుకుని, కడప నగరంలోని విజయదుర్గా దేవి ఆలయం వరకు ఆమె నడిచి వెళ్లారు. మండలాల విలీనం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ, ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులకు మరియు ప్రజలకు ఆమె కృతజ్ఞతలు తెలిపారు. ఈ పాదయాత్రలో వైఎస్ఆర్సీపీ నాయకులు కేవీ సుబ్బయ్య, శివయ్య నాయుడు మరియు అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

## వృద్ధాశ్రమంలో ఎమ్మెల్సీ రాంగోపాల్ రెడ్డి జన్మదిన వేడుకలు-వృద్ధాశ్రమంలో అన్నదాన కార్యక్రమం



ప్రజాభూమి, సిద్ధవటం: మండలంలోని భాకరాపేట సమీపంలో వున్న పరమాత్మ సేవా వృద్ధాశ్రమంలో ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి జన్మదిన వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. తిరుమలరెడ్డి శివారెడ్డి, హరినేష్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో తొలుత అన్నపూర్ణేశ్వర ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆశ్రమంలోని వృద్ధులకు పండ్లు, స్వీట్లు పంపిణీ చేసి మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా టీడీపీ నాయకులు మాట్లాడుతూ.. రాంగోపాల్ రెడ్డి భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు అధిష్టించాలని, ఆయన నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ వేడుకల్లో సింగల్ విండో చైర్మన్ దశరథ రామానాయుడు, మాజీ మండల అధ్యక్షుడు మోహన్ రెడ్డి, సర్పంచ్ ప్రతినిధి ప్రతాప్ నాయుడు, మురళి గౌడ్, ఎన్నారై ప్రతాప్ రెడ్డి తదితర టీడీపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## కోరం లేక మాధవరం గ్రామ పంచాయతీ సమావేశం వాయిదా



ప్రజాభూమి, సిద్ధవటం : మండల పరిధిలోని మాధవరం-1 గ్రామ సచివాలయంలో గురువారం సర్పంచ్ జానకి రామయ్య అధ్యక్షతన ఏర్పాటు చేసిన గ్రామ పంచాయతీ సాధారణ సమావేశం కోరం లేక వాయిదా పడింది. గ్రామాభివృద్ధి పనులపై చర్చించేందుకు ఈ సమావేశం నిర్వహించగా, మొత్తం 14 మంది వార్డు సభ్యులకు గానూ కేవలం 7వ వార్డు సభ్యురాలు నాగలక్ష్మి మాత్రమే హాజరయ్యారు. మెజారిటీ సభ్యులు రాకపోవడంతో నిబంధనల ప్రకారం సమావేశాన్ని వాయిదా వేస్తున్నట్లు పంచాయతీ కార్యదర్శి లక్ష్మీ నరసయ్య ప్రకటించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీలు శివయ్య, లక్ష్మిరెడ్డి మరియు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## దుమ్ము కొట్టుకుపోతున్న నాయుడుపేట రోడ్లు పట్టించుకోని మున్సిపల్ అధికారులు





ప్రజాభూమి ప్రతినిధి నాయుడుపేట టౌన్

నాయుడుపేట పట్టణంలోని పలు ప్రధాన రహదారులు దుమ్ము కొట్టుకుపోతున్నాయి. దీనితో ఆయా మార్గాల వెంట వెళ్లే పాదచారులు,పట్టణ ప్రజలు, ద్విచక్ర వాహనసోదకులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పట్టణంలోని శివారు ప్రాంతమైన గోమతి సెంటర్ నుండి గాంధీ మందిరం పార్కు వరకు ఉన్న ప్రధాన రహదారిపై భారీ వాహనాలు వెళ్లే సమయంలో విపరీతమైన దుమ్ము దూళి వ్యాపిస్తుంది.మండలంలోని మేనకూరు సెజ్ లోని పరిశ్రమలకు నిత్యం వందలాది భారీ వాహనాలు ఈ మార్గం వెంట వెళ్తున్నాయి.రోడ్డుకు ఇరువైపులా మట్టి పేరుకుపోయి ఉండడంతో భారీ వాహనాలు వెళ్లే సమయంలో విపరీతమైన దుమ్ము వ్యాపిస్తుంది.ఈ సందర్భంలో ఆ మార్గం వెంట వెళ్లే పాదచారుల కళ్ళు దుమ్ము దూళితో నిండిపోతున్నాయి.అలాగే దారి కనిపించక ద్విచక్ర వాహన సోదకులు ప్రమాదాల బారిన పడుతున్నారు.ముక్కు పిండి పనులు వసూలు చేస్తున్న మున్సిపల్ అధికారులు ప్రధాన రహదారులపై మట్టి,దుమ్ము ధూళి తొలగించకపోవడం పై పలు విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. ఈ రహదారిపై దుమ్ము వ్యాపిస్తుంది. స్థానిక ఎమ్మెల్యే నివాసానికి వెళ్లే ఈ రహదారి వెంట అనేక పాఠశాలలు, ఆసుపత్రులు ఉన్నాయి.ఆయా ప్రాంతాలకు వెళ్లే ప్రజలు ఈ రోడ్డుపై విపరీతమైన దుమ్ము వ్యాపిస్తుండడంతో తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు. ఇకనైనా మున్సిపల్ అధికారులు చొరవ చూపి ఈ మార్గం అంటే పేరుకుపోయిన మట్టి,దుమ్మును తొలగించాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు.

## తిరుపతిలో సిటీ యూనియన్ బ్యాంక్ (సి యు బి) 936వ శాఖను ప్రారంభించిన తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి





ప్రజా భూమి ప్రతినిధి తిరుపతి.

తిరుపతి నగరంలోని బైరాగిపట్టెడ ప్రధాన రహదారిలో సిటీ యూనియన్ బ్యాంక్ (సి యు బి) తన 936వ నూతన శాఖను గురువారం ఉదయం ఘనంగా ప్రారంభించింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన తుడా చైర్మన్, తిరుమల తిరుపతి దేవస్థానం ఎక్స్ అఫిషియో మెంబర్ తెదేపా తిరుపతి పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి దివాకర్ రెడ్డి నూతన శాఖను రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి మాట్లాడు తూ.. ఆధ్యాత్మిక నగరమైన తిరుపతిలో వేగంగా విస్తరిస్తున్న బైరాగిపట్టెడ వంటి



ప్రాంతాల్లో అత్యాధునిక బ్యాంకింగ్ సేవలు అందుబాటులోకి రావడం హర్షణీయమని పేర్కొన్నారు. శాఖలో ఏర్పాటు చేసిన 'సెల్ఫ్ సర్వీస్ బ్యాంకింగ్' సదుపాయం స్థానిక ప్రజలకు, వ్యాపారులకు ఎంతో సమయాన్ని ఆదా చేస్తుందని, మెరుగైన బ్యాంకింగ్ అనుభవాన్ని అందిస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బ్యాంక్ మేనేజింగ్ డైరెక్టర్ మరియు సీఈఓ డాక్టర్ ఎన్. కామకోడి, రీజినల్ డెవలప్‌మెంట్ మేనేజర్,విజయవాడ రీజియన్-2 పి. సాంబమూర్తి, బ్రాంచ్ మేనేజర్ పి. రాజేష్ కుమార్, బ్యాంక్ డైరెక్టర్లు, ఇతర ఉన్నతాధికారులు మరియు స్థానిక ప్రముఖులు పాల్గొన్నారు.

## ఏపీఎంఎఫ్ తోనే జర్నలిస్టుల సమస్యలు పరిష్కారం సాధ్యం

### - తిరుపతి జిల్లా అధ్యక్షుడు శివమూర్తి

### ఆంధ్రప్రదేశ్ మీడియా ఫెడరేషన్ బలోపేతమే లక్ష్యం

### జర్నలిస్టుల సమస్యలపై అలుపెరుగని పోరాటం

ప్రజా భూమి ప్రతినిధి తిరుపతి.

ఆంధ్రప్రదేశ్ మీడియా ఫెడరేషన్తోనే జర్నలిస్టుల సమస్యల పరిష్కారం సాధ్యమని ఆంధ్రప్రదేశ్ మీడియా ఫెడరేషన్ తిరుపతి జిల్లా అధ్యక్షుడు శివమూర్తి స్పష్టం చేశారు. గురువారం తిరుపతి నగరంలోని ఆశాజ్యోతి కార్యాలయం నందు జరిగిన ఆంధ్రప్రదేశ్ మీడియా ఫెడరేషన్ తిరుపతి జిల్లా కమిటీ సమావేశంను రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఢిల్లీ బాబు రెడ్డి .ఆదేశాలను సారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో తిరుపతి జిల్లా అధ్యక్షుడు శివమూర్తి మాట్లాడుతూ తిరుపతి జిల్లాలో మీడియా ఫెడరేషన్ అభివృద్ధికి కమిటీ సభ్యులు ఐక్యమత్యంతో కృషి చేద్దామని తెలిపారు. రాష్ట్రంలోని జర్నలిస్టుల సమస్యలు పరిష్కారానికి ఏపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఢిల్లీ బాబు రెడ్డి చేస్తున్న సేవలను కొనియాడారు. ఇటీవల కాలంలో జర్నలిస్టులపై దాడులు జరుగుతున్నాయని విచారణ వ్యక్త చేశారు. జర్నలిస్టులు ఐక్యంగా ఉంటే ఏదైనా సాధ్యమని తెలిపారు. అనంతరం ఆంధ్రప్రదేశ్ మీడియ ఫెడరేషన్ మెంబర్షిప్ తదితరాంశాలతో కూడిన సమావేశం ను కమిటీ మెంబర్ల మధ్య ఆహ్లాదకర ఆరోగ్యకర వాతావరణంలో జరిగింది. జిల్లాస్థాయి సమావేశం జరిగి ఏడాదికావస్తున్న తరుణంలో జిల్లాస్థాయి సమావేశం ఏప్రిల్ నెలలో నిర్వహించాలని జిల్లా కమిటీ సభ్యులు తీర్మానించారు. మీటింగ్ ఎక్కడ నిర్వహించాలి అనే అంశాల గురించి సభ్యుల అభిప్రాయాలు తీసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏపీ ఎంఎఫ్ జిల్లా నాయకులు పరందామారెడ్డి, మనోహర్ రెడ్డి, మునిచంద్రారెడ్డి, జయశంకర్, కళ్యాణ్, రమేష్, సాయి, బిన్ని బాలు, శ్రీకాళహస్తి బాలు, ప్రశాంత్, హిమజ తదితరులు పాల్గొన్నారు.



## ప్రాథమిక ఆరోగ్య సేవలను బలోపేతం చేయడానికి 'మీ ఇంటికి - మీ డాక్టర్ ప్రాజెక్టు'

- మొబైల్ మెడికల్ యూనిట్ వాహనాన్ని ప్రారంభించిన జిల్లా కలెక్టర్
- మారుమూల గ్రామీణ ప్రాంతాల లో నివసించే పేదలకు ఉచితంగా నాణ్యమైన వైద్య సేవలు
- మొబైల్ మెడికల్ యూనిట్ వాహనశ్ ద్వారా రోజుకు 100 మంది రోగులకు వైద్య సేవలు అందించడం




ప్రజా భూమి ప్రతినిధి తిరుపతి కలెక్టరేట్.

గ్రామీణ ఆరోగ్య సంరక్షణను బలోపేతం చేయడానికి పేదలకు ఉచితంగా నాణ్యమైన వైద్య సేవలు అందించే దిశగా మీ ఇంటికి మీ డాక్టర్ ప్రాజెక్టులో భాగంగా మొబైల్ మెడికల్ యూనిట్ వాహనాన్ని అందుబాటులోకి తీసుకురావడం జరిగిందని జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్ తెలిపారు. గురువారం తిరుపతి మెటర్నిటీ ఆసుపత్రి ప్రాంగణంలో ఇండియన్ రెడ్ క్రాస్ బ్లడ్ సెంటర్ నందు ఏర్పాటు చేసిన "మీ ఇంటికి మీ డాక్టర్ " ప్రాజెక్టులో భాగంగా మొబైల్ మెడికల్ యూనిట్ ఇండియా రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ శ్రీహరి రావు, డిఎంహెచ్వో బాలకృష్ణ నాయక్ తో ప్రారంభించిన జిల్లా కలెక్టర్...జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. గ్రామీణ సంరక్షణ బలోపేతం చేసే దిశగా.. తిరుపతి జిల్లాలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో, ఆర్ ఈ సీ రూరల్ ఎలక్ట్రిఫికేషన్ కార్పొరేషన్, (సి ఎస్ ఆర్) సహకారంతో "మీ ఇంటికి మీ డాక్టర్" అనే కార్యక్రమాన్ని ప్రారంభించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా ప్రత్యేకంగా రూపొందించిన మొబైల్ వైద్య వాహనం ను అందుబాటులోకి తీసుకువచ్చామని చెప్పారు.ఈ వాహనం ప్రధానంగా అత్యంత వెనుకబడిన వర్గాలు అయిన ఎస్సీ, ఎస్టీ నివాస ప్రాంతాలకు చేరుకొని, రోజుకు సుమారు 100 మంది రోగులకు అవుట్ పేషెంట్ (ఓ పి) సేవలు మరియు అవసరమైన మందులను అందించే విధంగా రూపకల్పన చేయబడిందన్నారు. ఈ వాహనంలో ఒక డ్రైవర్తో పాటు ఇద్దరు ఫార్మసిస్టులు, ఒక స్టాఫ్ నర్స్, ఒక వైద్యుడు అందుబాటులో ఉంటారని తెలిపారు. ప్రతిరోజూ నిర్దిష్ట షెడ్యూల్ ప్రకారం రెండు నుంచి మూడు గ్రామాలకు వెళ్లి వైద్య సేవలు అందించేందుకు ఈ బృందం పనిచేస్తుందని తెలిపారు. స్థానిక ఆశా, ఏఎన్ఎంలు సిబ్బందితో సమన్వయం చేసుకుని, రోగుల ఫాలో అప్ సేవలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. అవసరాన్ని బట్టి రోగులను ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, కమ్యూనిటీ హెల్త్ సెంటర్లు, ఏరియా హాస్పిటల్ లు లేదా ప్రభుత్వ జనరల్ ఆసుపత్రులకు రిఫర్ చేసే విధంగా ఏర్పాట్లు ఉంటాయని అన్నారు. సుమారు రూ 8.40 కోట్ల వ్యయంతో రాష్ట్రంలోని ఏడు జిల్లాల్లో మాత్రమే ఈ వాహనాలను అందుబాటులోకి తీసుకురావడం జరిగిందని, అందులో తిరుపతి జిల్లా ను ఒకటిగా ఎంపిక కావడం విశేషమని తెలిపారు. ఈ కార్యక్రమం 100% రోగనిరోధక టీకాలు కవరేజ్ తో పాటు ప్రస్తుత మరణాలు రేటు చేయి డెంగ్యూ మలేరియా వంటి అంటువ్యాధుల భారాన్ని తగ్గించే దిశగా దృష్టి సారిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమం అమలులో డాక్టర్ శ్రీహరి .కృషి ప్రశంసనీయమని పేర్కొన్నారు. తిరుపతిలో ఇటీవల గౌరవ రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ .చేతుల మీదుగా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో పూర్తి స్థాయి ఆధునిక బ్లడ్ బ్యాంక్ ను ప్రారంభించామని తెలిపారు. ఈ బ్లడ్ బ్యాంక్లో అన్ని రకాల రక్త గ్రూపులు అందుబాటులో ఉండటంతో పాటు, ప్లేట్లెట్లు, ప్లాస్మా వంటి భాగాలను వేరు చేసే ఆధునిక యంత్రాలు (కంపోనెంట్ సెపరేటర్) ఉన్నాయని అన్నారు. త్వరలో మొబైల్ బ్లడ్ బ్యాంక్‌ను కూడా ప్రారంభించి, కళాశాలలు మరియు ప్రధాన సంస్థలకు తీసుకెళ్లి రక్తదానాన్ని ప్రోత్సహిస్తూ అవసరమైన రక్తాన్ని అందుబాటులోకి తీసుకురావాలని లక్ష్యంగా పెట్టుకున్నామని తెలిపారు. తిరుపతి జిల్లాలో భక్తుల రద్దీ ఎక్కువగా ఉండటం వల్ల ప్రమాదాలు కూడా ఎక్కువగా జరుగుతున్న నేపథ్యంలో, రక్తం సమయానికి అందించడం అత్యంత కీలకమని తెలియజేశారు. ప్రజల ఆరోగ్య సేవలను మెరుగుపర్చడశీ లో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ, ఆరోగ్య శాఖ సిబ్బంది సమన్వయంతో ఎంతో చురుకుగా పనిచేస్తున్నారని, ఈ సేవలను ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడం సంతోషకరమని తెలిపారు. ఈ కార్యక్రమం అనంతరం ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ వారు ఏర్పాటు చేసిన బ్లడ్ స్టోరేజ్ సెంటర్ లోని బ్లడ్ డొనేట్ రూమ్ లను సందర్శించిన జిల్లా కలెక్టర్.ఈ కార్యక్రమం లో రెడ్ క్రాస్ సొసైటీ వైస్ చైర్మన్ మయూరి, కార్యదర్శి ప్రతీత్, సుబ్బారావు రుయా హాస్పిటల్ సూపర్డెంట్ రాధా, ఎస్ వి మెడికల్ కాలేజ్ ప్రిన్సిపల్ రవి ప్రభు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## 2026--27 జనగణన (16వ సెన్సస్ ఆపరేషన్స్) నిర్వహణకు సంబంధించి ఫీల్డ్ ట్రైనర్లకు మూడు రోజుల ప్రత్యేక శిక్షణ కార్యక్రమం

- జనగణన పూర్తిగా ఆన్‌లైన్ యాప్ ఆధారంగా (సి ఎన్ ఎన్ యాప్ యాప్) నిర్వహించబడుతుంది:
- జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్



ప్రజా భూమి ప్రతినిధి తిరుపతి కలెక్టరేట్.

జనగణన ను ఎన్నికల నిర్వహణ మాదిరిగానే సమర్థవంతంగా, క్రమబద్ధంగా అందరూ భాగస్వామ్యం అయి బాధ్యతగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్ తెలిపారు. గురువారం స్థానిక కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నందు జనగణన ద్వారా ప్రజల సంక్షేమం అనే లక్ష్యంతోజనగణన--2027లో భాగంగా హౌస్‌లిస్టింగ్ - హౌసింగ్ సెన్సస్ (హెచ్ ఎల్ ఓ) ఫీల్డ్ ట్రైనర్లకు తిరుపతి కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ లో నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో డిఆర్ఓ నరసింహులు, టి డి సి.. ప్రొభి షనరీ డిప్యూటీ కలెక్టర్ గీతాంజలి తో కలిసి జిల్లా కలెక్టర్ మరియు ప్రిన్సిపల్ సెన్సస్ ఆఫీసర్ డాక్టర్ ఎస్ వెంకటేశ్వర్ పాల్గొన్నారు.. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. జనగణన ను ఎన్నికల నిర్వహణ మాదిరిగానే సమర్థవంతంగా, క్రమబద్ధంగా అందరూ భాగస్వామ్యం అయి బాధ్యతగా నిర్వహించాలని తెలిపారు. దాదాపు 15 సంవత్సరాల విరామం తరువాత నిర్వహించబడుతున్న ఈ జనగణన లో పలు కీలక మార్పులు వచ్చాయన్నారు.




ముఖ్యంగా, ఈసారి జనగణన పూర్తిగా ఆన్‌లైన్ యాప్ ఆధారంగా (సి ఎన్ ఎన్ యాప్) నిర్వహించబడుతుందని, దీంతో ఫీల్డ్ సిబ్బందిపై పని భారం గణనీయంగా తగ్గుతుందని తెలిపారు. గతంలో లాగ భారీ పత్రాలు, డేటా కంపైలేషన్ వంటి సమస్యలు లేకుండా సులభతరం జనగణన చేయబడిందన్నారు. ఈసారి మొదటిసారిగా విధానం తీసుకురావడం జరిగిందని తెలిపారు. ముఖ్యంగా 16 నుండి 30 సంవత్సరాల మధ్య వయస్సు గల వ్యక్తులు స్వయంగా తమ వివరాలను నమోదు చేసుకునే అవకాశం కల్పించబడిందన్నారు. జనగణనను ఎన్నికల నిర్వహణ మాదిరిగానే సమర్థవంతంగా, క్రమబద్ధంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. ఇది ఒక (చట్టబద్ధ కార్యక్రమం) కాబట్టి ప్రతి ఒక్కరూ బాధ్యతతో పనిచేయాలని ఆదేశించారు. శిక్షణ కార్యక్రమాల క్రమంలో ముందుగా సెన్సస్ అధికారులకు ఎస్ వి యూనివర్సిటీలో మూడు రోజులపాటు లోతైన శిక్షణ, హ్యాండ్స్-ఆన్ ట్రైనింగ్ అందరికీ అందించామని తెలిపారు. అనంతరం జిల్లా నుంచి ఎంపిక చేసిన మాస్టర్ ట్రైనర్లకు విజయవాడలో నాలుగు రోజులపాటు శిక్షణ నిర్వహించబడిందన్నారు. ప్రస్తుతం జనగణన--2027లో భాగంగా హౌస్‌లిస్టింగ్ - హౌసింగ్ సెన్సస్ (హెచ్ ఎల్ ఓ) ఫీల్డ్ ట్రైనర్లకు మార్చి 26, 28, 29 తేదీలలో మూడు రోజులు శిక్షణ కార్యక్రమం జిల్లా స్థాయిలో ఉంటుందని తెలిపారు..ఈ శిక్షణ అనంతరం ఫీల్డ్ ట్రైనర్లు తమకు కేటాయించిన మండలాలు, మున్సిపాలిటీలలో ఎన్యూమరేటర్లు మరియు సూపర్వైజర్లకు శిక్షణ ఇవ్వాల్సి ఉంటుందని తెలిపారు. ఇందుకోసం చార్జ్ అధికారులతో సమన్వయం చేసుకుని టీమ్‌గా పనిచేయాలని సూచించారు. లాజిస్టిక్స్ సౌకర్యం కోసం వీలైనంతవరకు ట్రైనర్లను అదే మండలాలకు కేటాయించినట్లు వివరించారు. ఈ మూడు రోజుల శిక్షణను ఓపెన్ ఇంటరాక్టివ్ వర్క్‌షాప్‌గా ఉపయోగించుకుని అన్ని సందేహాలను నివృత్తి చేసుకోవాలని సూచించారు. శిక్షణ అనంతరం కూడా నిరంతర సమన్వయం కోసం వాట్సాప్ గ్రూపులు ఏర్పాటు చేసి మాస్టర్ ట్రైనర్లతో సంప్రదింపులు కొనసాగించాలని సూచించారు. ఫీల్డ్‌లోకి వెళ్లిన తరువాత మాన్యువల్స్‌ను ఉపయోగించుకుంటూ సమర్థవంతంగా శిక్షణ అందించాలని ఆదేశించారు. జనగణన విజయవంతంగా నిర్వహించేందుకు ప్రతి ఫీల్డ్ ట్రైనర్ కీలక పాత్ర పోషించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మాస్టర్ ట్రైనర్లు డైట్ కాలేజ్ లెక్చరర్ సుధారాణి ఎస్జీఎస్ ఆర్ట్స్ కాలేజ్, తిరుపతి ఉదయ్, సీనియర్ రీసెర్చ్ ఆఫీసర్ రమాదేవి, స్టాటిస్టికల్ ఆఫీసర్ రాజమోహన్ రెడ్డి, ఫీల్డ్ ట్రైనర్లు తదితరులు పాల్గొన్నారు..

## ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ 'మీ ఇంటికి - మీ డాక్టర్' కార్యక్రమాన్ని ప్రారంభించిన జిల్లా కలెక్టర్ ఎస్. వెంకటేశ్వర్ -ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ తిరుపతి జిల్లా వైస్ చైర్మన్ డాక్టర్ గుడ్లూరు మయూర్






ప్రజాభూమి ప్రతినిధి :శ్రీకాళహస్తి టౌన్

ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ, తిరుపతి జిల్లా శాఖ ఆధ్వర్యంలో నూతనంగా చేపట్టిన "మీ ఇంటికి – మీ డాక్టర్" కార్యక్రమాన్ని తిరుపతి జిల్లా కలెక్టర్ ఎస్. వెంకటేశ్వర్, ఐ.ఏ.ఎస్ లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా 'మీ ఇంటికి – మీ డాక్టర్' కార్యక్రమానికి ఎంపికైన డాక్టర్ దేదీప్యను మరియు ఇతర సిబ్బందిని ఆయన ప్రత్యేకంగా అభినందించారు. కార్యక్రమ ప్రారంభోత్సవం అనంతరం కలెక్టర్ నూతనంగా ఏర్పాటైన బ్లడ్ స్టోరేజ్ బ్యాంక్ (రక్త నిల్వ కేంద్రం)ను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన రెడ్ క్రాస్ సొసైటీ నూతన కార్యవర్గాన్ని అభినందించారు. గత అక్టోబర్ నెలలో ఈ నూతన కార్యవర్గం ఏర్పాటైనప్పటి నుండి, గతంలో కంటే వేగంగా మరియు చురుకుగా ప్రజా ఉపయోగకరమైన అనేక కార్యక్రమాలను నిర్వహిస్తున్నారని ప్రశంసించారు. అనంతరం కలెక్టర్ ఎస్. వెంకటేశ్వర్ మాట్లాడుతూ.. నూతన బ్లడ్ బ్యాంక్ మరియు రెడ్ క్రాస్ కార్యకలాపాలను కేవలం నగరానికే పరిమితం చేయకుండా, జిల్లా వ్యాప్తంగా విస్తరించాలని కార్యవర్గాన్ని కోరారు. జిల్లా ప్రజలందరికీ ఈ సేవలు చేరువయ్యేలా చూడాలని సూచించారు. రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో చేపట్టే ఇటువంటి మంచి కార్యక్రమాలకు జిల్లా యంత్రాంగం తరపున తన పూర్తి సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని స్పష్టం చేశారు. సమిష్టి కృషితోనే మంచి కార్యక్రమాలు: వైస్ చైర్మన్ డాక్టర్ గుడ్లూరు మయూర్ ఈ కార్యక్రమంలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ వైస్ చైర్మన్ డాక్టర్ గుడ్లూరు మయూర్ మాట్లాడుతూ.. "ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఒక సేవా దృక్పథంతో పనిచేస్తుందని, ఇందులో ఉండే ప్రతి సభ్యుడు ఏదో ఒక రకంగా సమాజానికి ఉపయోగపడుతున్నారని" అన్నారు. అలాగే నూతన కార్యవర్గం ఏర్పడినప్పటి నుంచి ప్రతి ఒక్క సభ్యుడు మరియు లైఫ్ మెంబర్లందరి కృషితోనే ఈరోజు బ్లడ్ బ్యాంక్, 'మీ ఇంటికి – మీ డాక్టర్' లాంటి ఎన్నో మంచి కార్యక్రమాలు చేపట్టగలిగామని ఆయన తెలియజేశారు.

**పాల్గొన్న ముఖ్య అతిథులు మరియు కార్యవర్గ సభ్యులు:**

ఈ కార్యక్రమంలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ తిరుపతి జిల్లా చైర్మన్ డాక్టర్ డి. శ్రీహరి రావు, వైస్ చైర్మన్ డాక్టర్ గుడ్లూరు మయూర్ , సెక్రటరీ జి. ప్రతీత్ , ట్రెజరర్ జి. వి. సుబ్బారావు పాల్గొన్నారు. అలాగే కార్యవర్గ సభ్యులు మణి శ్రీనివాస్, కృష్ణ కుమార్, సుధీర్, శివకుమార్, సుబ్రహ్మణ్యం రెడ్డి, గుణశేఖర్, రవి, తదితరులు పాల్గొన్నారు.

## గాయపడిన తుడా ఉద్యోగిని పరామర్శించిన తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి





ప్రజా భూమి ప్రతినిధి తిరుపతి.

రోడ్డు ప్రమాదంలో గాయపడి స్థానిక హోలియోస్ హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న తుడా ఉద్యోగి, తిరుపతి రూరల్ సీ గొల్లపల్లి కి చెందిన దుర్గాప్రసాద్‌ను తుడా చైర్మన్ తిరుమల తిరుపతి దేవస్థానం ఎక్స్ అఫిషియో మెంబర్ తెదేపా తిరుపతి పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి డాలర్స్ దివాకర్ రెడ్డి. ఈరోజు పరామర్శించారు. హాస్పిటల్‌కు చేరుకున్న తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి .దుర్గాప్రసాద్ ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయనకు అందుతున్న వైద్య చికిత్సల గురించి అక్కడి వైద్యులతో, కుటుంబ సభ్యులతో చర్చించి, ధైర్యంగా ఉండాలని తెలిపారు. దుర్గాప్రసాద్‌కు మెరుగైన మరియు నాణ్యమైన వైద్య సేవలు అందించాలని, త్వరగా కోలుకునేలా చూడాలని వైద్యులకు సూచించారు.

# శాంతియుతంగా నిరసన తెలిపిన బ్యాంకు ఉద్యోగులు

ప్రజా భూమి ప్రతినిధి తిరుపతి.



తిరుపతి కొ - ఆపరేటివ్ బ్యాంకు ఉద్యోగులు 2010 పి ఆర్ సి జీతభత్యా లను 2013 లో అమలుచేసుకొని అప్పటి నుండి ఇప్పటి వరకు అనగా దాదాపు దశాబ్దకాలం పైగా 2010 పిఆర్సి.ని అనుసరించి చాలీ చాలని జీతభత్యాలతోనే మేము, మా కుటుంబాలు మా యొక్క జీవితాలను నెట్టుకొస్తున్నాము, గడిచిన పదమూడు సంవత్సరాల కాలంలో మూడు ప్రభుత్వాలు మారి రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు రెండు కొత్త పి ఆర్ సి జీతాలను తీసుకొని ప్రస్తుతం మూడవ పి ఆర్ సి అమలు కోసం ప్రయత్నాలు చేస్తుండగా, మన బ్యాంకు ప్రతియేటా లాభాలను ఆర్జిస్తున్నప్పటికి బ్యాంకు ఉద్యో గులు మాత్రం 2015 పి ఆర్ సి జీతాలకు కూడా నోచుకోలేదు, మా జీతాల కోసం ఇప్పటికే పలుమార్లు బ్యాంకు వారికి అలాగే రాష్ట్ర ప్రభుత్వం వారికి అభ్యర్ధనలు పంపడం కూడా జరిగింది అయినా మాకు న్యాయం జరగలేదు, కాబట్టి పాలకవర్గం వెంటనే జీవో ఎంఎస్ నంబర్46 తేదీ 30-04-2015 ద్వారా పిఆర్సి 2015ను అమలుచేసి మా జీతభత్యాలను పెంచి మాకు ఇవ్వాల్సిన బకాయిలను ఇప్పించి మమ్మల్ని ఆర్దికంగా ఆదుకోవాలని నినాదాలు చేశారు, బ్యాంకులో ఖాతాదారులకు ఇబ్బంది కలగకుండా పరిమిత ఉద్యోగులతో వ్యాపారలావాదేవీలు నిర్వహిస్తూనే పాలకవర్గసభ్యులకు సహాయ నిరాకరణతో నిరసన తెలియజేయడం జరిగింది, ఈ ఆర్దిక సంవత్సరంలో మా ఉద్యోగులకు న్యాయం జరుగకపోతే తప్పానిసరి పరిస్థితుల్లో మా జీతాల పెరుగుదల కోసం పూర్తిస్తాయిలో సమ్మె చేయడానికి కూడా వెనుకాడమని నిరసన తెలియజేస్తున్న ఉద్యోగులు తెలియజేసారు.



## తిరుపతి ఎస్.ఐ.హెచ్.ఎం సిబ్బంది వేతన కష్టాలకు తెర..

## పర్యాటక మంత్రి కందుల దుర్గేష్ చొరవతో రూ.84 లక్షల బకాయిలు విడుదల

ప్రజా భూమి ప్రతినిధి తిరుపతి కలెక్టరేట్.

గత ప్రభుత్వ వైఖరితో 22 నెలలుగా నిలిచిన జీతాల సమస్య పరిష్కారంపై హర్షాతిరేకాలు. సచివాలయంలో మంత్రి కందుల దుర్గేష్ ని కలిసి కృతజ్ఞతలు తెలిపిన టీచింగ్ మరియు నాన్-టీచింగ్ సిబ్బంది. కూటమి ప్రభుత్వానికి, సీఎం చంద్రబాబునాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపిన సిబ్బంది. అమరావతి:తిరుపతిలోని స్టేట్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ హోటల్ మేనేజ్మెంట్ (ఎస్ఐహెచ్ఎం) సిబ్బంది సుదీర్ఘకాలంగా ఎదుర్కొంటున్న వేతన సమస్యకు రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్ చొరవతో పరిష్కారం లభించింది. గత ప్రభుత్వ వైఖరితో 22 నెలలుగా పెండింగ్లో ఉన్న సుమారు రూ. 84 లక్షల వేతన బకాయిలను కూటమి ప్రభుత్వం విడుదల చేయడంతో సిబ్బంది హర్షం వ్యక్తం చేశారు. గురువారం వెలగపూడి సచివాలయంలోని మంత్రి ఛాంబర్లో సిబ్బంది ప్రతినిధులు మంత్రి కందుల దుర్గేష్ ను మర్యాదపూర్వకంగా కలిసి తమ సమస్యను మానవతా దృక్పథంతో పరిష్కరించినందుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.



**సిబ్బంది ఆవేదన - మంత్రి స్పందన:** గత రెండేళ్లుగా జీతాలు అందక తమ కుటుంబాలు తీవ్ర ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నాయని, ఈ విషయాన్ని గత నెలలో మంత్రి కందుల దుర్గేష్ దృష్టికి తీసుకువెళ్లగా ఆయన తక్షణమే స్పందించారని సిబ్బంది పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వ ప్రాధాన్యతలకు అనుగుణంగా ఉద్యోగుల సంక్షేమానికి కట్టుబడి త్వరితగతిన నిధులు విడుదలయ్యేలా కృషి చేసినందుకు మంత్రి కందుల దుర్గేష్ కి వారు ధన్యవాదాలు తెలిపారు. మంత్రి కందుల దుర్గేష్ ను కలిసిన వారిలో బోధనా సిబ్బంది తరపున లెక్చరర్ కె. శివరామకృష్ణ, లెక్చరర్ మరియు అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ ఎస్. భార్గవి, అలాగే నాన్-టీచింగ్ సిబ్బంది అకౌంట్స్ అసిస్టెంట్ సి. నరేష్, స్టోర్ అసిస్టెంట్ పి. జ్యోత్స్న దేవి తదితరులు ఉన్నారు. తమ కష్టాలను గుర్తించి అండగా నిలిచిన మంత్రి కందుల దుర్గేష్ కి, కూటమి ప్రభుత్వానికి, ప్రత్యేకించి సీఎం చంద్రబాబునాయుడు,డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కు, పర్యాటక శాఖ ఉన్నతాధికారులు అజయ్ జైన్, ఆమ్రపాలి కాట లకు ఎల్లప్పుడూ రుణపడి ఉంటామని ఈ సందర్భంగా వారు ఆనందం వ్యక్తం చేశారు.



## శక్తి టీం--ప్రజా అవగాహన కార్యక్రమం

మహిళల భద్రతపై అవగాహన.

### నేరాలు, సైబర్ క్రైమ్, మాదక ద్రవ్యాల వ్యతిరేక చట్టాలుపై స్పష్టమైన మార్గదర్శనం

-ప్రజా భూమి ప్రతినిధి, తిరుపతి



తిరుపతి జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బ రాయుడు, ఐపిఎస్., ఆదేశాల మేరకు, తిరుపతి మహిళా పోలీస్ స్టేషన్ డీఎస్పీ శ్రీమతి శ్రీలత వారి ఆధ్వర్యంలో శక్తి టీం పోలీసులు సాయి నగర్ తుడా పార్క్ లో ప్రజలకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు- ఈ కార్యక్రమంలో మహిళల భద్రత, మహిళలపై నేరాలపై చట్టపరమైన శిక్షలు, పో క్సో చట్టం ద్వారా పిల్లల రక్షణ, చైన్ స్నాచింగ్, మాదక ద్రవ్యాలు, సైబర్ క్రైమ్, ఇతర చట్టాల వివరణ పై వివరాలు, సూత్రీకరణ మరియు జాగ్రత్తల సూచనలు ఇచ్చారు.జిల్లా పోలీసులు, మహిళలు మరియు యువతకు నేరాలపై, ఆన్లైన్ మరియు రియల్-టైమ్ ప్రమాదాల నుండి ఎలా రక్షించుకోవాలో స్పష్టమైన అవగాహన కల్పించడం ముఖ్య లక్ష్యంగా ఈ కార్యక్రమం సాగింది.

**- జిల్లా ఎస్పీ హెచ్చరిక:** ప్రజల భద్రత ముఖ్యం మహిళలు, పిల్లలు, యువత రక్షణ కోసం పోలీసులు ప్రతిరోజూ పటిష్టంగా పని చేస్తున్నారు. ప్రజలు ఈ అవగాహనలను పాటించాలని అదేవిధంగా అనుమానాస్పద ఘటనలు ఎదురైతే డైల్ 112 లేదా దగ్గరలోని పోలీస్ స్టేషన్ కి సమాచారం అందించాలని కోరారు అలాగే సమాచారం అందించే వారి వివరాలను గోప్యంగా ఉంచడం జరుగుతుందని తెలిపారు

## ప్రజల సమస్యల పరిష్కారం కొరకే ప్రజా దర్బార్ ఏర్పాటు

### పార్టీలకతీతంగా ప్రజల సమస్యలు వినతలు స్వీకరించిన -ఎమ్మెల్యే పులివర్తి నాని



ప్రజాభూమి ప్రతినిధి, తిరుపతి రూరల్ తిరుపతి రూరల్ మండలం చంద్రగిరి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే పులివర్తి నాని అధ్యక్షతన ప్రజా దర్బార్ కార్యక్రమం. ప్రజల సమస్యలను పరిష్కరించే విధంగా ముందుకు వెళ్లాలన్న ఉద్దేశంతో ప్రజా దర్బార్ నిర్వహించారు. ప్రజలు ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరగకుండా ఒకే వేదికపై నుండి అర్జీదారులకు న్యాయం చేయాలన్న నా సంకల్పం అన్నారు ఎమ్మెల్యే పులివర్తినాలి. తెలుగుదేశం పార్టీ కార్యాలయానికి వచ్చిన ప్రజల నుండి అర్జీలు స్వీకరించి వారి సమస్యను విన్న ఎమ్మెల్యే పులివర్తి నాని చిన్న చిన్న సమస్యలు త్వరితగతిన పరిష్కారం అయ్యే విధంగా చర్యలు చేపడతా.... స్వీకరించిన అర్జీలను సంబంధిత శాఖలకు పంపుతాను అని తెలియజేశారు. మరికొన్ని సమస్యలను న్యాయ న్యాయాలను పరిశీలించి సమస్యకు పరిష్కారం చూపండి అని అధికారులు ఆదేశించారు. పార్టీలకు అతీతంగా ప్రజల నుండి అర్జీలు ఎమ్మెల్యే స్వీకరించారు. ఈ కార్యక్రమంలో అర్జీదారులు, కూటమి ప్రభుత్వం నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## బి.ఎన్ కండ్రిగలో ఎమ్మెల్యే ఆదిమూలం పర్యటన -- రహదారులపై సమీక్ష, సిసి రోడ్ల ప్రారంభం, సర్పంచులకు సన్మానం

ప్రజా భూమి ప్రతినిధి -బుచ్చినాయుడు కండ్రిగ,





తిరుపతి జిల్లా బి.ఎన్ కండ్రిగ మండలంలో సత్యవేడు నియోజకవర్గం ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం విస్తృత పర్యటన నిర్వహించారు. ఈ సందర్భంగా మొదటగా బి.ఎన్ కండ్రిగ నుండి -- సూళ్లూరుపేట ప్రధాన రహదారిపై రోడ్లు మరియు భవనాల శాఖ అధికారులతో కలిసి రహదారి పరిస్థితులపై సమీక్ష నిర్వహించారు. ప్రజలకు సౌకర్యవంతమైన రవాణా అందించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అనంతరం మండల పరిషత్ కార్యాలయం ఆవరణంలో ఉన్న వివిధ కార్యాలయాలకు నిర్మించబడిన సిసి రోడ్లను ఎమ్మెల్యే ప్రారంభించారు. సర్పంచుల పదవీకాలం ముగిసిన నేపథ్యంలో సర్పంచుల సంఘం అధ్యక్షుడు ఆరణి విద్యానాథరెడ్డి ఆధ్వర్యంలో 28 పంచాయతీల సర్పంచులను ఎమ్మెల్యే ఆదిమూలం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం మాట్లాడుతూ గ్రామాభివృద్ధిలో వారి సేవలను అభినందిస్తూ భవిష్యత్తులో కూడా ప్రజాసేవలో కొనసాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధికి సర్పంచులు చేసిన కృషి అమూల్యమని కొనియాడారు. మండల అభివృద్ధికి అందరూ సమిష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, నాయకులు, పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## కారణిమిట్ట ఎస్టీ కాలనీలో నూతన సిమెంట్ రోడ్డు నిర్మాణం

ప్రజాభూమి ప్రతినిధి, బుచ్చినాయుడు కండ్రిగ:



తిరుపతి జిల్లా బి. ఎన్ కండ్రిగ మండలంలోని కారణిమిట్ట ఎస్టీ కాలనీలో నూతన సిమెంట్ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభమయ్యాయికూటమి ప్రభుత్వ హయాంలో చేపట్టిన ఈ అభివృద్ధి పనులు స్థానిక ప్రజల్లో ఆనందాన్ని నింపుతున్నాయి గ్రామ సర్పంచ్ ఆధ్వర్యంలో జరుగుతున్న ఈ రహదారి నిర్మాణంతో ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న ఎస్టీ కాలనీ ప్రజల కల నిజమవుతోంది.ఇప్పటివరకు కాలనీలో మట్టి రహదారులతో వర్షాకాలంలో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనేవారు ఇప్పుడు సిమెంట్ రోడ్డు నిర్మాణంతో రవాణా సౌకర్యం మెరుగుపడడంతో పాటు విద్యార్థులు వృద్ధులు మహిళలకు పెద్ద ఊరట లభించనుంది.ఈ సందర్భంగా కాలనీకి చెందిన ఎస్టీలు తమ ఆనందాన్ని వ్యక్తం చేస్తూ ఈ అభివృద్ధి పనులు చేపట్టిన ప్రభుత్వానికి గ్రామ సర్పంచ్కు కృతజ్ఞతలు తెలిపారు గ్రామాభివృద్ధికి మరిన్ని పనులు చేపట్టాలని వారు కోరారు.

## కలెక్టర్ - డిస్ట్రిక్ట్ మేజిస్ట్రేట్, చిత్తూరు జిల్లా సుమిత్ కుమార్‌ని మర్యాదపూర్వకంగా కలిసి వినతి పత్రం

ప్రజా భూమి ప్రతినిధి: కార్వేటినగరం

. వెదురుకుప్పం మండలం, పచ్చికాపల్లం గ్రామపంచాయతీ, నక్కలాంపల్లి హరిజనవాడ గ్రామానికి కొత్త అంగన్వాడీ భవనం మంజూరు.

. కార్వేటి నగరం మండలం, కార్వేటి నగరం గ్రామపంచాయతీ, చాకలి వాని గుంట ఎస్టి కాలనీ వాసులకు :. స్మశాన వాటిక

. వీధి దీపాలు ( ఈ గ్రామం నుండి కార్వేటి నగరం మెయిన్ రోడ్డు వరకు)

. సిమెంట్ రోడ్డు

. చెరువు పూడిక తీత

. ప్రొటెక్షన్ వాల్

. నీటి తొట్టె

. దాదాపు 40 మందికి ఇళ్ల పట్టాలు

. భూమిలేని నిరుపేదలకు, భూ పట్టాలు మంజూరు.

. కార్వేటి నగరం మండలం, కేశవ కుప్పం పంచాయతీ, కేశవ కుప్పం ఎస్టీ కాలనీ వాసులకు కొత్త బోరు మంజూరు.



కొన్ని రెవిన్యూ సమస్యలపై పరిష్కారం కోరుట :

. పాల సముద్రం మండలం, పాలసముద్రం హెచ్ డబ్ల్యు గ్రామానికి చెందిన ఇటీవల ఆపరేషన్ చేయించుకుని విశ్రాంతి తీసుకుంటున్న మదన్ కుటుంబానికి 50వేల రూపాయలు ఆర్థిక సహాయం. సానుకూలంగా స్పందించిన జిల్లా కలెక్టర్‌కి కృతజ్ఞతలు తెలియజేసిన యుగంధర్ పొన్న.,

## చంద్రగిరి పట్టణంలో నిర్మిస్తున్నకైలాస ధామంకు విరాళాలు వెల్లువ



ప్రజా భూమి ప్రతినిధి, చంద్రగిరి చంద్రగిరి మండలం నరసింగాపురం గ్రామానికి చెందిన కొత్తపాటి ఈశ్వర్ రెడ్డి, మాధవ రెడ్డి,సుందరామి రెడ్డి బ్రదర్స్ 50,116 రూపాయలను కైలాస ధామంకు విరాళం ప్రకటించారు. 50,116 రూపాయల చెక్కును ఎమ్మెల్యే పులివర్తి నాని కి అందజేసిన దాతలు. దాతలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపిన ఎమ్మెల్యే , కైలాస దాము కమిటీ సభ్యులు. ఈ కార్యక్రమంలో చైర్మన్ వీరంగారి రమేష్ రెడ్డి,, కమిటీ సభ్యులు నాగరాజ నాయుడు,తదితరులు పాల్గొన్నారు.

## పెద్దిరెడ్డితో వినోద్ భేటీ, బుల్లెట్‌పై సరదా సందడి!

ప్రజా భూమి ప్రతినిధి సత్యవేడు.



తిరుపతి జిల్లా కేంద్రంలో మాజీ మంత్రి, పుంగనూరు ఎమ్మెల్యే, వైఎస్ఆర్సీపీ రీజనల్ కో ఆర్డినేటర్ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిని, సత్యవేడు నియోజకవర్గ వైసిపి యువజన విభాగం నియోజకవర్గ అధ్యక్షుడు మొలకల వినోద్ కుమార్ యాదవ్, గురువారం ఆయన స్వగృహంలో మర్యాదపూర్వకంగా కలిశారు, ఈ సందర్భంగా వినోద్, పుష్పకుచ్చం సమర్పించి, సాల్వాతో సత్కరించారు, అనంతరం ఇద్దరి మధ్య తాజా రాజకీయ పరిణామాలు, సత్యవేడు పరిస్థితులపై ఆత్మీయంగా చర్చలు సాగాయి, భేటీ అనంతరం అక్కడికి వచ్చిన ఓ అభిమాని, కొత్తగా కొనుగోలు చేసిన బుల్లెట్ బైకును, పెద్దిరెడ్డి స్వయంగా నడిపి సందడి చేశారు, ఈ క్రమంలో వినోద్‌ను ఉద్దేశించి, రాజకీయాల్లోకి తొలిసారి వచ్చినప్పుడు ఇదే బుల్లెట్‌పై తిరిగేవాడివి అని చమత్కరించడంతో, అక్కడి వాతావరణం హాస్యరసంతో కళకళలాడింది, మొత్తంగా ఈ భేటీ రాజకీయ చర్చలతో పాటు స్నేహపూర్వక అనుబంధాన్ని ప్రతిబింబిస్తూ ఆకట్టుకుంది.

## ప్రతి ఒక్క ద్విచక్ర వాహనదారుడు హెల్మెట్ ఖచ్చితంగా ధరించాలి :జిల్లా కలెక్టర్ సుమితకుమార్

ప్రజాభూమి ప్రతినిధి,చిత్తూరు:



రహదారి నిబంధనలను విధిగా పాటిస్తూ ప్రతి ఒక్క ద్విచక్ర వాహనదారుడు హెల్మెట్ ఖచ్చితంగా ధరించాలి అని జిల్లా కలెక్టర్ సుమితకుమార్ పేర్కొన్నారు. గురువారం మహాసముద్రం టోల్ ప్లాజా వద్ద ఎన్హెచ్ఐటీ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ చేతుల మీదుగా ద్విచక్ర వాహనదారులకు హెల్మెట్ పంపిణీ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలోఎన్హెచ్ఏఐ ప్రాజెక్ట్ డైరెక్టర్ వెంకటస్వర్లు, జిల్లా రవాణా అధికారి నిరంజన్ రెడ్డి, ఆర్టీఓ రాజేశ్వరరావు, మహాసముద్రం టోల్ మేనేజర్ కృష్ణ చైతన్య, బంగారుపాళ్యం మండల అధ్యక్షులు ప్రకాష్ , ధరణి తదితర ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూరహదారి ప్రమాదాలు.. మన దేశం ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలలో ఇదొకటి.. నిత్యం మనముందే ఎంతో మంది రోడ్డు ప్రమాదాల్లో ప్రాణాలు కోల్పోతున్నప్పటికీ.. మనలో చాలా మంది ట్రాఫిక్ నిబంధనలు పాటించడం లేదు. రూల్స్ మీద అవగాహన ఉన్నప్పటికీ, నిర్లక్ష్యం వహిస్తున్నారు. ఫలితం అమాయకుల ప్రాణాలు బలి.. ఒక్కొక్కసారి మనం రూల్స్ ఫాలో అయినప్పటికీ.. ఎదుటోడి నిర్లక్ష్యం మన కొంప ముంచుతోంది. అయితే రోడ్డు ప్రమాదాల కారణంగా సంభవిస్తున్న మరణాలలో ఎక్కువ హెల్మెట్ ధరించకపోవటం వలనే జరుగుతున్నాయని గణాంకాలు తెలుపుతున్నాయని వివరించారు. అదేవిధంగా టోల్, ఐఎంసీ, ఓ- ఎం విభాగాల అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## చిత్తూరు జిల్లా అంతటా ముమ్మరంగా వాహనాల తనిఖీలు

### "మీ భద్రత మా బాధ్యత -- విజిబుల్ పోలిసింగ్ మా నిబద్ధత."

ప్రజా భూమి ప్రతినిధి, చిత్తూరు





ప్రజల భద్రతను మరింత బలోపేతం చేయడం, నేరాలకు అడ్డుకట్ట వేయడం, అలాగే శాంతిభద్రతలను పరిరక్షించడమే లక్ష్యంగా జిల్లా ఎస్పీ తుషార్ డూడి, ఐపీఎస్ ఆదేశాల మేరకు అడిషనల్ ఎస్పీ ఎస్.ఆర్. రాజశేఖర్ రాజు నేతృత్వంలో చిత్తూరు జిల్లా అంతటా వాహనాల తనిఖీలు నిర్వహిస్తున్నారు. జిల్లాలోని పట్టణాలు, మండల కేంద్రాలు, ప్రధాన రహదారులు, అంతర్గత మార్గాల్లో పోలీసు అధికారులు మరియు సిబ్బంది విస్తృతంగా వాహనాల తనిఖీలు చేపడుతున్నారు. ఈ తనిఖీల్లో వాహన పత్రాలు, డ్రైవింగ్ లైసెన్స్, హెల్మెట్ వినియోగం, మద్యం సేవించి వాహనం నడపడం వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నారు. అదేవిధంగా అనుమానాస్పద వ్యక్తులు, వాహనాలను క్షుణ్ణంగా పరిశీలిస్తూ నేరాలకు సంబంధించి ఎలాంటి అవకాశం ఇవ్వకుండా ముందస్తు చర్యలు తీసుకుంటున్నారు. ఈ తనిఖీల ద్వారా అక్రమ రవాణా, మత్తు పదార్థాల తరలింపు, చోరీలు, గొలుసు దొంగతనాలు వంటి నేరాలను అరికట్టడంతో పాటు, ట్రాఫిక్ నియమాలపై ప్రజల్లో అవగాహన పెంపొందించడం కూడా జరుగుతోంది.విసిబుల్ పోలిసింగ్ ద్వారా ప్రజల్లో భద్రతా భావన పెరుగుతుందని, పోలీసుల ఉనికి స్పష్టంగా కనిపించడం వల్ల నేరాలపై భయవాతావరణం ఏర్పడుతుందని, చిత్తూరు జిల్లా ప్రజల భద్రతే పోలీసుల ప్రధాన బాధ్యత అని, అందుకు అనుగుణంగా ఇటువంటి తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని జిల్లా పోలీసులు పేర్కొన్నారు.

## నేడు తుమ్మలగుంటలో వైభవంగా శ్రీరామ నవమి వేడుకలు

### ఉదయం 9 గంటలకు శ్రీసీతారాముల కల్యాణం

### ఉదయం 11 గంటలకు శ్రీరామ పట్టాభిషేకం

### భక్తాదులు అందరికీ చక్కటి విందు భోజనం

ప్రజా భూమి ప్రతినిధి, తిరుపతి రూరల్



తిరుపతి నగర శివార్లలోని తుమ్మల గుంట శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామి ఆలయం వద్ద రేపు అనగా శుక్రవారం అంగరంగ వైభవంగా శ్రీరామ నవమి వేడుకలు అత్యంత వేడుకగా నిర్వహిస్తారు. శుక్రవారం ఉదయం 8 గంటలకు ముత్యాల తలంబ్రాలతో గ్రామోత్సవం నిర్వహిస్తారు. ఆ తరువాత ఉదయం 9 గంటలకు శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం జరుగుతుంది. ఆ తరువాత ఉదయం 11 గంటలకు శ్రీరామ పట్టాభిషేకంను కన్నుల పండువుగా నిర్వహిస్తారు.

**చక్కటి విందు భోజనం :** ఆలయం వద్ద జరిగే శ్రీరామ నవమి మహోత్సవాల్లో పాల్గొనే భక్తాదులు అందరికీ చక్కటి విందు భోజనం ఆలయ వ్యవస్థాపక అధ్యక్షులుచెవిరెడ్డి భాస్కర్ రెడ్డి దంపతులు ఏర్పాటు చేశారు. కావున భక్తులు అందరూ స్వామి, అమ్మవార్ల కల్యాణోత్సవం, పట్టాభిషేకంలో పాల్గొనాలని విజ్ఞప్తి.

# ప్రజాభూమి

తిరుపతి,చిత్తూరు 10

శుక్రవారం 27 మార్చి 2025


## దాతృత్వం చాటుకున్న ఎస్ఐ సుమన్



ప్రజా భూమి ప్రతినిధి :శ్రీరంగరాజపురం

శ్రీరంగరాజపురం మండలం కేంద్రంలోని పూరి గుడిసెలు నివాసముంటున్న రాజు పదవ తరగతి పబ్లిక్ పరీక్ష రాస్తున్నాడు. ఈ క్రమంలో ఒకవైపు పరీక్షలు రాస్తూ మరోవైపు ఇంటి పోషణ బాధ్యతలను నిర్వహించేవారు. ఇందులో భాగంగా ప్రతిరోజు పరీక్షలు రాసిన వెంటనే చికెన్ షాప్ లో పనిచేసే కుటుంబాన్ని పోషించేవాడు. మీడియా ద్వారా సమాచారం అందుకున్న ఎస్ఐ సుమన్ పదవ తరగతి చదువుతున్న విద్యార్థి రాజు పడుతున్న కష్టాన్ని,బాధను విని అర్థం చేసుకొని చలించిపోయారు. వెంటనే తన దాతృత్వ హృదయంతో ఇంటికి అవసరమైన నిత్యవసర సరుకులు శ్రీరంగరాజపురం మండలం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయుల జానకిరామ్, మీడియా మిత్రుల ద్వారా రాజు కుటుంబ సభ్యులకు అందించారు. ఎవరైనా చిన్నపిల్లలను విద్యార్థులను పనిలోకి పెట్టుకుంటే బాల్య కార్మికుల నిర్మూలన చట్టం కింద చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎస్సై సుమన్ హెచ్చరించారు. దీంతో చుట్టుపక్కల ప్రజలు ఎస్సై సుమన్ దాతృత్వాన్ని, పేద ప్రజలకు అందిస్తున్న సేవలను గుర్తిస్తూ ఆయనను అభినందించారు.

## ఆరు నెలల పసి పాపను చేంపేసిన తల్లి..



ప్రజా భూమి ప్రతినిధి సత్యవేడు.

తిరుపతి జిల్లా సత్యవేడు మండలం నరసరాజు అగ్రహారం గ్రామంలో గురువారం ఉదయం ఆరు నెలల పసి పాపను ఓ తల్లి చేంపేసిన ఘటన చోటుచేసుకుంది. తమిళనాడులోని వెంగళచేరికి చెందిన హైమావతి, భర్త వెంకటేష్తో కలిసి సత్యవేడు పరిసరాల్లో సిమెంట్ రాళ్ల తయారీ పనులు చేస్తూ నరసరాజు అగ్రహారంలో అద్దె ఇంట్లో నివసిస్తున్నారు, వీరికి ఐదేళ్ల కుమారుడు రుత్విక్, ఆరు నెలల పసికూతురు ఉన్నారు, గురువారం పాలు కోసం ఏడుస్తున్న పసిబిడ్డపై క్షణికావేశానికి లోనైన తల్లి చిన్నారి గొంతును నులిమి హత్య చేసినట్లు తెలిసింది. బిడ్డ కదలికలు లేకపోవడంతో కుటుంబ సభ్యులు దిగ్భ్రాంతికి గురై వెంటనే పోలీసులకు సమాచారం అందించగా సీఐ మురళీనాయుడు, ఎస్సై సాయినాథ్ చౌదరి సంఘటనా స్థలానికి చేరుకుని విచారణ చేపట్టారు, విచారణలో భాగంగా పాలు కోసం ఏడుస్తుండడంతోనే చంపేశాను అని తల్లి చెప్పినట్లు సమాచారం.

## సత్యవేడు మండలంలో 18వ విడత సామాజిక తనిఖీ పూర్తి

### -1.33 లక్షల రికవరీ ఆదేశాలు - అంబాక్కం ఫీల్డ్ అసిస్టెంట్ అరుణ సస్పెన్షన్



ప్రజా భూమి ప్రతినిధి సత్యవేడు.

తిరుపతి జిల్లా సత్యవేడు మండలంలో 18వ విడత సామాజిక తనిఖీలు ముఖ్య అతిథిగా డ్వామా పీడీ శ్రీనివాస్ ప్రసాద్ఆధ్వర్యంలో నిర్వహించబడ్డాయి. మండలంలోని మొత్తం 28 గ్రామ పంచాయతీల్లో చేపట్టిన ఈ తనిఖీలలో పలు అవకతవకలు బయటపడ్డాయి.గురువారం మండల పరిషత్ కార్యాలయంలో సామాజిక తనిఖీ బృందం నివేదిక ప్రకారం, మొత్తం 1,33,489 రూపాయల రికవరీకి ఆదేశాలు జారీ చేయబడినాయి. అలాగే అంబాకం పంచాయతీకి చెందిన ఫీల్డ్ అసిస్టెంట్ అరుణను పీడీ శ్రీనివాస్ ప్రసాద్ సస్పెండ్ చేశారు. తనిఖీల సందర్భంగా బినామీ పేర్లతో అక్రమంగా మాస్టర్లు వేయడం, పక్షవాతం బాధితులు, వికలాంగులు, పాఠశాల ఆయమ్మలు, శ్రీసిటీ పరిశ్రమలో పనిచేస్తున్న వారు, ఇంకా సంవత్సరాలుగా గ్రామాల్లో లేని వ్యక్తుల పేర్లపై చెల్లింపులు జరిగినట్లు గుర్తించారు. ఈ అంశాలను క్షేత్రస్థాయిలో పరిశీలించిన సామాజిక తనిఖీ బృందం, బహిరంగ సభలో ప్రజలకు వెల్లడించింది. అవకతవకలపై కఠిన చర్యలు తీసుకుంటామని డ్వామా పీడీ శ్రీనివాస్ ప్రసాద్ తెలిపారు.

## పాకాల మండలంలో ఇబ్బంది పెడుతున్న ఇండియన్ గ్యాస్ ఏజెన్సీ సిబ్బంది..!

### డోర్ డెలివరీ లేదు..?వారు ఎక్కడ ఇస్తే అక్కడే తీసుకోవాలి..

ప్రజా భూమి ప్రతినిధి ,చంద్రగిరి:(పాకాల)

పాకాల మండలంలో వంట గ్యాస్ సప్లై చేయడంలో రోజు రోజుకి ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారు.ప్రస్తుతం పాకాలలో ఇండియన్ గ్యాస్ ఏజెన్సీ ఒక్కటే ఉండటంతో పట్టణం మొత్తం అవసరాలను తీర్చడం కష్టసాధ్యంగా మారింది. వినియోగదారుల పట్లగ్యాస్ ఏజెన్సీ వారు ప్రవర్తించే తీరు,వారు చేసిందే కరెక్ట్..చెప్పిందే వినాలి అనే ధోరణిలోవ్యవహరిస్తున్నారు. పాకాల పట్టణంతో పాటు చుట్టుపక్కల గ్రామాల ప్రజలు కూడా ఇదే ఏజెన్సీ పై ఆధారపడాల్సి రావడంతో గ్యాస్ సిలిండర్ల డిమాండ్ ఏర్పడింది.దీని అవసరాన్ని ఆసరాగా తీసుకుని వారు బ్లాక్ లో అధిక రేట్లకు విక్రయిస్తున్నారు.హోటళ్లు,టీ షాపు,పానీపూరి బండ్లు,చికెన్ సెంటర్ వ్యాపారాలు వంటి చోట్ల గ్యాస్ వినియోగం విపరీతంగా పెరిగింది.దీంతో గృహ అవసరాలకు సరిపడా సిలిండర్లు దొరకక సాధారణ కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.గ్యాస్ ఏజెన్సీల నిర్వాహకులుచేస్తున్న అక్రమ దోపిడీతో వినియోగదారులపై అదనపు భారం పడుతున్నది.ఎల్పీజీ సిలిండర్లను వినియోగదారులకు సరఫరా చేయడం ద్వారా సంబంధిత చమురు సంస్థల నుంచి గ్యాస్ ఏజెన్సీలకు కమీషన్ వస్తుంది.వినియోగదారుడు చెల్లించే మొత్తంలో సిలిండర్ సరఫరాకు సంబంధించిన రుసుము కూడా ఉంటుంది. ఇంటికే సిలిండర్ తెచ్చి ఇవ్వాల్సిన గ్యాస్ ఏజెన్సీలు మధ్యలో డెలివరీ బాయ్స్ రూపంలో ఇష్టానుసారంగా దోపిడీచేస్తున్నారు.గ్యాస్ ఏజెన్సీ యాజమాన్యం పర్యవేక్షణ లోపం వల్లే డెలివరీ బాయ్స్ ఈ ఆగడాలకు పాల్పడుతున్నారని మండల ప్రజలు ఆరోపిస్తున్నారు.గ్యాస్ ను బ్లాక్ లో విక్రయించకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని వినియోగదారులను వేడుకుంటున్నారు.ప్రభుత్వం నిర్ణయించిన ధరకే సిలిండర్లును సరఫరా చేసేలా చూడాలని, నిబంధనలు అతిక్రమించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.



## స్విమ్స్ కార్మికుల రిలే నిరాహార దీక్షలు 28వ రోజుకు చేరుకున్నాయి

### సమస్య పరిష్కారం అయ్యేంతవరకు ఆగదు పోరాటం: సీఐటీయూ



ప్రజా భూమి ప్రతినిధి తిరుపతి.

స్విమ్స్ కార్మికులు తమ న్యాయమైన డిమాండ్ల సాధన కోసం చేపట్టిన రిలే నిరాహార దీక్షలు గురువారం నాటికి 28వ రోజుకు చేరుకున్నాయి. కార్మికుల ఐక్యతతో ఈ పోరాటం రోజురోజుకూ బలపడుతోంది. న్యాయమైన హక్కుల కోసం కొనసాగుతున్న ఈ నిరసనకు కార్మికుల నుంచి విస్తృత మద్దతు లభిస్తోంది.ఈ సందర్భంగా సీఐటీయూ నగర ఉపాధ్యక్షులు కే. వేణుగోపాల్ మాట్లాడుతూ, స్విమ్స్ యాజమాన్యం మరియు టీటీడీ యంత్రాంగం కార్మికుల సమస్యలను తక్షణమే పరిష్కరించాల్సిన బాధ్యత కలిగి ఉన్నాయని తెలిపారు. ఇంతకాలం కార్మికులు పోరాడాల్సిన పరిస్థితి రావడం యాజమాన్యం నిర్లక్ష్యాన్ని స్పష్టంగా చూపుతుందని, ఇక ఆలస్యం చేయకుండా సానుకూల నిర్ణయం తీసుకుని కార్మికులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.కార్మికుల న్యాయమైన డిమాండ్లను ఇకపై విస్మరించడం సాధ్యం కాదని, కనీస వేతనాలు, ఉద్యోగ భద్రత, పని ప్రదేశంలో అవసరమైన వసతులు కల్పించడం యాజమాన్యం తప్పనిసరి బాధ్యత అని పేర్కొన్నారు. ఈ ప్రాథమిక హక్కుల కోసం కార్మికులు పోరాడాల్సిన పరిస్థితి రావడం దురదృష్టకరమని తెలిపారు.చరిత్రలో హక్కులు పోరాటాల ద్వారానే సాధ్యమయ్యాయని గుర్తుచేస్తూ, కార్మికులంతా మరింత ఐక్యంగా, ధైర్యంగా పోరాటంలో ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ప్రతి ఒక్కరూ బాధ్యతగా పాల్గొంటేనే విజయం సాధ్యమవుతుందని అన్నారు.సమస్యలు పూర్తిగా పరిష్కారం అయ్యేంతవరకు ఈ పోరాటం ఆగదని స్పష్టం చేశారు. అవసరమైతే పోరాటాన్ని మరింత బలంగా కొనసాగించి హక్కులను సాధించుకుంటామని తెలిపారు. “పోరాడితే పోయేదేమీ లేదు... బానిస సంకెళ్లు తప్ప” అనే నినాదంతో కార్మికులందరూ మరింత ఉత్సాహంగా, ఆత్మస్థైర్యంతో పోరాటంలో పాల్గొని విజయాన్ని సాధించుకోవాలని పిలుపునిచ్చారు. ఇప్పటివరకు చూపిన ఐక్యతను కొనసాగించి చివరి వరకు నిలబడాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్విమ్స్ యూనియన్ నాయకులు రవి, సూరి, ముత్తు, గోపి, వెంకటేష్, జయమ్మ, కుమారి, మునీంద్ర, మునికృష్ణ, జనార్ధన్, బాలకృష్ణ, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్యుమరేటర్లు , సూపర్వైజర్లు, ఫీల్డ్ ట్రైనర్లు కీలక పాత్ర పోషించాలి -జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్

ప్రజాభూమి ప్రతినిధి,చిత్తూరు:

జనాభా గణన 2026-2027 నిర్వహణలో ఎన్యుమరేటర్లు మరియు సూపర్వైజర్లు , ఫీల్డ్ ట్రైనర్లు కీలక పాత్ర పోషించాలి అని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ పేర్కొన్నారు. గురువారం స్థానిక కలెక్టరేట్లోని, చిత్తూరు నియోజకవర్గం సంబంధించిన ఫీల్డ్ ట్రైనర్లకు శిక్షణ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జనగణన కార్యక్రమంలో ప్రతి అధికారికి కీలక పాత్ర ఉందని తెలిపారు. ఈ మూడు రోజుల శిక్షణ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకుని, అందరికీ పంపిణీ చేసిన పుస్తకంలోని ముఖ్యమైన అంశాలను పూర్తిగా అర్థం చేసుకోవాలని సూచించారు. ఆ పుస్తకంలో ఉన్న కాన్సెప్ట్లపై స్పష్టత ఉంటే, ఫీల్డ్లో పనిని సమర్థవంతంగా నిర్వహించవచ్చని చెప్పారు. స్కూల్ అసిస్టెంట్లు మరియు విద్యాశాఖ సిబ్బంది విధులు నిర్వహించడంలో అనుభవం కలిగినవారని, ప్రభుత్వం తీసుకువచ్చే విధానాలను సమర్థవంతంగా అమలు చేసే సామర్థ్యం వారిలో ఉందని పేర్కొన్నారు. అదే విధంగా, జనగణన కూడా ఒక సాధారణ లెక్కింపు ప్రక్రియ అయినప్పటికీ, ఇది కాన్సెప్ట్ ఆధారిత కార్యక్రమమని వివరించారు. ఒక వ్యక్తి నుంచి గృహం, క్లస్టర్, గ్రామం, మండలం, నియోజకవర్గం, జిల్లా, రాష్ట్రం, దేశం వరకు సమాచారాన్ని సమగ్రంగా నమోదు చేయడం జనగణనలో ముఖ్యమని చెప్పారు. ముఖ్యంగా “వ్యక్తి” మరియు “గృహం” అనే రెండు ప్రధాన అంశాలపై స్పష్టత ఉంటే, జనగణన ప్రక్రియ సులభంగా నిర్వహించవచ్చని తెలిపారు. అధికారులు ప్రజలతో సమన్వయం పెంచుకొని, వారి వివరాలను సేకరించే సమయంలో నమ్మకాన్ని పెంపొందించుకోవాలని సూచించారు. శిక్షణ



అనంతరం ఫీల్డ్ స్థాయిలో పనిచేసే సిబ్బంది తమ పరిధిలోని గ్రామాలు, కాలనీలు, గృహాలపై అవగాహన పెంపొందించుకొని, సంబంధిత అధికారులతో సమన్వయం కలిగి ఉండాలని ఆదేశించారు. జనగణన కార్యక్రమానికి తగిన సమయం ఉందని, దీనిని దశలవారీగా ప్రణాళికాబద్ధంగా అమలు చేయాలని కలెక్టర్ పేర్కొన్నారు. శిక్షణ నాణ్యతపై ప్రత్యేక దృష్టి పెట్టి, సమర్థవంతమైన శిక్షణా పద్ధతులను అవలంబిస్తే జనగణన విజయవంతంగా పూర్తి చేయవచ్చని అన్నారు. జనాభా గణనలో వివిధ అంశాల పై సేకరించిన డేటా, అనగా గృహ నిర్మాణం, జనాభా, సామాజిక-ఆర్థిక, వలసల మరియు సంతానోత్పత్తి లక్షణాలకు సంబంధించిన విస్తారమైన డేటా జాతీయ ప్రణాళిక మరియు అభివృద్ధికి. అత్యంత అవసరమైనది, వికసిత భారత్ (అభివృద్ధి చెందిన భారత్) నిర్మాణానికి, నమ్మకమైన జనాభా గణన డేటా. ఆధారపూర్వక విధానాల రూపకల్పనకు ప్రాథమిక ఆధారంగా ఉంటుంది. ఈ కార్యక్రమంలో మాస్టర్ ట్రైనర్ డాక్టర్ హేమలత, డైట్, కార్వేటినగరం కళాశాల,ముని చంద్ర , ఇతర అధికారులు, ట్రైనర్స్, తదితరులు పాల్గొన్నారు.

## తుమ్మలగుంటలో శ్రీరామ నవమి వేడుకలకు సర్వం సిద్ధం

### -- ఉదయం 9 గంటలకు శ్రీసీతారాముల కల్యాణం - ఉదయం 11 గంటలకు శ్రీరామ పట్టాభిషేకం - రాత్రి 7 గంటలకు హనుమంతవాహన సేవ



ప్రజా భూమి ప్రతినిధి, తిరుపతి రూరల్

తిరుపతి రూరల్: తిరుపతిరూరల్ మండలం తుమ్మలగుంట గ్రామంలోని శ్రీ కల్యాణ వేంకటేశ్వర స్వామి ఆలయం వద్ద శుక్రవారం జరిగే శ్రీ సీతారాముల కల్యాణ మహోత్సవంకు అన్ని ఏర్పాట్లు సిద్ధమయ్యాయి. ప్రతి ఏటా శ్రీరామనవమి పర్వదినాన అత్యంత వేడుకగా ఆలయం వద్ద ఉత్సవాలను నిర్వహించడం ఆనవాయితీ. అందులో భాగంగా ఉదయం 8 గంటలకు ముత్యాల తలంబ్రాలతో గ్రామోత్సవం నిర్వహిస్తారు. ఆ తరువాత ఉదయం 9 గంటల నుంచి ఆలయం వద్ద ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన వేదికపై శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవంను కన్నులపండువుగా నిర్వహిస్తారు. ఈ కల్యాణ మహోత్సవంలో ఆలయ వ్యవస్థాపక అధ్యక్షులు చెవిరెడ్డి భాస్కర్రెడ్డి, చెవిరెడ్డి లక్ష్మీ దంపతులతో పాటు వందలాది మంది భక్తులు హాజరవుతారు.

**శాస్త్రోక్తంగా శ్రీరామ పట్టాభిషేకం :** శ్రీసీతారాముల కల్యాణోత్సవం ముగిసిన తరువాత శ్రీరాముని పట్టాభిషేకంను శాస్త్రోక్తంగా నిర్వహిస్తారు. ఆలయ అర్చకులు, వేద పండితులు, మంగళవాయిద్యాల నడుమ శ్రీరామ పట్టాభిషేక మహోత్సవం జరుగుతుంది. ఆలయం వద్ద జరిగే శ్రీరామ నవమి మహోత్సవాల్లో పాల్గొనే భక్తాదులందరికీ చక్కటి విందు భోజనంను ఆలయం వద్ద ఏర్పాటు చేశారు. అదే రోజు రాత్రి 7గంటల నుంచి శ్రీసీతా సమేత రామ లక్ష్మణులు హనుమంత వాహనంపై ఊరేగుతూ భక్తులకు దర్శనమిస్తారు. శ్రీరామ నవమి వేడుకలకు వచ్చే భక్తాదులు అందరికీ ఆలయం వద్ద వడపప్పు, పానకంను ప్రసాదంగా పంపిణీ చేయనున్నారు.



## ఈవీఎం గోడౌన్ త్రైమాసిక తనిఖీల్లో భాగంగా ఈవీఎం గోడౌన్ లను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

ప్రజా భూమి ప్రతినిధి రేణిగుంట.



జిల్లాకు సంబంధించి ఈవీఎంలను భద్రపరిచిన గోదాము వద్ద 24ఇ7 నిరంతరం నిఘా, పటిష్టమైన భద్రత ఉండాలని జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ వెంకటేశ్వర్ ఎస్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ఎన్నికల కమీషన్ ఆదేశాల మార్గదర్శకాలు ఆదేశాల మేరకు త్రైమాసిక తనిఖీల్లో భాగంగా తిరుపతి జిల్లా రేణిగుంట విమానాశ్రయం సమీపంలోని సెంట్రల్ వేర్ హౌసింగ్ గోడౌన్ నందు భద్రపరచబడిన ఈవీఎం స్ట్రాంగ్ రూమ్, సి డబ్ల్యూ సి గోదామును గురువారం రాజకీయ పార్టీ ప్రతినిధుల సమక్షంలో జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా గోదాములో భద్రపరిచిన ఈవీఎం యంత్రాలు బియులు, సియూలు, వివి ప్యాట్ లను, అక్కడి భద్రతా ఏర్పాట్లను, సీసీ కెమెరాలు, సీలింగ్ తదితరాలను జిల్లా కలెక్టర్ క్షుణ్ణంగా పరిశీలన చేసారు. అనంతరం ఈవీఎం గోడౌన్ రిజిస్టర్ నందు సంతకం చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీ కాళహస్తి ఆర్ డి ఓ భాను ప్రకాష్ , ఈవిఎం గోడౌన్ ఇంఛార్జి మరియు జి ఎన్ ,ఎస్ ,ఎస్ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ భరత్ నాయక్, ఎన్నికల సెల్ సూపరింటెండెంట్ వై రమేష్ బాబు, రాజకీయ పార్టీల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



## ఇండ్ల మధ్య సెల్ టవర్ ఏర్పాటు చేయొద్దు

### ఎయిర్ టెల్ సెల్ టవర్ ఏర్పాటుపై ఆందోళనకు దిగిన ధనలక్ష్మి నగర్ వాసులు



ప్రజాభూమీ ప్రతినిధి తిరుపతి రూరల్

ఇళ్ల మధ్య ప్రాణాంతకమైన ఎయిర్ టెల్ సెల్ టవర్ నిర్మాణాన్ని చేపట్ట వద్దని తిరుపతి రూరల్ మండలం గాంధీపురం ధనలక్ష్మి నగర్ వాసులు గురువారం ఆందోళనకు దిగారు. ఇండ్ల మధ్య సెల్ టవర్ నిర్మాణాన్ని చేపట్టవద్దని తాము ఎప్పటికీ జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్ వెంకటేశ్వర్ కు కూడా పి జి ఆర్ ఎస్ లో ఫిర్యాదు చేయడం జరిగిందని కాలనీవాసులు తెలిపారు. తమ విజ్ఞప్తులను వినతులను ఆవేదనను ఏమాత్రం పట్టించుకోకుండా ఎయిర్ టెల్ యాజమాన్యం నిబంధనలకు విరుద్ధంగా తమకు ఆపాయకరంగా సెల్ టవర్ ను ఏర్పాటు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ధనలక్ష్మి నగర్ లో సెల్ టవర్ ఏర్పాటు ను తక్షణ మానుకొని పక్షంలో కాలనీవాసులు ప్రతిఘటించవలసి ఉంటుందని హెచ్చరించారు. ఈ టవర్ కారణంగా గర్భిణీలు బాలింతలు వృద్ధులు అనారోగ్యానికి గురి అవుతారని ఆవేదన వ్యక్తం చేశారు. నిబంధనలకు విరుద్ధంగా సెల్ టవర్ ఏర్పాటు చేస్తున్నప్పటికీ అధికార యంత్రాంగం పట్టించుకోవడంలేదని దుయ్యబట్టారు. తక్షణం మా న్యాయమైన సమస్యను పరిష్కరించని పక్షంలో ప్రజాప్రతినిధులు, కాలనీవాసులతో ఆందోళనకు దిగవలసి ఉంటుందని హెచ్చరించారు.

## ప్రభుత్వం రైతు సంఘాల అభివృద్ధి కి ప్రోత్సాహం - ఏపిఎం

ప్రజా భూమి ప్రతినిధి నారాయణవనం



పేద రైతు సంఘాల అభివృద్ధి కి రైతు ఉత్పత్తి దారుల సంస్థ ద్వారా ప్రభుత్వం సహకారం అందిస్తుందని టి.ధనంజయ రెడ్డి పేర్కొన్నారు.ఎఫ్ పిఓ అధ్యక్షులు ఎన్.సింధూరి అధ్యక్షతన గురువారం నారాయణవనం ఎఫ్ పిఓ కార్యాలయంలో ఫార్మర్ ప్రొడ్యూసర్ ఆర్గనైజేషన్ లీడర్ల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతుల కోసం అమలు చేస్తున్న పథకాలను రైతులు ఉపయోగించు కొని మెరుగైన జీవనోపాదులు పొంది అభివృద్ధి చెందాలని తెలిపారు. రైతు ఉత్పత్తిదారుల సంఘాలద్వారా చిన్న, సన్నకారు రైతులు ఎఫ్పీఓలలో భాగస్వాములు కావడం ఆవశ్యమని తెలిపారు.అందుకు రైతు ఉత్పత్తిదారుల సంఘాల (ఖ్రీ+) ద్వారా రైతులకు విస్తృత అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు.ఎఫ్ పిఓ విత్తనాలు, పురుగుమందుల లైసెన్స్ పొంది వ్యాపారం చేసేందుకు మండల వ్యవసాయ అధికారి సహకారం అందించాలని కోరారు .ప్రభుత్వ రాయితి ద్వారా సరఫరా చేసే ఎరువులు, విత్తనాలు ఎఫ్పీఓలోని చిన్న, సన్నకారు రైతులందరికీ అందేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు.పంటల గిట్టుబాటు ధరల కోసం ఎఫ్పీఓ డిజిటల్ మార్కెటింగ్ విధానాలపై అవగాహన పొందాలన్నారు .రైతు ఉత్పత్తిదారుల సంఘాలకు ప్రభుత్వ సహాయంతో పాటు స్వంత ఆర్థిక వనరులతో కూడా అభివృద్ధి సాధించే దిశగా బ్యాంకులు రుణాలు పొంది ఇన్పుట్ అవుట్ ఫుట్ బిజినెస్ లు చేయాలని తెలియజేశారు. ఇంటిగ్రేటెడ్ ఫార్మింగ్ క్లస్టర్ ఏర్పాటు చేసి రాష్ట్ర,కేంద్ర ప్రభుత్వం సహకారంతో చిన్న తరహా పరిశ్రమలను ఏర్పాటు చేసి రైతుల ఆదాయం పెంచాలని సూచించారు.అందరు రైతుల ఉత్పత్తులు పెంచు కోనేందుకు వారికి కావలసిన యంత్రపరికరాలు, ఫీడ్, సీడ్స్, వ్యవసాయ పనిముట్లు,(స్ప్రేయర్స్, టార్పాలిన్స్,కల్లుడి వారి సహకారంతో పొందవచ్చు నని తెలిపారు. లైవ్లీ హుడ్ సర్వీస్ సెంటర్ ను ఏర్పాటు చేసి ప్రజలకు సేవలను అందు బాటులోకి తీసుకొని రావడం జరుగుతుందన్నారు. ఎఫ్ఈఓ కస్టమర్ హైరింగ్ సెంటర్ నిర్వహణకు ట్రాక్టర్, కేజీ వీల్స్, సీడ్ డ్రిల్లర్, ఫ్లవిశీగ్ మడకలు ఇండెంట్ ఇచ్చి ప్రభుత్వం ద్వార పొందినచో నాణ్యమైన సేవలు రైతులు పొందవచన్నారు.ఈ దిశగా ఎఫ్ పిఓ అభివృద్ధికి సంబంధిత అన్ని శాఖల అధికారులు సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు.పాడి పరిశ్రమ రుణాలు పొందిన రైతులు పశువులు కొనుగోలు చేసి పాలును బి ఎం సి యు కి పోసి దాని అభివృద్ధి కి సహకరించమని కోరారు. పశుసంవర్ధక శాఖ, ఉద్యాన మరియు వ్యవసాయ శాఖలో కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో రైతు ఉత్పత్తిదారుల సంస్థ అధ్యక్షులు సింధూరి, ఏపిఎం టి ధనుంజయ రెడ్డి, సిసి లు రాజేశ్వరి, నాగేంద్ర రావు, నిమ్మి, అరుణ్ కుమార్, అకౌంటెంట్ మల్లిక, ఐఎఫ్ సి సిఆర్ పిలు పాల్గొన్నారు.

# ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో గ్రామీణాభివృద్ధి

## తంబళ్లపల్లి నియోజకవర్గంలో రూ.4.20 కోట్ల పనులను పరిశీలించిన - జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్

### మార్చి 31లోపు అన్ని పనులు నాణ్యతగా పూర్తి చేయాలి



ప్రజాభూమి బ్యూరో మదనపల్లి గ్రామీణ ప్రాంతాల సమగ్రాభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉంది. ఉపాధి హామీ అనుసంధానం నిధులతో చేపట్టిన మౌలిక వసతుల పనులను వేగవంతం చేసి నిర్దిష్ట గడువులో పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ అధికారులను ఆదేశించారు. గురువారం ఉదయం తంబళ్లపల్లి మండలంలో జిల్లా కలెక్టర్ విస్తృత పర్యటన నిర్వహించి, సుమారు రూ.4.20 కోట్ల వ్యయంతో చేపట్టిన రోడ్లు, కాలువల నిర్మాణ పనులను ప్రత్యక్షంగా పరిశీలించారు. పనుల నాణ్యత, పురోగతిని సమీక్షిస్తూ సంబంధిత అధికారులకు పలు సూచనలు జారీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.... గ్రామీణ ప్రాంతాల్లో రహదారులు, డ్రైనేజీలు మరియు ఇతర మౌలిక సదుపాయాల అభివృద్ధి ద్వారా ప్రజలకు సౌకర్యవంతమైన జీవన విధానాన్ని అందించడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, ఈ దిశగా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ సూచించారు. పంచాయతీరాజ్ ఇంజినీరింగ్ శాఖ ఆధ్వర్యంలో గ్రామీణ రవాణా, డ్రైనేజీ, సిమెంట్ రోడ్ల అభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నామన్నారు. గత 45 రోజుల్లో జిల్లాలో రూ.37 కోట్ల అంచనాతో 92 కిలోమీటర్ల కొత్త రహదారుల నిర్మాణానికి పరిపాలనా అనుమతులు మంజూరు చేసినట్లు తెలిపారు. అన్ని పనులను నాణ్యత ప్రమాణాలతో మార్చి 31 లోపు పూర్తి చేయాలని స్పష్టం చేశారు. శ్రీనివాస కాలనీలో రూ.36 లక్షలతో నిర్మాణంలో ఉన్న సిమెంట్ రోడ్లు, డ్రైనేజీ పనులను, అలాగే తంబళ్లపల్లి ఆర్టీసీ బస్టాండ్ పరిసర ప్రాంతాల్లో రూ.35 లక్షలతో చేపట్టిన పనులను పరిశీలించి, పనులను వేగవంతం చేయాలని ఆదేశించారు. డ్రైనేజీ వ్యవస్థలో నీరు నిల్వ కాకుండా సజావుగా ప్రవహించేలా చూడాలని, ప్రతి ఇంటి పైప్ కనెక్షన్లు ప్రధాన డ్రైనేజీకి అనుసంధానం చేయాలని సూచించారు. అదేవిధంగా, డ్రైనేజీల్లో చెత్త చేరకుండా ఐరన్ మెష్ ఏర్పాటు చేయాలని తెలిపారు. బస్టాండ్ రోడ్డును 3.75 మీటర్ల నుండి 5.5 మీటర్లకు విస్తరించి ఇంటర్మీడియట్ రోడ్డు గా మార్చే ప్రతిపాదనలు సిద్ధం చేసి, త్వరిత గతిన పనులు ప్రారంభించాలని ఆదేశించారు. బస్సుల రాకపోకలకు ఎటువంటి అంతరాయం లేకుండా చర్యలు తీసుకోవాలని, చిన్నపాటి మరమ్మతులు కూడా వెంటనే పూర్తి చేయాలని సూచించారు. రైతుల ఆర్థికాభివృద్ధికి ఎఫ్‌పీవోలు: తంబళ్లపల్లి మండలంలోని రైతు ఉత్పత్తిదారుల పరస్పర సహాయ సంఘం (ఫ్రీూ) కేంద్రాన్ని కలెక్టర్ పరిశీలించారు. రైతుల ఆర్థికాభివృద్ధికి ఇటువంటి కేంద్రాలు కీలకమని పేర్కొన్నారు. రైతుల నుండి నేరుగా హార్టికల్చర్ పంటలను సేకరించి, గ్రేడింగ్, నాణ్యమైన ప్యాకింగ్ చేసి మార్కెటింగ్ చేయడం ద్వారా మధ్యవర్తుల ప్రమేయం తగ్గి రైతులకు మెరుగైన ధరలు లభిస్తాయని తెలిపారు. గ్రామీణ స్థాయిలో మరిన్ని ఎఫ్‌పీవోలను ఏర్పాటు చేసి రైతులను సమూహాలుగా బలోపేతం చేయాలని, తద్వారా వ్యవసాయ రంగానికి మరింత ఉత్సాహం చేకూరుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్ శాఖ ఈఈ చంద్రశేఖర్, హార్టికల్చర్ అధికారి సుభాషిని, డిపిఓ రాధమ్మ, తహసీల్దార్ శ్రీనివాసులు, ఎంఈఓ త్యాగరాజు, డీఈ మునిరాజా, జేఈ వెంకటరమణ, మండల అభివృద్ధి అధికారి తదితరులు పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వం లో గ్రామీణ రోడ్లకు మహర్దశ

- బి.ఎన్ కండ్రిగ సీసీ రోడ్డు ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే ఆదిమూలం
- బీటీ రోడ్డు నిర్మాణానికి రూ.75 లక్షలు మంజూరు
- మండలంలోని సర్పంచ్ లకు ఎమ్మెల్యే ఘన సన్మానం
- విబి జీ రామ్ జీ పై అవగాహన
- ప్రభుత్వ కార్యాలయంలో మొక్కలు నాటిన ఎమ్మెల్యే



ప్రజాభూమి ప్రతినిధి కేవీబీపురం

కూటమి ప్రభుత్వంలో గ్రామీణ రోడ్లకు మహర్దశ కలుగుతోందని ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం పేర్కొన్నారు.గురువారం ఉదయం బుచ్చి నాయుడు కండ్రిగ కు ఎమ్మెల్యే చేరుకొని ఉపాధి హామీ పథకం పల్లె పండుగ 2.0 ద్వారా నూతనంగా నిర్మించిన సిమెంట్ కాంక్రీట్ రోడ్డు ప్రారంభోత్సవం లో పాల్గొన్నారు.అనంతరం ఎంపీడీఓ కార్యాలయం లో ఏర్పాటు చేసిన సర్పంచ్ ల సన్మాన సభలో ఎమ్మెల్యే ఆదిమూలం పాల్గొని మండలంలోని సర్పంచ్ లను ఘనంగా సత్కరించారు.అనంతరం ఉపాధి హామీ పథకాన్ని విబి జీ రామ్ జీ గా మార్పు చేయడం పై ప్రజలకు అవగాహన కల్పించారు. విబి జీ రామ్ జీ పోస్టర్ లను ఎమ్మెల్యే ఆదిమూలం ఆవిష్కరించారు.అనంతరం కార్యాలయ ఆవరణలో ఎమ్మెల్యే మొక్కలు నాటి పచ్చదనం పరిశుభ్రత పై అవగాహన కల్పించారు.తదుపరి బి. ఎన్ కండ్రిగ లో నిర్మించనున్న బీటీ రోడ్డు ను ఎమ్మెల్యే పరిశీలించారు. ఈ బీటీ రోడ్డు నిర్మాణానికి ప్రభుత్వం రూ.75 లక్షల నిధులు మంజూరు చేసినట్లు ఎమ్మెల్యే వెల్లడించారు.పలు అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభోత్సవానికి విచ్చేసిన ఎమ్మెల్యే ఆదిమూలం పై మహిళలు పూల వర్షం కురిపిస్తూ.. మంగళ హారతులతో ఘన స్వాగతం పలికారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నిత్యం ప్రజల్లో ఉంటూ అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్ళు గా భావిస్తూ పనిచేస్తానని ఎమ్మెల్యే స్పష్టం చేశారు.తనకు ఎన్ని కుట్రలు, అవాంతరాలు ఎదురైనా తగ్గకుండా పని చేస్తానని ఎమ్మెల్యే ఆదిమూలం పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు ప్రజాప్రతినిధులు కూటమి పార్టీలకు చెందిన నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# పాఠ్యపుస్తకాల ముద్రణపై సమగ్ర విచారణ జరపాలి

### -లీకేజ్ చేసిన పబ్లిషర్లను బ్లాక్ లిస్టులో పెట్టాలి

### -పిడిఎస్ యూ జిల్లా అధ్యక్షులు బాబావలి




ప్రజాభూమి, హిందూపురం టౌన్

రాష్ట్రంలో ఇంటర్మీడియట్ పాఠ్యపుస్తకాల ముద్రణ వ్యవహారం పెద్ద కుంభకోణంగా మారిందని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు బాబావలి ఆరోపించారు. అధికారికంగా పుస్తకాలు ముద్రించక ముందే సాఫ్ట్ కాపీలు బయటకు రావడం వెనుక భారీ అవినీతి దాగి ఉందని తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా గురువారం బాబావలి మాట్లాడుతూ, 2026-27 విద్యా సంవత్సరానికి సంబంధించిన పాఠ్యపుస్తకాల ముద్రణ టెండర్లలో నిబంధనలు విస్మరించారని విమర్శించారు. కొందరు పెద్ద పబ్లిషర్లకు లాభం చేకూర్చడం విధంగా వ్యవహరించారని, సంబంధిత అధికారులకు భారీగా ముడుపులు చేరినట్లు అనుమానాలు వ్యక్తం చేశారు. తెలుగు అకాడూ నుంచి పబ్లిషర్లకు చేరిన సాఫ్ట్ కాపీలు కొద్ది రోజుల్లోనే కార్పొరేట్ కాలేజీల యాజమాన్యాలకు చేరడం పారదర్శకత లోపాన్ని స్పష్టం చేస్తోందన్నారు. గతంలో నిబంధనలు ఉల్లంఘించిన సంస్థను తిరిగి టెండర్లకు అర్హత కల్పించడం అత్యంత అనుమానాస్పదమని విమర్శించారు. విద్యావ్యవస్థలో ఇంత పెద్ద ఆరోపణలు వచ్చినప్పటికీ రాష్ట్ర విద్యాశాఖ స్పందించక పోవడం దురదృష్టకరమని పేర్కొన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి మొత్తం వ్యవహారంపై సమగ్ర విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. అక్రమాలకు పాల్పడిన పబ్లిషర్లకు కేటాయించిన టెండర్లను తక్షణమే రద్దు చేసి, లీకేజీలకు కారణమైన వారిని బ్లాక్ లిస్ట్ లో పెట్టి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. లేని పక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడుతామన్నారు. ఈ సమావేశంలో విద్యార్థి నాయకులు దిలీప్ కుమార్, హేమంత్, నజీర్, అనుదీప్, సందీప్, సురేష్, రాకేష్, బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

# పివికేకేలో ఈఏపి సెట్ కు ఉచిత శిక్షణ

ప్రజాభూమి, హిందూపురం టౌన్

అనంతపురంలో ఉన్న పీవీకేకే కళాశాలలో ఏ పీ సెట్ కు ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లు స్థానిక సప్తగిరి కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనాథ్ రెడ్డి, పరిపాలన అధికారి గంగిరెడ్డి తెలిపారు. ఇంటర్మీడియట్ ఎంపీసీ ద్వితీయ సంవత్సరం పరీక్షలు రాసిన విద్యార్థులు ఈఏపి రాయడానికి అర్హులన్నారు. పట్టణ, గ్రామీణ ప్రాంతాల విద్యార్థుల విద్యాభివృద్ధిని దృష్టిలో ఉంచుకొని పల్లె ఉమా జ్ఞాపకార్థం ఈ ఉచిత శిక్షణ నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. ఆసక్తి, అర్హత ఉన్న విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# శ్రీ మూలస్థాన ఎల్లమ్మ కుహుండీ ఆదాయం: రూ.7,37,674/- లు..!



ప్రజా భూమి ప్రతినిధి, చంద్రగిరి:

చంద్రగిరి గ్రామ దేవత శ్రీ మూలస్థాన ఎల్లమ్మ తల్లికి హుండీ ద్వారాభక్తులు వేసిన కానుకలు లెక్కించగా రూ" 7,37,674/లు, 12 గ్రాములు బంగారం, 12 గ్రాముల 500 మిల్లి వెండి వచ్చినట్లు ఆలయ ఈవో కె. మమత వెల్లడించారు. గురువారం తిరుపతి గ్రూప్ దేవాదాయ శాఖ అధికారి ఈ మునిశేఖర్ ఆధ్వర్యంలోఆలయ ఈవో కె మమత, ఆలయ చైర్మన్ మొక్కల చంద్రశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంక్ సిబ్బంది,పోలీస్ శాఖ, ఆలయ సిబ్బంది,హుండీ లెక్కింపులో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పాలకమండలి సభ్యులు మాచర్ల యోగానందం, వెంకటముని, గోపాల్ రెడ్డి,భారతి, ముని కృష్ణమ్మ నాయుడు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

# అనారోగ్యంతో బాధపడుతున్న తెలుగుదేశం మహిళకార్యకర్తను పరామర్శించిన ఎమ్మెల్యే.



ప్రజా భూమి ప్రతినిధి రేణిగుంట,

రేణిగుంట మండలం కరకంబాడి క్లస్టర్ ఇంచార్జ్ బుజ్జి నాయుడు సతీమణి గత కొన్ని రోజులుగా డైలాగ్స్ వ్యాధితో బాధపడుతుండడంతో గురువారం శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి ఆమెను పరామర్శించి, ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. మెరుగైన వైద్యం అందించేందుకు అవసరమైన అన్ని రకాల సహాయ సహకారాలు మన ప్రభుత్వం తరఫున అందిస్తామని హామీ ఇచ్చారు.కార్యకర్తల సంక్షేమమే మన ప్రథమ ప్రాధాన్యత అని తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ చెంచయ్య నాయుడు,సుబ్రహ్మణ్యం రెడ్డి, పాడి రాజేంద్ర, తెలుగుదేశం మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

# శ్రీకాళహస్తి బిజెపి మండల అధ్యక్షుడు కి ముచ్చివోలు రామాలయ కమిటీ సన్మానం



ప్రజాభూమి ప్రతినిధి శ్రీకాళహస్తి రూరల్:

శ్రీకాళహస్తి నియోజకవర్గం లోని ముచ్చువోలు గ్రామంలోని శ్రీ సీతారామ లక్ష్మణ హనుమత్ సమేత శ్రీ సీతారామ ఆలయ కమిటీ సభ్యులు శ్రీకాళహస్తి బిజెపి మండల అధ్యక్షుడు బాగిర్తి వెంకటేష్ ను ఘనంగా సత్కరించారు. ముచ్చివోలు గ్రామంలో నూతనంగా నిర్మించిన రామాలయ ప్రారంభోత్సవానికి, కుంభాభిషేక కార్యక్రమాల్లో , చుట్టుపక్కల గ్రామాల్లోని ప్రజలను హాజరుకావాలని వెంకటేష్ ప్రచారం చేశారు. ఆలయ ప్రారంభోత్సవ ,కుంభాభిషేక కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొనందుకుగాను ఆలయ కమిటీ సభ్యులు వెంకటేష్ ను సత్కరించారు .ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తీశ్వర దేవస్థాన ధర్మకర్తల మండల సభ్యులు మొక్కపాటి వెంకట్రామనాయుడు, బొక్కిసం రామయ్య, ఎర్రం నాయుడు, అమర్నాథ్ రెడ్డి ఆలయ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

# ఎమ్మెల్యే బాలయ్యకు లైఫ్ టైమ్ అవార్డు

### -పార్టీ శ్రేణులు, అభిమానుల సంబరాలు



ప్రజాభూమి, హిందూపురం టౌన్

ప్రముఖ కథానాయకులు, హిందూపురం శాసనసభ్యులు నందమూరి బాలకృష్ణకు లైఫ్ టైమ్ అచీవ్మెంట్ అవార్డు రావడంతో పార్టీ శ్రేణులు, అభిమానులు ఘనంగా సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే కార్యాలయంలో గురువారం వేడుకలు నిర్వహించారు. అభిమానులు కేక్ కట్ చేసి పరస్పరం తినిపించుకుంటూ ఆనందాన్ని వ్యక్తపరిచారు. టపాసులు పేల్చి ఉత్సాహంగా సంబరాలు నిర్వహించారు. బాలయ్య నటుడిగా తెలుగు సినీ రంగానికి అందించిన సేవలకు ఈ అవార్డు రావడం గర్వకారణమని పేర్కొన్నారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ, బాలయ్య తెరపై మాత్రమే కాకుండా నిజ జీవితంలోనూ హీరోగా నిలిచారని కొనియాడారు. క్యాన్సర్ రోగులకు సేవలు అందిస్తూ సేవాభావాన్ని చాటుతున్నారని పేర్కొన్నారు. ప్రజాప్రతినిధిగా, హిందూపురం ఎమ్మెల్యేగా ప్రజల అభిమానం పొందుతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వ్యక్తిగత కార్యదర్శులు, తెలుగుదేశం పార్టీ నాయకులు, నందమూరి అభిమానులు పాల్గొన్నారు.

# విజయవంతంగా మండల సాధారణ సర్వసభ సమావేశము



ప్రజాభూమి ప్రతినిధి కేవీబీపురం

మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయం నందు గురువారం నాడు మండల సాధారణ సర్వ సభ సమావేశం నిర్వహించడం జరిగింది. సమావేశం కు ఎంపీడీవో మాలతి , మండల తాసిల్దార్ తనూజ మరియు ఎంపీపీ ముని లక్ష్మీ నందకుమార్ అధ్యక్షత వహించడం జరిగింది. కార్యక్రమానికి మండలంలోని ప్రతి విభాగానికి సంబంధించిన అధికారులు మరియు పంచాయతీ సెక్రటరీలు మరియు మండలానికి సంబంధించిన ప్రతి గ్రామ సర్పంచులు అలాగే మండల విద్యాశాఖ అధికారులు, ఇరిగేషన్ మరియు ఆరోగ్యశాఖ మరియు ఆర్ అండ్ బి శాఖ శిశు సంక్షేమ శాఖ అధికారులు విచ్చేయడం జరిగింది. మండలంలోని వివిధ శాఖలోని సమస్యలు మరియు వాటిని ఎలా పరిష్కరించాలని విషయంపై కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఎంపీడీవో మాలతి మాట్లాడుతూ ఒక్కొక్క శాఖలోని అధికారులను మాట్లాడించి అభివృద్ధి మరియు వారి యొక్క ప్రణాళికలను గురించి తెలుసుకోవడం జరిగింది. ఆరోగ్య శాఖ విభాగంలో హెచ్ పి వి ఇంజక్షన్స్ మరియు ఉపాధి హామీ పనులకు వెళ్లే వారికి తగు సూచనలు ఇవ్వడం జరిగింది . మండల విద్యాశాఖ అధికారులు మాట్లాడుతూ మండలంలోని పిల్లల అభివృద్ధిపై మరియు జిఎఫ్ఎల్ఎన్ పదవ తరగతి నైపుణ్యాల గురించి వివరించడం జరిగింది. అటు తర్వాత ఐసిడిఎస్ వారు తమ పరిధిలోని గర్భిణీ స్త్రీలు ఎంతమంది ఉన్నారు వారికి పోషణ గురించి మరియు మండలంలోని వారి యొక్క పనితీరును వివరించడం జరిగింది. ఇకపోతే ఆర్ అండ్ బి శాఖ తమ పరిధిలోని సమస్యలను తీరుస్తామని హామీ ఇవ్వడం జరిగింది. ఇరిగేషన్ శాఖ మరియు హౌసింగ్ శాఖ తమ పరిధిలోని ప్రతి సమస్యను పరిష్కరిస్తూ ప్రజలకు అందుబాటులో ఉంటామని తెలపడం జరిగింది. అలాగే సర్పంచుల పదవీకాలం తీరడంతో మండల ఎంపీడీవో మాలతి మరియు తాసిల్దార్ తనూజ అలాగే మండల ఎంపీపీ శ్రీమతి ముని లక్ష్మీ నందకుమార్ వారి అందరిని మరియు వారి సేవలను అభినందిస్తూ శాలువాలతో సత్కరించడం జరిగింది.

# అడుసుపాలెం జగనన్న కాలనీలో పంట కాలవని, సందర్శించిన ఆర్డీవో భాను ప్రకాష్



ప్రజా భూమి ప్రతినిధి రేణిగుంట.

తిరుపతి జిల్లా రేణిగుంట మండలం, అడుసుపాలెం గ్రామంలోని జగనన్న కాలనీ లబ్ధిదారులు ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని శ్రీకాళహస్తి ఆర్డీఓ భాను ప్రకాష్ భరోసా ఇచ్చారు. గురువారం ఆయన రెవెన్యూ సిబ్బంది మరియు స్థానిక నాయకులతో



కలిసి సదరు లేఅవుట్‌ను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఆర్డీఓ మాట్లాడుతూ, కాలనీలో పంట కాలువ కారణంగా ప్లాట్లు కోల్పోతున్న 20 మంది లబ్ధిదారులను గుర్తించామని తెలిపారు. వీరికి ఎటువంటి అన్యాయం జరగకుండా, వెంటనే మరొకచోట ప్రత్యామ్నాయంగా ఇంటి స్థలాలను కేటాయించడం జరుగుతుందని ఆయన స్పష్టం చేశారు. స్థలాల గుర్తింపు ప్రక్రియను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ శ్యామ్ ప్రసాద్ , మండల రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ జయకృష్ణ, ఇరిగేషన్ఏఈ నాగరాజు,మండల సర్వేయర్ కరుణాకర్ విఆర్ఓ రామ్మూర్తి ,తెలుగుదేశం పార్టీ నాయకులు, సుబ్రహ్మణ్యం రెడ్డి తదితరులు పాల్గొని, లబ్ధిదారులకు ఎదురవుతున్న ఇబ్బందులను అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. బాధితులకు త్వరితగతిన న్యాయం చేయాలని వారు కోరారు.

# విద్యార్థులతో కలిసి అల్పాహారం చేసిన ఎమ్మెల్యే



ప్రజా భూమి ప్రతినిధి: శ్రీకాళహస్తి రూరల్

శ్రీకాళహస్తి మండలం, అక్కుర్తి గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలను స్థానిక ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి సందర్శించడం జరిగింది. పాఠశాలలోని మౌలిక సదుపాయాలను స్వయంగా పరిశీలించి, విద్యార్థులతో కాసేపు సరదాగా గడిపి వారి చదువుల గురించి అడిగి తెలుసుకున్నాను. అనంతరం, 'డొక్కా సీతమ్మ' మధ్యాహ్న భోజన పథకంలో భాగంగా విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. విద్యార్థులకు మెరుగైన వసతులు కల్పించడమే లక్ష్యంగా, రాబోయే విద్యా సంవత్సరం నాటికి పాఠశాలలో పలు అభివృద్ధి పనులను పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. ఇందులో భాగంగా 90 రోజుల గడువు నిర్దేశించుకుని, వచ్చే అకడమిక్ ఇయర్ ప్రారంభం నాటికి పాఠశాలలో ఆర్.ఓ ప్లాంట్ ఏర్పాటుతో పాటు, అదనపు గదులను అభివృద్ధి చేసి అందుబాటులోకి తీసుకొస్తాం. టిడిపి నాయకులు అధికారులు స్కూల్ ఉపాధ్యాయులు.ఇబ్బంది తదితరులు పాల్గొన్నారు

# మార్కాపురం మృతులకు సంతాపం తెలియజేసిన తలపా దామోదరం రెడ్డి

ప్రజాభూమి ప్రతినిధి :శ్రీకాళహస్తి టౌన్

మార్కాపురం జిల్లా, రాయవరం వద్ద జరిగిన బస్సు దుర్ఘటన మృతులకు ప్రగాఢ సానుభూతి తెలియజేసిన శ్రీకాళహస్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త తలపా దామోదరం రెడ్డి. తలపా దామోదరం రెడ్డి మాట్లాడుతూ మృతుల కుటుంబాలను ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకోవాలని, క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని రాబోవు రోజుల్లో ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి మండల అధ్యక్షులు సురేంద్ర రెడ్డి, రేణిగుంట మండలం అధ్యక్షులు రాహుల్ రాయల్ , శ్రీకాళహస్తి పట్టణ యువజన అధ్యక్షులు ఆంటోనీ, మునికృష్ణయ్య,మహేష్, భరణి, జోసెఫ్,నాగరాజు,భరణి, కృష్ణసాయి తదితరులు పాల్గొన్నారు





## విద్యార్థులకు ఉన్నత ప్రమాణాల విద్య అందించాలి



### జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ

మచిలీపట్నం/ ప్రజాభూమి ప్రతినిధి

జిల్లాలోని ప్రతి పాఠశాల విద్యార్థులకు ఉన్నత ప్రమాణాల విద్యతో పాటు మెరుగైన వాతావరణం కల్పించేందుకు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజి అధికారులను ఆదేశించారు.జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతుల అభివృద్ధి, విద్యా ప్రమాణాల పెంపు, విద్యార్థుల చేరికలు, ప్రత్యేక విద్యా కార్యక్రమాల అమలుపై జిల్లా కలెక్టర్ గురువారం మధ్యాహ్నం కలెక్టరేట్‌లోని తన ఛాంబర్‌లో విద్యా శాఖ అధికారులు, నియోజకవర్గ ప్రత్యేక అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహిం చారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో ఆటిజం సెంటర్లు, యోగ సదుపాయాలు, స్మార్ట్ కిచెన్లు, ఎక్సలెన్స్ సెంటర్ల ఏర్పాటు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకగా చేపట్టిన 'లెర్నింగ్ ఎక్సలెన్స్ ఇన్ ఆంధ్రప్రదేశ్' (లీప్) కార్యక్రమంలో భాగంగా అంతర్జాతీయ ప్రమాణాలతో పాఠశాలలను తీర్చిదిద్దాలని కలెక్టర్ సూచించారు. సమ్మిళిత విద్య, నైపుణ్యాభివృద్ధి, ఉపాధి ఆధారిత బోధన, పరిశోధన-సృజన, ప్రపంచ స్థాయి విద్యాప్రణాళిక అనే ఐదు అంశాల ప్రాతిపదికన ఈ స్కూళ్లను నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు.అలాగే ప్రాథమిక పాఠశాలల్లో విద్యార్థుల చేరికలు (ఎన్రోల్మెంట్) పెంచేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, ఇందుకోసం క్షేత్రస్థాయిలో తల్లిదండ్రులతో నేరుగా మాట్లాడి అవగాహన కల్పించాలని సూచించారు.పాఠశాలల అభివృద్ధిలో ఆయా స్కూళ్లలో చదివిన పూర్వ విద్యా ర్థులను గుర్తించి, వారిని అభివృద్ధి పనుల్లో భాగస్వామ్యం చేయాలని కలెక్టర్ అధికారులకు దిశానిర్దేశం చేశారు. సమావేశంలో డీఈవో యు వి సుబ్బారావు, సమగ్ర శిక్ష ఏపీసీ ఆర్ కుముదిని సింగ్, ఏపీఈడబ్ల్యూఐడిసి ఈఈ రాయన్న, నియోజకవర్గాల ప్రత్యేక అధికారులు డ్వామా పీడీ ఎన్ శివప్రసాద్ యాదవ్, మార్క్ఫెడ్ డిఎం మురళీ కిషోర్, మార్కెటింగ్ శాఖ ఏడి నిత్యానంద్, మెప్మా పీడీ సాయిబాబు, పశుసంవర్ధక శాఖ అధికారి చిననరసింహులు, ఐసిడిఎస్, సాంఘిక సంక్షేమ తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

## శ్రీరామ నవమి శుభాకాంక్షలు తెలిపిన రాజ్యసభ సభ్యులు సానా సతీష్ బాబు

అమరావతి ప్రజాభూమి ప్రతినిధి



శ్రీరామ నవమి పర్వదినాన్ని పురస్కరించుకుని ప్రజలందరికీ రాజ్యసభ సభ్యులు సానా సతీష్ బాబు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన ఒక ప్రకటన విడుదల చేస్తూ, శ్రీరాముడు సత్యం, ధర్మం, న్యాయం, కర్తవ్యనిష్ఠకు ప్రతీకగా నిలిచిన మహనీయుడని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ శ్రీరాముని ఆదర్శాలను జీవితంలో ఆచరిస్తే సమాజంలో శాంతి, సామరస్యాలు నెలకొంటాయని తెలిపారు. శ్రీరాముని జీవితం మనకు మార్గదర్శకమని ఆయన అన్నారు. కుటుంబ విలువలు, పెద్దల పట్ల గౌరవం, సమాజం పట్ల బాధ్యత వంటి లక్షణాలు ప్రతి ఒక్కరిలో పెంపొందాలని రాజ్యసభ సభ్యులు సానా సతీష్ బాబు ఆకాంక్షించారు.

## మత్స్యకార గ్రామాల్లో సౌర వెలుగులు



### ఎంపీ వల్లభనేని బాలశౌరి కృషి ఫలించింది

### రూ. 60 లక్షల సిఎస్ఆర్ నిధులతో 300 సోలార్ విద్యుత్ స్తంభాల ఏర్పాటు

మచిలీపట్నం ప్రజాభూమి( ప్రతినిధి)

మచిలీపట్నం పార్లమెంట్ సభ్యులు వల్లభనేని బాలశౌరి ప్రత్యేక చొరవతో తీరప్రాంత మత్స్యకార గ్రామాల్లో ఏళ్లనాటి చీకట్లు తొలగిపోయాయి. ఎంపీ బాలశౌరి వెచ్చించిన రూ. 60 లక్షల సిఎస్ఆర్ (CSR) నిధులతో ఏర్పాటు చేసిన 300 సౌర విద్యుత్ స్తంభాలు ఇప్పుడు మత్స్యకార కుటుంబాల జీవితాల్లో కొత్త వెలుగులు నింపుతున్నాయి.నాలుగు మండలాల్లో వెలిగిన దీపాలుఅవనిగడ్డ నియోజకవర్గంలోని నాగాయలంక, కోడూరు, అవనిగడ్డ మండలాలతో పాటు, పెడన నియోజకవర్గంలోని కృత్తివెన్ను మండల పరిధిలో ఉన్న మత్స్యకార గ్రామాల్లో ఈ సోలార్ లైట్లను ఏర్పాటు చేశారు. మారుమూల తీరప్రాంత గ్రామాల్లో సరైన వీధి దీపాలు లేక రాత్రి సమయాల్లో ప్రజలు పడుతున్న ఇబ్బందులను గమనించిన ఎంపీ యుద్ధ ప్రాతిపదికన నిధులు మంజూరు చేయించి ఈ ప్రాజెక్టును పూర్తి చేయించారు.తీరప్రాంత ప్రజల హర్షంసౌర విద్యుత్ స్తంభాల ఏర్పాటుతో రాత్రి వేళల్లో రాకపోకలకు ఆటంకం కలగడం లేదని, ముఖ్యంగా మహిళలు, పిల్లల భద్రతకు ఈ లైట్లు ఎంతో దోహద పడుతున్నాయని స్థానిక మత్స్యకారులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. నిత్యం ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పనిచేస్తూ, మత్స్యకార గ్రామాల్లో అభివృద్ధికి బాటలు వేస్తున్న ఎంపీ వల్లభనేని బాలశౌరి కి గ్రామస్తులు కృతజ్ఞతలు తెలియజేస్తున్నారు.

## తాళ్లపాలెంలో నూతన ఆక్వా షాపు ప్రారంభం

### రైతులకు హోల్ సేల్ ధరలకే ఫీడ్, మెడిసిన్

### ఆక్వా రైతుల సంక్షేమమే ధ్యేయంగా మురార వీర వసంత కుమార్ చొరవ

మచిలీపట్నం (ప్రజాభూమి) రూరల్




కృష్ణా జిల్లా మచిలీపట్నం రూరల్ పరిధిలోని తాళ్లపాలెం పంచాయతీలో ఆక్వా రైతులకు నాణ్యమైన సేవలు అందించే లక్ష్యంతో ఏర్పాటు చేసిన నూతన ఆక్వా షాపు అత్యంత ఘనంగా ప్రారంభించ బడింది. ప్రొపరేటర్ మురార వీర వసంత కుమార్ ఆధ్వర్యంలో ఈ కేంద్రాన్ని అందుబాటులోకి తీసుకువచ్చారు. తక్కువ ధరలకే నాణ్యమైన ఉత్పత్తులుప్రస్తుత పోటీ మార్కెట్‌లో ఆక్వా రైతులు ఎదుర్కొంటున్న పెట్టుబడి ఇబ్బందులను గమనించి, నాణ్యమైన 'అవంతి ఫీడ్' మరియు ప్రామాణికమైన ఆక్వా మెడిసిన్‌ను అత్యంత తక్కువ ధరలకే (హోల్ సేల్ రేట్లకే) అందించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. నాణ్యతతో కూడిన మేత, మందులను స్థానికంగానే తక్కువ ధరలకు అందించడం ద్వారా రైతులకు రవాణా ఖర్చులు తగ్గడంతో పాటు సాగు వ్యయం కూడా తగ్గుతుందని వారు పేర్కొన్నారు.రైతులు సద్వినియోగం చేసుకోవాలితాళ్లపాలెం మరియు పరిసర ప్రాంతాల ఆక్వా రైతులందరూ ఈ సువర్ణ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఆక్వా సాగులో మెరుగైన దిగుబడులు సాధించేందుకు అవసరమైన సలహాలు, సూచనలు కూడా ఇక్కడ లభిస్తాయని తెలిపారు.మరిన్ని వివరాలకు మురార వీర వసంత కుమార్,తాళ్లపాలెం, మచిలీపట్నం రూరల్.ఫోన్: 94904 42258కు సంప్రదించవచ్చని తెలిపారు.

## తిరుపతి ఎస్.ఐ.హెచ్.ఎం సిబ్బంది వేతన కష్టాలకు తెర

### పర్యాటక మంత్రి కందుల దుర్గేష్ చొరవతో రూ.84 లక్షల బకాయిలు విడుదల

### గత ప్రభుత్వ వైఖరితో 22 నెలలుగా నిలిచిన జీతాల సమస్య పరిష్కారంపై హర్షాతిరేకాలు

### సచివాలయంలో మంత్రి కందుల దుర్గేష్ ని కలిసి కృతజ్ఞతలు తెలిపిన టీచింగ్ మరియు నాన్-టీచింగ్ సిబ్బంది

### కూటమి ప్రభుత్వానికి, సీఎం చంద్రబాబునాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపిన సిబ్బంది



అమరావతి ప్రజాభూమి ప్రతినిధి

తిరుపతిలోని స్టేట్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హోటల్ మేనేజ్‌మెంట్ (ఎస్ఐహెచ్ఎం) సిబ్బంది సుదీర్ఘ కాలంగా ఎదుర్కొంటున్న వేతన సమస్యకు రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రివర్యులు కందుల దుర్గేష్ చొరవతో పరిష్కారం లభించింది. గత ప్రభుత్వ వైఖరితో 22 నెలలుగా పెండింగ్‌లో ఉన్న సుమారు రూ. 84 లక్షల వేతన బకాయిలను కూట మి ప్రభుత్వం విడుదల చేయడంతో సిబ్బంది హర్షం వ్యక్తం చేశారు. గురువారం వెలగపూడి సచివాలయంలోని మంత్రి ఛాంబ ర్‌లో సిబ్బంది ప్రతినిధులు మంత్రి కందుల దుర్గేష్ ను మర్యాదపూర్వకంగా కలిసి తమ సమస్యను మానవతా దృక్పథంతో పరిష్కరించినందుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

సిబ్బంది ఆవేదన - మంత్రి స్పందన:

గత రెండేళ్లుగా జీతాలు అందక తమ కుటుంబాలు తీవ్ర ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నాయని, ఈ విషయాన్ని గత నెలలో మంత్రి కందుల దుర్గేష్ దృష్టికి తీసుకువెళ్లగా ఆయన తక్షణమే స్పందించారని సిబ్బంది పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వ ప్రాధాన్యతలకు అనుగుణంగా ఉద్యోగుల సంక్షేమానికి కట్టుబడి త్వరితగతిన నిధులు విడుదలయ్యేలా కృషి చేసినందుకు మంత్రి కందుల దుర్గేష్ కి వారు ధన్యవాదాలు తెలిపారు.మంత్రి కందుల దుర్గేష్ ను కలిసిన వారిలో బోధనా సిబ్బంది తరపున లెక్చరర్ కె. శివరామకృష్ణ, లెక్చరర్ మరియు అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ ఎస్. భార్గవి, అలాగే నాన్-టీచింగ్ సిబ్బంది అకౌంట్స్ అసిస్టెంట్ సి. నరేష్, స్టోర్ అసిస్టెంట్ పి. జ్యోత్స్న దేవి తదితరులు ఉన్నారు. తమ కష్టాలను గుర్తించి అండగా నిలిచిన మంత్రి కందుల దుర్గేష్ కి, కూటమి ప్రభుత్వానికి, ప్రత్యేకించి సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కు, పర్యాటక శాఖ ఉన్నతాధికారులు అజయ్ జైన్, ఆమ్రపాలి కాట లకు ఎల్లప్పుడూ రుణపడి ఉంటామని ఈ సందర్భంగా వారు ఆనందం వ్యక్తం చేశారు.

### రాజమహేంద్రవరంప్రజా సమస్యల పరిష్కారంలో...

## అధికారులుగా తమదైన ముద్ర వేయాలి

### నూతనంగా బాధ్యతలు చేపట్టిన రాజమహేంద్రవరం కొవ్వూరు ఆర్డీవోలు ఆర్. శివరాముడు, కాకర ఆనందరావుకు మంత్రి కందుల దుర్గేష్ సూచన

### మంత్రి కందుల దుర్గేష్ ను మర్యాద పూర్వకంగా కలిసిన ఆర్డీవోలు...

### ప్రజలకు జవాబుదారీగా ఉంటూ పారదర్శక పాలన అందించాలని సూచించిన మంత్రి దుర్గేష్





ప్రజాభూమి ప్రతినిధి రాజమహేంద్రవరం

ప్రజా సమస్యల పరిష్కారంలో అధికారులుగా తమదైన ముద్ర వేయాలని ఇటీవల నూతనంగా నియమింపబడ్డ రాజమహేంద్రవరం, కొవ్వూరు ఆర్డీవోలకు మంత్రి కందుల దుర్గేష్ సూచించారు. ఇటీవల నూతనంగా రాజమ హేంద్రవరం ఆర్డీవోగా బాధ్యతలు చేపట్టిన ఆర్. శివరాముడు, కొవ్వూరు ఆర్డీవోగా నియమితులైన కాకర ఆనందరావు లు గురువారం రాజమహేంద్రవరంలోని క్యాంపు కార్యాలయంలో రాష్ట్ర పర్యాటక, సాం స్కృతిక, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రివర్యులు కందుల దుర్గేష్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ వారికి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఆర్డీవోలతో మంత్రి కందల దుర్గేష్ మాట్లాడుతూ.. మాట్లాడుతూ ప్రజలకు జవాబుదారీగా ఉంటూ పారదర్శకమైన పాలన అందించాలని సూచించారు. క్షేత్రస్థాయిలో ప్రజల తో మమేకమై, వారి సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ త్వరితగతిన పరిష్కరించడంలో తమదైన ముద్ర వేయాలన్నారు. రాజమహేంద్రవరం మరియు కొవ్వూరు డివిజన్ల పరిధిలో పెండింగ్‌లో ఉన్న పలు ప్రజా సమస్యలను, అభివృద్ధి పనులను మంత్రి దుర్గేష్ అధికారులకు వెల్లడిం చారు.. ప్రభుత్వ సంక్షేమ పథకాలు, సేవలు అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరేలా అధికార యంత్రాంగాన్ని సమన్వయం చేసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా నూతన బాధ్యతలు చేపట్టిన ఆర్డీవోలిద్దరికీ మంత్రి కందుల దుర్గేష్ అభినందనలు తెలుపుతూ, వారి విధి నిర్వహణలో విజయవంతం కావాలని ఆకాంక్షించారు.ప్రజా సేవే పరమావధిగా పనిచేయాలని సూచించారు.

## శ్రీరామనవమి శుభాకాంక్షలు తెలిపిన జిల్లా ఎస్పీ

ప్రజాభూమి ప్రతినిధి,తిరుపతి:-

తిరుపతి జిల్లా ప్రజలకు, పోలీస్ సిబ్బందికి, మీడియా ప్రతినిధులకు శ్రీరామనవమి పండుగ శుభాకాంక్షలు తెలియజేస్తూ, ఈ పవిత్ర పండుగ ప్రతి ఒక్కరి జీవితాల్లో ఆనందం, శాంతి, సౌభాగ్యం నింపాలని జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు ఆకాంక్షించారు.- పండుగను భక్తిశ్రద్ధలతో, శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలని, వదంతులను నమ్మకుండా పరస్పర సహకారంతో నిర్వహించుకోవాలని సూచించారు.- పండుగ సందర్భంగా దేవాలయాలు, ర్యాలీలు జరిగే ప్రాంతాల్లో విస్తృత భద్రతా ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. సీసీటీవీ, డ్రోన్ పర్యవేక్షణతో పాటు ప్రత్యేక బందోబస్తు ఏర్పాటు చేసినట్లు చెప్పారు.- అత్యవసర పరిస్థితుల్లో ప్రజలు వెంటనే డయల్ 112 కు సమాచారం అందించాలని కోరారు.- శ్రీరామనవమి పండుగను శాంతియుతంగా, సంతోషంగా జరుపుకోవాలని ఎస్పీ ఆకాంక్షించారు.

## వికాస ఆధ్వర్యంలో మార్చ్ 28న జాబ్ మేళా

### తూర్పుగోదావరి కలెక్టర్ కీర్తి చేకూరి

ప్రజాభూమి ప్రతినిధి రాజమహేంద్రవరం



వికాస ఆధ్వర్యంలో 28వ తేదీ శనివారం ఉదయం 9.30 గంటలకు రాజమహేంద్రవరం కలెక్టరేట్ పరిసరాల్లోని వికాస కార్యాలయం (బొమ్మూరు, హార్లిక్స్ ఫ్యాక్టరీ ఎదురుగా)లో జాబ్ మేళా నిర్వహించనున్నట్లుతూర్పుగోదావరి కలెక్టర్ కీర్తి చేకూరి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ అవకాశాన్ని నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు. ఈ జాబ్ మేళాలో ఎస్ఎస్‌సి, ఇంటర్, డిగ్రీ, ఐటీఐ, డిప్లొమా, బీటెక్, ఎంబిఏ ఉత్తీర్ణులైన 35 సంవత్సరాల లోపు అర్హులైన అభ్యర్థులకు ఇంటర్వ్యూలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఎంపికైన అభ్యర్థులకు నెలకు రూ.10 వేల రూపాయలు నుండి రూ.20 వేల రూపాయలు వరకు వేతనం తో పాటు అదనంగా ఇన్సెంటివ్లు కూడా అందించబడతాయని పేర్కొన్నారు. ఆసక్తి గల అభ్యర్థులు శనివారం ఉదయం 9 గంటలకు తమ అసలు సర్టిఫికెట్లతో పాటు జిరాక్స్ ప్రతులతో బొమ్మూరు కలెక్టర్ కార్యాలయం సమీపంలోని వికాస కార్యాలయం (హార్లిక్స్ ఫ్యాక్టరీ ఎదురుగా)లో హాజరు కావాలని వికాస ప్రాజెక్ట్ డైరెక్టర్ కె. లచ్చరావు ఒక ప్రకటనలో తెలిపారు.



## విద్యార్థులందరూ క్రమశిక్షణతో పట్టుదలతో కష్టపడి చదువుకోవాలి

### అప్పుడే ఉన్నత శిఖరాలుకు చేరుకుంటారు

### నందిగామ అడిషనల్ జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ జీ. వందన

ప్రజాభూమి నందిగామ :

నందిగామ పట్టణ నెహ్రూ నగర్ లో గల ఆంధ్రప్రదేశ్ వెల్ఫేర్ గురుకుల బాలికల పాఠశాల హాస్టల్ నందు నందిగామ మండల లీగల్ సర్వీస్ కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం సాయంత్రం ఏర్పాటుచేసిన న్యాయ విజ్ఞాన సదస్సులో విద్యార్థులలో ఉద్దేశించి జడ్జి మాట్లాడుతూ భావితరాలకు, భవిష్యత్తు తరాలకు పునాదులైన విద్యార్థులైన మీరు ఉన్నతమైన ఆశయాలతో కష్టపడి క్రమశిక్షణతో ఉత్తీనతను సాధించి ఉన్నతమైన స్థాయిలో ఉండాలని అప్పుడే మీ తల్లిదండ్రుల యొక్క ఉపాధ్యాయుల యొక్క ఆశయాలు నెరవేరుతాయి అని పేర్కొంటూ,బాలికలకు చట్టాలపై అవగాహన కల్పించారు. విద్యార్థులకు ఉన్నటువంటి నైపుణ్యత పై పరీక్షించి సంతృప్తికరమైన అనంతరం హాస్టల్ పరిసరాలను పరిశీలించి మెరుగైన వసతులు కల్పించాలని ఇన్చార్జి ప్రిన్సిపాల్ ని కోరినారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి అద్దంకి మణిబాబు, భారత్ కౌన్సిల్ సభ్యులు వేల్పుల కిషోర్, అడిషనల్ గవర్నమెంట్ ప్లీడరు గుర్రాల వెంకటరత్నం. ఇంచార్జ్ ప్రిన్సిపాల్ సుజాత ఉపాధ్యాయులు,పాల్గొన్నారు.

## న్యాయవాదుల కేసులను పురోగతిని సమీక్షించిన జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి సీనియర్ సివిల్ జడ్జ్ ఎన్. శ్రీలక్ష్మి



ప్రజా భూమి ప్రతినిధి రాజమహేంద్రవరం

తూర్పు గోదావరి జిల్లా న్యాయ సేవాధికార సంస్థలో గురువారం 9వ అదనపు జిల్లా జడ్జి ఎమ్. మాధురి , జిల్లా న్యాయ సేవాధి కార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి ఎన్. లక్ష్మి ఆధ్వర్యంలో జిల్లా న్యాయ సేవాధికార ప్యానల్ న్యాయవాదులు, డిఫెన్స్ కౌన్సిల్ న్యాయవాదులతో మానిటరింగ్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సంద ర్భంగా వివిధ కేసులలో ఉచిత న్యాయ సహాయం అందిం చేందుకు నియమించబడిన న్యాయవాదులతో ఆయా కేసుల పురోగతిని సమీక్షించారు. కేసుల పరిష్కారాన్ని వేగవంతం చేయాలని, సంబంధిత సమస్యలు ఏవైనా ఉన్నట్లయితే వెంటనే జిల్లా న్యాయ సేవాధికార సంస్థ దృష్టికి తీసుకురావాలని సూచించారు.అలాగే క్రిమినల్ కేసులకు సంబంధించిన బెయిల్ అర్జీల స్థితిగతులపై కూడా సమగ్రంగా వివరాలు తెలుసుకున్నారు.



## మచిలీపట్నంలో అక్రమ నిర్మాణాలకు అడ్డెక్కడ





### ప్లాన్ అప్రూవల్ కూడా లేని నిర్మాణాలు ఆపేదెవరు

మచిలీపట్నం/ ప్రజాభూమి ప్రతినిధి

మచిలీపట్నం జనసేన పార్టీ ముఖ్య నాయకుల వింత పోకడ సచివాలయ సిబ్బందికి తలనొప్పిగా మారింది. జనసేన పార్టీ అధికారంలోకి రాకముందు గత ప్రభుత్వంపై అనేక విమర్శలు చేశారు. రాజకీయ నాయకులు న్యాయం, ధర్మం గా ఉండాలని వైసీపీ నాయకులకు హితవు పలికారు. ఎన్నికలలో కూటమి ప్రభుత్వంతో జతకట్టి అధికారంలోకి వచ్చాక జనసేన పార్టీ ముఖ్య నాయకులు ఇప్పుడు స్వరం మార్చుకు న్నారు. ప్రభుత్వం ఆదేశాలను తుంగలో తొక్కు తున్న వారికి మద్దతు పలుకుతూ తీవ్ర విమర్శ లకు గురవుతున్నారు.మచిలీపట్నం 10వ డివిజన్ లో నగరపాలక సంస్థ ప్లాన్ అనుమతు లు లేకుండా కమర్షియల్ గా ఓ ఇంటి నిర్మాణం చేపడుతున్నారు. సచివాలయ సిబ్బంది ఇంటి నిర్మాణానికి ప్లాన్ అప్రూవల్ తీసుకోవాలని సూచించారు. అనంతరం నిర్మాణం చేసుకోవాలని కోరారు. ప్రభుత్వం నిబంధనలను బేఖాతరు చేస్తూ, అధికారుల ఆదేశాలను పట్టించుకోకుండా ఒంటె ఎద్దు పోకడ తో నిర్మాణం చేస్తున్నారు. నిర్మాణాన్ని వెంటనే ఆపాలని సచివాలయం సిబ్బంది చెప్పడంతో ఇంటి యజమాని మచిలీపట్నం జనసేన పార్టీ ముఖ్య నాయకునికి ఫోన్ చేశారు. దీనితో నిర్మాణా స్థలానికి చేరుకున్న జనసేన పార్టీ ముఖ్య నాయకుడు సచివాలయ సిబ్బందినీ చూసి చూడనట్టుగా వ్యవహరించాలన్నారు. ఆ నాయకుడు, నిర్మాణా నికి ఎటువంటి అనుమతులు తీసుకోవాల్సిన అవసరం లేదని తేల్చి చెప్పటం వివాదాస్పదంగా మారింది.అధికారులు ఒకవైపు నగర పాలక సంస్థకు ఆదాయం రావాలని పన్నులు వసూలు చేస్తున్నారు. అలానే ఇంటి నిర్మాణానికి అనుమతులు తీసుకుంటే నగరపాలక సంస్థకు ఆదాయం వస్తుంది. నగర పాలక సంస్థ ఆదాయానికి గండి కొట్టి నిర్మాణం చేపట్టే వారికి జనసేన పార్టీ మద్దతు ఇవ్వడంపై తీవ్ర దుమారం రేగుతోంది.

జనసేన అధికారం లేనప్పుడు వైసీపీ నాయకులు పై న్యాయం, ధర్మం గురించి మాట్లాడిన మాటలు ఇప్పుడు ఏమయ్యాయి అంటున్నారు స్థానికులు. అలానే అదే డివిజన్ (10 డివిజన్) సుకర్లాబాద్ లో మత పెద్ద ఒకరు మున్సిపల్ స్థలాన్ని ఆక్రమించి షాప్ నిర్మాణం చేస్తుండగా జనసేన పార్టీ ఇంచార్జ్ దగ్గరుండి నిర్మాణానికి మద్దతు ఇచ్చాడు. ఈ విషయంలో కూడా సచివాలయ అధికారులను అటువైపుకు వెళ్ళవద్దని చెప్పి నిర్మాణాన్ని పూర్తి చేశారు. ఇలా జనసేన పార్టీ ముఖ్య నాయకుల దగ్గర నుండి 10 డివిజన్ ఇన్చార్జి వరకు అక్రమ నిర్మాణాలను చేసే వారికి మద్దతు ఇవ్వటం గమనార్హం . ఇప్పటికైనా అధికారులు స్పందించి నగర పాలక సంస్థ ఆదాయం కు చెక్ పెట్టి నిర్మిస్తున్న అక్రమ నిర్మాణాన్ని ఆపి నగరపాలక సంస్థ ప్లాన్ అప్రూవల్ తీసుకోవాలని, గతంలో నగర పాలక స్థలంలో నిర్మించిన అక్రమ కట్టడంపై చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. ఇదే విధంగా అక్రమ నిర్మాణాలకు ఆక్రమణలకు మద్దతు పలికితే నగరంలో జనసేన పార్టీకి మైనస్ అవుతుంది.


Printed by MOHANEESWAR PUBLICATIONS Published by ANKIREDDYPALLE RAMAMOHAN REDDY on behalf of ANKIREDDYPALLE RAMAMOHAN REDDY , printed at West Godavari and published at D. No.11-12-124, Nawabpetcolony,3rd Division, Eluru editor ANKIREDDYPALLE RAMAMOHAN REDDY .RNI NO:APTEL/25/A1219.cell:9502116677.

## శ్రీ మూలస్థాన ఎల్లమ్మకు హుండీ ఆదాయం రూ"7,37,674..!



ప్రజాభూమి ప్రతినిధి – చంద్రగిరి

చంద్రగిరి గ్రామ దేవత శ్రీ మూలస్థాన ఎల్లమ్మ తల్లికి హుండీ ద్వారాభక్తులు వేసిన కానుకలు లెక్కించగా రూ" 7,37,674/లు, 12 గ్రాములు బంగారం, 12 గ్రాముల 500 మిల్లి వెండి వచ్చినట్లు ఆలయ ఈవో కె. మమత వెల్లడించారు. గురువారం తిరుపతి గ్రూప్ దేవాదాయ శాఖ అధికారి ఈ మునిశేఖర్ ఆధ్వర్యంలోఆలయ ఈవో కె మమత, ఆలయ చైర్మన్ మొక్కల చంద్రశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంక్ సిబ్బంది, పోలీస్ శాఖ, ఆలయ సిబ్బంది, హుండీ లెక్కింపులో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పాలకమండలి సభ్యులు మాచర్ల యోగానందం, వెంకటముని, గోపాల్ రెడ్డి,భారతి, ముని కృష్ణమ్మ నాయుడు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

## నూజివీడు ఎక్సైజ్ కార్యాలయంపై ఆకస్మిక తనిఖీ

### నిబంధనలు కచ్చితంగా పాటించాలని హెచ్చరిక



ప్రజాభూమి ప్రతినిధి – ఆగిరిపల్లి

ఈరోజు నూజివీడు ప్రొహిబిషన్ & ఎక్సైజ్ సర్కిల్ కార్యాలయాన్ని ఏలూరు జిల్లా ప్రొహిబిషన్, ఎక్సైజ్ అసిస్టెంట్ కమిషనర్ శ్రీ కె.వి.ఎన్. ప్రభు కుమార్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఇది సాధారణ తనిఖీలో భాగమేనని తెలిపారు. తనిఖీ అనంతరం మద్యం వ్యాపారస్తులతో సమావేశం నిర్వహించి, ప్రభుత్వ నిబంధనలు కచ్చితంగా పాటించాలని సూచించారు. ఎంఆర్‌పీ కంటే అధిక ధరలకు విక్రయాలు చేయకూడదని, ధరల పట్టికలను స్పష్టంగా ప్రదర్శించాలని ఆదేశించారు. నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## బంగారు భవితకు నిలయాలుగా అంబేద్కర్ గురుకులాలు

- కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా అంబేద్కర్ గురుకులాల్లో విద్య బోధనా, మెరుగైన సౌకర్యాలు
- విద్యార్థుల విద్య, ఆరోగ్యం, భద్రతపై ప్రత్యేక శ్రద్ధ
- మంత్రి డా.డోలా బాల వీరాంజనేయస్వామి
- అంబేద్కర్ గురుకులాల్లో 5వ తరగతి, జూనియర్ ఇంటర్ ప్రవేశ పరీక్ష ఫలితాలు విడుదల చేసిన మంత్రి డా.స్వామి

ప్రజాభూమి ప్రతినిధి – అమరావతి

డా.బి.ఆర్ అంబేద్కర్ గురుకులాల్లో 5వ తరగతి, జూనియర్ ఇంటర్ ప్రవేశ పరీక్ష (BRAGCET 2026) ఫలితాలు గురువారం వెలగపూడి సచివాలయంలో రాష్ట్ర సాంఘిక సంక్షేమశాఖ మంత్రి డోలా బాల వీరాంజనేయస్వామి విడుదల చేశారు. 2026 – 27 విద్యాసంవత్సరానికి 5వ తరగతిలో ఖాళీగా ఉన్న 15,020 సీట్లు, జూనియర్ ఇంటర్ లో 13,840 సీట్లకు 01.03.2026 ప్రవేశ పరీక్ష నిర్వహించారు. వీటితో పాటు 6,7,8,9,10 తరగతుల్లో ఖాళీలకు 08.03.2026 వ తేదీన పరీక్ష నిర్వహించారు. 5 తరగతి నుంచి ఇంటర్మీడియట్ వరకు ప్రవేశాల కోసం మొత్తం 1,15,313 విద్యార్థులు దరఖాస్తు చేసుకోగా 1,01,799 విద్యార్థులు పరీక్షకు హాజరయ్యారు. గురువారం విడుదల చేసిన ఫలితాల్లో వీరిలో 88.27 శాతం ఉత్తీర్ణత సాధించారు. ఫలితాల విడుదల చేసిన అనంతరం మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి మాట్లాడుతూ.. అడ్మిషన్లకు పెద్ద మొత్తంలో దరఖాస్తులు రావడం అంబేద్కర్ గురుకులాలపై విద్యార్థులు, తల్లిదండ్రులకున్న నమ్మకం, విశ్వాసానికి నిదర్శనం. కూటమి పాలనలో పేద విద్యార్థుల బంగారు భవితకు నిలయాలుగా అంబేద్కర్ గురుకులాలు మారాయి. కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా అంబేద్కర్ గురుకులాల్లో నాణ్యమైన విద్య బోధనా, మెరుగైన సౌకర్యాలు కల్పిస్తున్నాం. రాష్ట్రంలో ఐఐటీ, నీట్ ఎక్సలెన్సీ సెంటర్లు 3 నుంచి 10 కి పెంచాం. ఐఐటీ, నీట్ లో తృటిలో అర్హత కోల్పోయిన వారికి లాంగ్ టర్మ్ కోచింగ్ ఇస్తున్నాం. గురుకుల్లాలో ఇంటర్ విద్యార్థులకు ఎంసెట్, నీట్ తో పాటు దేశంలో, రాష్ట్రంలో ప్రసిద్ధ యూనివర్సిటీలు, విద్యాసంస్థలకు దరఖాస్తులు చేయించి వాటిలో సీట్లు సాధించడమే లక్ష్యంగా ప్రోత్సహిస్తున్నాం. గురుకులాల్లో విద్యార్థుల విద్య, సంక్షేమం, ఆరోగ్యం, భద్రతపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రత్యేక శ్రద్ధ పెట్టారని అన్నారు. సీట్లు సాధించిన విద్యార్థులు క్రమశిక్షణతో కష్టపడి చదివి భవిష్యత్తులో ఉన్నత స్థానాలకు ఎదిగి పాఠశాలకు, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి ఆకాంక్షించారు.

## 'సదరం' సర్టిఫికేట్ల కోసం దరఖాస్తుల వెల్లువ

ప్రజాభూమి ప్రతినిధి – అమరావతి

వైకల్య నిర్ధారణ పరీక్షల కోసం 57,452 మంది 'సదరం సర్టిపికేట్ల కోసం దరఖాస్తు చేశారు. మొత్తం 110 ఆసుపత్రుల్లో మార్చి 30 నుంచి మే నెలాఖరు వరకు 80,653 మందికి పరీక్షలు చేసేందుకు స్లాట్ బుకింగ్ కోసం బుధవారం నుంచి అవకాశమివ్వగా గురువారం సాయంత్రం వరకు 57,452 దరఖాస్తులు వచ్చాయి. ఇందులో 41వేల మంది తొలిసారిగా దరఖాస్తు చేసిన వారు ఉన్నారని డైరెక్టర్ ఆఫ్ సెకండరీ హెల్త్ ఖ. దీ. చీ. చక్రధరబాబు వెల్లడించారు. మిగిలిన వారు గతంలో వైకల్య నిర్ధారణ పరీక్షలకు హాజరై ఫలితాలపై అప్పీలు చేసుకున్నారని చెప్పారు. దరఖాస్తు చేసుకున్న వారికి ఈ నెల 30 నుంచి మే నెలాఖరు వరకు నిర్దేశించిన తేదీల్లో వైద్య పరీక్షలను రాష్ట్రంలో ఎంపిక చేసిన 110 అసుపత్రుల్లో పరీక్షలు జరుపుతామని తెలిపారు. వైద్యుల అందుబాటు, ఇతర కారణాల దృష్ట్యా ప్రతి సోమవారం లేదా మంగళవారం మాత్రమే అసుపత్రుల్లో పరీక్షలు జరుగుతాయని వెల్లడించారు.

**అప్పీళ్ళ విషయంలో...**

అప్పీళ్ళ చేసుకునే విధానంలో ఈ సారి కొత్త విధానాన్ని అధికారులు అమలుచేస్తున్నారు. అప్పీళ్లు చేసుకునే వారు ఆన్లైన్లో తొలుత పొందిన పూర్వ ఐడిని ఆసుపత్రులకు వెళ్లి తొలగింపచేసుకుని, ఆన్లైన్లో మళ్ళీ దరఖాస్తు చేసుకునే అవకాశాన్ని కల్పించారు. దీనివల తొలిసారిగా దరఖాస్తు చేసుకునే వారికి 'స్లాట్' బుకింగ్‌లో ప్రాధాన్యం పెరిగింది ఇంతకు ముందు అప్పీల్ చేసుకునే వారికి అంతకు ముందు జనరేటు అయిన ఐడీవల్ల స్లాట్ బుకింగ్లో ప్రాధాన్యం పొందుతూ వచ్చారు.

**'కొత్త 'సాఫ్ట్వేర్'తో అప్లికేషన్ ప్రాసెసింగ్ లో పెరిగిన వేగం**

సదరం సర్టిఫికెట్ల జారీ కోసం కొత్తగా రూపొందించిన సాఫ్ట్వేర్ వల్ల అప్లికేషన్ ప్రాసెసింగ్లో వేగం పెరిగింది. చివరిగా 2025 డిసెంబరు 31వ తేదీ వరకు మాత్రమే 'స్లాటు' విడుదల చేశారు తరువాత మళ్లీ స్లాటు బుకింగ్ కు ఇ ప్పుడే ప్రభుత్వం అవకాశాన్ని కల్పించింది. మరోవైపు దివ్యాంగుల సంక్షేమం కోసం సదరం సర్టిఫికెట్ల జారీ ప్రక్రియలో కూటమి ప్రభుత్వం విప్లవాత్మక మార్పులు తెచ్చింది. 21 రకాల వైకల్య ధ్రువీకరణ పత్రాలను ఇవ్వనున్నారు. ఇందులో కొత్తగా కలిపిన 5 రోగాలు (అమ్మ దాడి బారితులు, స్పీచ్ అండ్ లాంగ్వేజ్ డిసేయిలిటీ, స్పెసిఫిక్ లెర్నింగ్ డిసేబిలిటీ, ఆటిజం, స్పెక్ట్రమ్ మల్టీపుల్ డిసేబిలిటీస్) ఉన్నాయి మిగిలిన వాటితోపాటు హీమోఫీలియా, తలసేమియా వంటి వ్యాధులకు కూడా ద్వారానే సర్టిఫికెట్లు జారీచేయనున్నారు.

**లోకోమోటార్ కేటగిరిలో అత్యధిక దరఖాస్తులు!**

నడవడంలో సమస్య, కాళ్లు లేదా చేతులు సరిగ్గా లేకపోవడం, (లోకోమోటార్–ఓహెచ్) కేటగిరిలో అత్యధికంగా 31వేలు, వినికిడి లోపం కేటగిరిలో 8వేలు, కశీటి చూపు సమస్యతో వచ్చిన దరఖాస్తులు 6వేల వరకు ఉన్నాయి. తరువాత మందబుద్ధి, మానసిక వ్యాధుల కేటగిరిలో దరఖాస్తులు ఎక్కువగా వచ్చాయి.

**అత్యధికంగా కడప జిల్లాలో దరఖాస్తులు రాక**

అత్యధిక దరఖాస్తు కడప జిల్లాలో 3,240 గుంటూరు– 3,034 పల్నాడు జిల్లాలో 2,860, చిత్తూరు జిల్లాలో 2733, తిరుపతి జిల్లాలో 2730 చొప్పున దరఖాస్తులు వచ్చాయి తక్కువగా పోలవరం జిల్లాలో 251 మన్యం– 522, అల్లూరి సీతారామరాజు జిల్లాలో 812, మార్కాపురం జిల్లాలో 870, బాపట్ల జిల్లాలో 900 చొప్పున దరఖాస్తులు ఇప్పటివరకు వచ్చాయి

## శ్రీరామనవమి వేళ ఆగిరిపల్లి దేవాలయాల్లో కళ్యాణోత్సవాల సందడి



ప్రజాభూమి ప్రతినిధి – ఆగిరిపల్లి

శ్రీరామనవమి పండుగను పురస్కరించుకొని ఆగిరిపల్లి మండలంలోని రామాలయాలు భక్తి శోభతో కళకళలాడేందుకు సిద్ధమయ్యా యి. మండల వ్యాప్తంగా ఉన్న రామాలయా ల్లో స్వామివారి కళ్యాణోత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు ప్రత్యేక ఏర్పాట్లు పూర్తి చేశారు. ఆలయాలను శుభ్రపరిచి, అలంకరణలు చేసి భక్తులకు సౌకర్యాలు కల్పిస్తున్నారు. ఇదిలా ఉండగా, ఆగిరిపల్లి గ్రామంలోని విజయవాడ రోడ్డులో ఉన్న శ్రీ అభయ కోదండరామాలయంలో కళ్యాణోత్సవానికి సంబంధించిన కార్యక్రమాలు ఇప్పటికే ప్రారంభమయ్యాయి. గురువారం పసుపు కొట్టే కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. శుక్రవారం జరిగే శ్రీ సీతారాముల కళ్యాణోత్సవానికి భారీగా భక్తులు తరలివచ్చి అన్న ప్రసాదం స్వీకరించవల సిందిగా ఆలయ నిర్వాహకులు తెలిపారు.

## ముద్రగడ నివాసంలో వైసిపి రాజకీయ నాయకులు భేటీ



ప్రజా భూమి ప్రతినిధి – కిర్లంపూడి

కిర్లంపూడి లోని మాజీ మంత్రి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పీఏసీ సభ్యులు ముద్రగడ పద్మనాభం నివాసానికి మాజీ మంత్రి సీనియర్ నాయకులు అంబటి రాంబాబు, వైఎస్ఆర్సీపీ రాష్ట్ర యువజన విభాగం అధ్యక్షులు జక్కంపూడి రాజా విచ్చేశారు. ఈ సందర్భంగా వారు ముద్రగడ పద్మనాభం ని వారి అబ్బాయి ముద్రగడ గిరిబాబు ని మర్యాద పూర్వకంగా కలిసి పలు అంశాలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో ప్రత్తిపాడు నియోజకవర్గ వైఎస్ఆర్సీపీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, పార్టీ శ్రేణులు భారీ సంఖ్యలో తరలివచ్చి పాలుపంచు కున్నారు. నాయకుల రాకతో ముద్రగడ నివాసం వద్ద సందడి నెలకొంది.

## రూ.2000కే పైప్‌లైన్ గ్యాస్ కనెక్షన్

### ఖర్చు తగ్గింపు, సురక్షిత వినియోగానికి అధికారుల పిలుపు

ప్రజాభూమి ప్రతినిధి – ఆగిరిపల్లి

ఆగిరిపల్లి మండల ప్రజలు భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని సాంప్రదాయ సిలిండర్ ( పిఎన్జి/ ఎల్పిజి) గ్యాస్ వినియోగం నుంచి పైప్‌లైన్ నేచురల్ గ్యాస్ ( పిఎన్జి) కనెక్షన్‌లకు మారాలని సబ్ కలెక్టర్ సూచించారు. ఈ మేరకు ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలని ఎంపీడీవో అబ్దుల్ సలాం, ఎమ్మార్వో పి.ఎన్.వి ప్రసాద్‌తో పాటు మండల స్థాయి అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ప్రస్తుతం మెగా డ్రైవ్‌లో భాగంగా కేవలం ?2000కే పి ఎన్ జి గ్యాస్ కనెక్షన్ అందిస్తున్నామని, ప్రతి కుటుంబం ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు. పైప్‌లైన్ గ్యాస్ వల్ల సిలిండర్ బుకింగ్, రవాణా ఇబ్బందులు లేకుండా నిరంతర గ్యాస్ సరఫరా లభిస్తుందని, లీకేజీ ప్రమాదాలు తక్కువగా ఉండి సురక్షితంగా వినియోగించుకోవచ్చని తెలిపారు. అలాగే సిలిండర్ మార్పిడి ఖర్చులు తగ్గడంతో గృహ వ్యయాల్లో గణనీయమైన ఆదా సాధ్యమవుతుందని పేర్కొన్నారు. పిఎన్ జి వినియోగం ద్వారా సమయం, డబ్బు రెండూ ఆదా అవుతాయని, ఆధునిక జీవనశైలికి ఇది మరింత అనుకూలమని అధికారులు వివరించారు.

## వెంకటాయపాలెం పాఠశాలలో వినాయక, సరస్వతీదేవిల విగ్రహాలు ఆవిష్కరణ

### దాతలకు నేతల చేతులు మీదుగా సత్కారం






ప్రజాభూమి ప్రతినిధి – రామచంద్రపురం

రామచంద్రపురం మండలం వెంకటాయపాలెం మెయిన్ గ్రామంలో గల మండల ప్రజా పరిషత్ ఆదర్శ ప్రాథమిక పాఠశాల నందు హైదరాబాద్ కు చెందిన దాతలు పత్తి నవికాంత్, వెంకటలక్ష్మి దంపతులచే పాఠశాల ఆవరణలో వినాయకుడు, సరస్వతీ దేవిల మందిర నిర్మాణము, విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ఈమేరకు గురువారం ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ యల్లమిల్లి సతీష్ కుమారి , ఎంపీటీసీ సభ్యురాలు కనితి వెంకటేశ్వరి రాంబాబు, మండల విద్యాశాఖ అధికారులు ఎం .శ్రీనివాస్ , వి.నాగేశ్వరి , పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి.. వీరభద్ర రావు , సిబ్బంది ఎస్.ఎం.సి.సభ్యులు, హై స్కూల్ సిబ్బంది, విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమం అనంతరం దాతలకు గ్రామ సర్పంచ్ సతీష్ కుమారి, ఎంపీటీసీ సభ్యులు వెంకటేశ్వరీ రాంబాబు , సిబ్బంది గ్రామస్తులు చేతుల మీదుగా చిరు సత్కారం చేసారు.

## నేటి నుండి పాలకొల్లులో స్వామి వార్ల కళ్యాణ మహోత్సవాలు



ప్రజాభూమి ప్రతినిధి – పాలకొల్లు


పశ్చిమగోదావరి జిల్లా పాలకొల్లు పట్టణంలో వేంచేసి ఉన్న పంచారామ క్షేత్రం అయిన పార్వతీ సమేత శ్రీ క్షీర రామలింగేశ్వర స్వామి, శ్రీ లక్ష్మీ సమేత శ్రీ జనార్దన స్వామి వార్ల కళ్యాణ మహోత్సవాలు 27వ తేదీ నుంచి ఏప్రిల్ 2వ తేదీ వరకు అత్యంత ఘనంగా నిర్వహించడానికి ఏర్పాట్లు పూర్తి చేసినట్లు దేవస్థానం ఈవో ముచ్చర్ల శ్రీనివాసరావు, ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ మీసాల రామచంద్రరావు తెలిపారు. కళ్యాణ మహోత్సవాలను మంత్రి నిమ్మల రామానాయుడు, సూర్య కుమారి దంపతులు ప్రారంభిస్తారని తెలిపారు. 29వ తేదీన రథోత్సవం అత్యంత ఘనంగా నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. స్వామివార్ల కళ్యాణ మహోత్సవాలకు అధిక సంఖ్యలో భక్తులు హాజరై స్వామి వారి తీర్థ ప్రసాదాలు స్వీకరించాలని వారు కోరారు.

## మూడోసారి నూజివీడు బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా ఇందుపల్లి సత్యప్రకాశ్

ప్రజాభూమి ప్రతినిధి – ఆగిరిపల్లి

నూజివీడు బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా ప్రముఖ న్యాయవాది ఇందుపల్లి సత్యప్రకాశ్ మూడోసారి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ విషయాన్ని అసోసియేషన్ ప్రతినిధులు వెల్లడించారు. విద్యార్థి దశ నుంచే విద్యార్థి, యువజన, కార్మిక రంగాల్లో చురుకుగా పాల్గొన్న ఆయన, భూ పోరాటాల్లో కూడా ముందుండి పనిచేశారు. అలాగే 1995–2000, 2000–2005, 2014–2019 కాలాల్లో నూజివీడు మున్సిపల్ కౌన్సిలర్‌గా సేవలందించారు. ఇప్పటికే 2023–2025 మధ్య రెండు సార్లు బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా పనిచేసిన ఆయన, ప్రస్తుతం ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ లాయర్స్ రాష్ట్ర కార్యదర్శిగా ఉన్నారు. మూడోసారి అధ్యక్షుడిగా ఎన్నికైన సందర్భంగా నూతన, పాత కమిటీ సభ్యులు ఆయనను అభినందించారు.

## శ్రీకాళహస్తి విద్యుత్ కష్టాలకు చెక్: డివిజన్ ఏర్పాటు దిశగా ఎమ్మెల్యే బొజ్జల



ప్రజాభూమి ప్రతినిధి – శ్రీకాళహస్తి టౌన్

శ్రీకాళహస్తి నియోజకవర్గ ప్రజల చిరకాల కోరిక అయిన 'ఏపీ ఎస్పీడీసీఎల్ డివిజన్' ఏర్పాటు దిశగా అడుగులు వేగంగా పడుతున్నాయి. స్థానిక ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి ఈ విషయాన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకుని, నియోజకవర్గ విద్యుత్ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపే దిశగా కార్యాచరణ సిద్ధం చేశారు. ఇందులో భాగంగా తిరుపతిలోని 'విద్యుత్ సౌధ'లో సంస్థ సీఎండీ శివశంకర్ లోతేటితో ఎమ్మెల్యే ప్రత్యేకంగా భేటీ అయ్యారు. ముఖ్యమంత్రి ఆదేశాలతో రంగంలోకి ఎమ్మెల్యే గతంలో విద్యుత్ సరఫరాలో ఉన్న లోపాలు, సాంకేతిక సమస్యల వల్ల ప్రజలు, రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను ఇది వరకే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దృష్టికి ఎమ్మెల్యే తీసుకెళ్లారు. దీనిపై సానుకూలంగా స్పందించిన ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు, తాజాగా ఏపీ ఎస్పీడీసీఎల్ సీఎండీ శివశంకర్ తోలేటి ని ఎమ్మెల్యే కలిసి సుదీర్ఘంగా చర్చించారు. శ్రీకాళహస్తిని ప్రధాన కేంద్రంగా చేస్తూ, వెంకటగిరిని కూడా ఇందులో కలుపుతూ ప్రత్యేక డివిజన్ కార్యాలయాన్ని ఏర్పాటు చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. గత ప్రభుత్వ నిర్లక్ష్యం – ప్రస్తుత ఆవశ్యకత గత ప్రభుత్వ హయాంలో శ్రీకాళహస్తి పరిసర ప్రాంతాల్లో విద్యుత్ వ్యవస్థ ఆధునీకరణకు నోచుకోలేదు. చిన్న పాటి సాంకేతిక లోపం వచ్చినా పరిష్కారానికి ఇతర ప్రాంతాలపై ఆధారపడాల్సి వచ్చేది. ఫలితంగా లో వోల్టేజ్ సమస్యలు: పారిశ్రామిక, వ్యవసాయ రంగాలపై తీవ్ర ప్రభావం చూపాయి. సుదీర్ఘ విద్యుత్ కోతలు: గంటల తరబడి విద్యుత్ నిలిచిపోవడంతో నియోజకవర్గ వాసులు వేధించబడ్డారు. శ్రీకాళహస్తికి 'విద్యుత్ హబ్' హోదా శ్రీకాళహస్తి కేవలం ఆధ్యాత్మిక క్షేత్రమే కాకుండా, సమీపంలోని పారిశ్రామిక ప్రాంతాల దృష్ట్యా ఇక్కడ విద్యుత్ డిమాండ్ భారీగా పెరిగింది. సబ్ డివిజన్ కార్యాలయం ఇక్కడే ఉంటే నిర్ణయాలు వేగంగా తీసుకోవడానికి, మరమ్మతులు త్వరగా పూర్తి చేయడానికి వీలవుతుందని సీఎండీకి ఎమ్మెల్యే వివరించారు. వెంకటగిరితో సమన్వయం చేసుకుంటూ శ్రీకాళహస్తిని విద్యుత్ హబ్‌గా మార్చేందుకు ఆయన ప్రణాళికలు సిద్ధం చేశారు. ప్రజల హర్షం నియోజకవర్గంలోని మండలాల రైతులు, పరిశ్రమలకు నాణ్యమైన విద్యుత్ అందించాలనే లక్ష్యంతో ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి చూపిస్తున్న చొరవపై సర్వత్రా ప్రశంసలు వ్యక్తమవుతున్నాయి. సీఎండీతో జరిగిన ఈ భేటీ సత్ఫలితాలను ఇస్తుందని, త్వరలోనే డివిజన్ కార్యాలయం అందుబాటులోకి వస్తుందని నియోజకవర్గ ప్రజలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు

## ఇది కమీషన్ల కక్కుర్తి ప్రభుత్వం

- చిన్న కాంట్రాక్టర్లను తొక్కేసి బడా కాంట్రాక్టర్లకు సత్వర చెల్లింపులు
- ఎక్కువ బిల్లులుంటే, ఎక్కువ కమీషన్లు వస్తాయని ఆశ
- ఏజెన్సీలు తమ వారిదైతే నిబంధనలు పాటించకపోయినా ఓకే
- :ప్రెస్‌మీట్‌లో పుత్తా శివశంకర్

ప్రజాభూమి ప్రతినిధి – తాడేపల్లి

కార్పొరేట్ కాంట్రాక్టర్లకు మొబిలైజేషన్ అడ్వాన్స్‌ల పేరిట కోట్లలో బిల్లులు చెల్లిస్తున్న కూటమి ప్రభుత్వం, చిన్న కాంట్రాక్టర్లకు మాత్రం నెలల తరబడి చెల్లింపులు చేయకుండా వేధిస్తోందని వైయస్సార్‌సీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి పుత్తా శివశంకర్ ఆక్షేపించారు. ప్రభుత్వ పనుల కోసం చిన్న కాంట్రాక్టర్లు తమ సొంత ఆస్తులు కుదవ పెట్టి తెచ్చిన అప్పులు తీర్చలేక తీవ్ర ఆర్థిక ఇబ్బందులు పడుతున్నా, ప్రభుత్వం పట్టించుకోవడం లేదని ఆయన ధ్వజమెత్తారు. గ్రామీణ మంచినీటి సరఫరా (ఆర్‌డబ్ల్యూఎస్) విభాగంలో కాంట్రాక్టర్లకు 16 నెలలుగా బిల్లులు చెల్లించకపోవడంతో గత్యంతరం లేక వారు రోడ్లపైకి వచ్చి ఆందోళనలు చేస్తున్నారంటే పరిస్థితి ఎంత తీవ్రంగా ఉందో అర్థమవుతోందని పార్టీ కేంద్ర కార్యాలయంలో మీడియాతో మాట్లాడిన పుత్తా శివశంకర్ గుర్తు చేశారు.

**తెచ్చిన అప్పంతా ఏమవుతోంది?: పుత్తా శివశంకర్**

గత ప్రభుత్వంలో జగన్ అమలు చేసిన పథకా లన్నీ రద్దు చేయడంతో పాటు, కొత్తగా ఏ ఒక్క సంక్షేమ, అభివృద్ధి పథకాన్ని పక్కాగా అమలు చేయకపోయినా, టీడీపీ కూటమి ప్రభుత్వం 21 నెలల్లోనే రూ.3.37 లక్షల కోట్లకు పైగా అప్పు చేసింది. మరి ఆ నిధులన్నీ ఏమవుతున్నాయి? వందలాది చిన్న కాంట్రాక్టర్లకు రూ.850 కోట్ల వరకు బిల్లులు చెల్లించాల్సి ఉండగా, అందులో కేవలం 10 శాతం రూ.85.88 కోట్లు మాత్రమే విడుదల చేశారు. కానీ, అదే సమయంలో కార్పొరేట్ కాంట్రాక్ట్ సంస్థలు కేవలం 20 రోజుల క్రితం పెట్టిన బిల్లులకు చెల్లింపులు చేశారు. నిజానికి ఆర్‌డబ్ల్యూఎస్ విభాగంలో జరిగిన పనుల బిల్లుల పేరుతో ఈ వారం రూ.707 కోట్లు విడుదల చేసిన ప్రభుత్వం, అందులో రూ.562 కోట్లు మొబిలైజేషన్ అడ్వాన్సుల పేరిట కార్పొరేట్ కాంట్రాక్ట్ సంస్థలకు చెల్లించింది. ఇది అత్యంత దారుణం.

**కమిషన్ల కోసమే ఈ కక్కుర్తి:** పెద్ద కాంట్రాక్టర్లకు బిల్లులు చేస్తే ఎక్కువ మొత్తంలో కమీషన్లు వస్తాయనే ఉద్దేశంతోనే వారికి చెల్లింపులు చేసి, తమను ఈ ప్రభుత్వం వేధిస్తోందని ఆర్‌డబ్ల్యూఎస్ కాంట్రాక్టర్లు ఆరోపిస్తున్నారు. బిల్లుల చెల్లింపుల్లో జాప్యం వల్ల తమకు 1 శాతం కూడా మిగలడం లేదని, కానీ 7 శాతం కమీషన్లు చెల్లించమంటే ఎవరికి చెప్పుకోవాలని వారు ఆవేదన చెందుతున్నారు.

**శానిటేషన్ పనుల్లో అక్రమ దందా:** ప్రభుత్వ ఆస్పత్రులు, మెడికల్ కాలేజీల్లో శానిటేషన్ పనుల కోసం మ్యాన్ పవర్ ఏజెన్సీలకు టెండర్లు పిలిచి తమ అనుయాయులకే టెండర్లు కట్టబెట్టారు. సిబ్బందికి 95 శాతం హాజరు ఉంటేనే పూర్తిగా బిల్లులు చెల్లించేలా ఎఫ్ఆర్ఎస్ (ఫేషియల్ రికగ్నిషన్ సిస్టం) అనే నిబంధన పెట్టారు. అంతకన్నా తక్కువైతే ఆ మేరకు బిల్లులు కట్ చేయాలనే నిబంధన తీసుకొచ్చారు. కానీ ఆ మేరకు ఎక్కడా హాజరు ఉండక పోవడంతో తమ అనుయాయులు కాబట్టి 65 శాతం హాజరు ఉన్నా పూర్తిగా బిల్లులు చెల్లించేలా మౌఖిక ఆదేశాలు ఇవ్వడం సిగ్గుచేటు. చెల్లింపులు తగ్గితే కమీషన్లు తగ్గుతాయని భావించి ఈ కుట్ర చేశారు. రూ.14 కోట్లు శానిటేషన్ బిల్లులు, రూ.8 కోట్లు సెక్యూరిటీ బిల్లులు చెల్లించారు. రాయలసీమలో సీఎం చంద్రబాబు బంధువుకి చెందిన పద్మావతి ఏజెన్సీకి ఎఫ్ఆర్ఎస్ 61 శాతమే ఉంది. అయినా వంద శాతం బిల్లులు చెల్లించారని పుత్తా శివశంకర్ తెలిపారు.

ప్రజాభూమి

జనరల్ 14

శుక్రవారం 27, మార్చి 2026

## మూడోసారి నూజివీడు బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా ఇందుపల్లి సత్యప్రకాశ్

ప్రజా భూమి ప్రతినిధి-ఆగిరిపల్లి



నూజివీడు బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా ప్రముఖ న్యాయవాది ఇందుపల్లి సత్యప్రకాశ్ మూడో సారి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ విషయాన్ని అసోసియేషన్ ప్రతినిధులు వెల్లడిం చారు.విద్యార్థి దశ నుంచే విద్యార్థి, యువజన, కార్మిక రంగాల్లో చురుకుగా పాల్గొన్న ఆయన, భూ పోరాటాల్లో కూడా ముందుండి పనిచేశారు. అలాగే 1995-2000, 2000-2005, 2014-2019 కాలాల్లో నూజివీడు మున్సిపల్ కౌన్సిలర్‌గా సేవలందించారు.ఇప్పటికే 2023-2025 మధ్య రెండు సార్లు బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా పనిచేసిన ఆయన, ప్రస్తుతం ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ లాయర్స్ రాష్ట్ర కార్యదర్శిగా ఉన్నారు.మూడోసారి అధ్యక్షుడిగా ఎన్నికైన సందర్భంగా నూతన, పాత కమిటీ సభ్యులు ఆయనను అభినందించారు.

## మార్చి 30 వ నాయుడుపేట పుదూరు గ్రామం నందు టిడ్కో గృహాలను ప్రారంభోత్సవం చేయనున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు

పర్యటన ఏర్పాట్లను ఎస్పీ సుబ్బరాయుడుతో కలిసి పరిశీలించిన జిల్లా కలెక్టర్

ఏర్పాట్లను పట్టిష్టంగా ఏర్పాటు చేయాలి: జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్



ప్రజా భూమి ప్రతినిధి-నాయుడుపేట

మార్చి 30 వ నాయుడుపేట పుదూరు గ్రామం నందు టిడ్కో గృహాలను ప్రారంభోత్సవశీ చేయనున్న సందర్భంగా పర్యటన ఏర్పాట్లను పకడ్బందీగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్ తెలిపారు.గురువారం సాయంత్రం నాయుడుపేటలోని పుదూరు గ్రామం వద్ద నిర్మించిన టిడ్కో గృహాలను జిల్లా ఎస్.పి ఎల్.సుబ్బరాయుడు, జాయింట్ కలెక్టర్ గోవిందరావు, అడిషనల్ ఎస్.పి రవిమనోహారాచారి, నాయుడుపేట డి.ఎస్.పి చెంచు బాబు, సూళ్లూరు పేట ఆర్.డి. ఓ దేవేంద్ర రెడ్డి లతోకలిసి ముఖ్యమంత్రి పర్యటించనున్న ప్రాంతాలను, పారిశుద్యం, మొక్కలు నాటడం, మౌలిక సదుపాయాల వంటి ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ .. మార్చి 30 వ నాయుడుపేట మండలం పుదూరు గ్రామం నందు టిడ్కో గృహాలను ప్రారంభోత్సవశీ, గృహప్రవేశం చేయనున్న సందర్భంగా పర్యటన ఏర్పాట్లను పకడ్బందీగా చేపట్టాలని తెలిపారు. ముఖ్యమంత్రి పర్యటించు అన్ని ప్రదేశాలను జిల్లా కలెక్టర్ పరిశీలించి పనులను పూర్తి చేయాలన్నారు. ముఖ్యమంత్రి ప్రారంభించనున్న గృహాలన్నిటికీ త్రాగునీరు, మరుగుదొడ్లు , విద్యుత్ సౌకర్యం వంటి మౌలిక సదుపాయాలు త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయుడుపేట హౌసింగ్ పి.డి శ్రీనివాసరావు, తహసీల్దార్ రాజేంద్ర , మున్సిపల్ కమిషనర్ ఫజల్ ఉల్ల, చిన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఈ వి ఎమ్ గోదాముల భద్రతపై కలెక్టర్ కీర్తి చేకూరి తనిఖీలు

-మరింత కట్టుదిట్టం చేయాలన్న సూచనలు



ప్రజా భూమి ప్రతినిధి-రాజమహేంద్రవరం

తూర్పు గోదావరి జిల్లాలో ఉన్న ఎలక్ట్రానిక్ ఓటింగ్ మెషిన్స్ (ఈవీఎం ) గోదాములను జిల్లా ఎన్నికల అధికారి/కలెక్టర్ కీర్తి చేకూరి గురువారం పరిశీలించారు. కేంద్ర ఎన్నికల సంఘం జారీ చేసిన ఆదేశాలు, మార్గదర్శకాల మేరకు ఈ తనిఖీలు నిర్వహించినట్లు ఆమె తెలిపారు.పరిశీలన అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ, ఈవీఎం ల భద్రత, నిల్వ విధానం, సీసీటీవీ పర్యవేక్షణ, భద్రతా సిబ్బంది ఏర్పాటు వంటి అంశాలను సమగ్రంగా పరిశీలించినట్లు వెల్లడించారు. గోదాముల వద్ద ప్రస్తుతం ఉన్న భద్రతా ఏర్పాట్లు సంతృప్తికరంగా ఉన్నప్పటికీ, మరింత కట్టుదిట్టమైన పర్యవేక్షణ అవసరమని సూచించారు.ప్రత్యేకంగా 24 గంటల సీసీటీవీ నిఘా నిరంతరంగా కొనసాగాలని, తగిన సంఖ్యలో భద్రతా సిబ్బంది నియామకం ఉండాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. అలాగే, కేంద్ర మరియు రాష్ట్ర ఎన్నికల సంఘాల ఆదేశాలను కచ్చితంగా పాటిస్తూ అన్ని భద్రతా ప్రమాణాలు అమలు చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో రాజమహేంద్రవరం ఆర్డీవో ఆర్. శివరాముడు, తహసిల్దార్ పాపారావు, స్థానిక నాయకులు యేళ్ళ వీరభద్రరావు, కలెక్టరేట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మిడ్ డే మీల్ పధకన్ని పెద్దిపాలెం పాఠశాలను పరిశీలించిన ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్య ప్రభ



ప్రజా భూమి ప్రతినిధి-ప్రత్తిపాడు

రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకు పౌష్టికాహారం అందించాలనే ఉద్దేశ్యంతో ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న మధ్యాహ్న భోజన పథకం (మిడ్ డే మీల్) అమలు తీరును ప్రత్తిపాడు మండలం, పెద్దిపాలెం గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో పరిశీలించిన ఎమ్మెల్యే వరుపుల సత్య ప్రభ రాజా విద్యార్థులకు అందిస్తున్న ఆహారాన్ని పరిశీలించి, వంటశాలలో భద్రపరచిన కూరగాయలను, వంట సామాగ్రిని తనిఖీ చేశారు.కొద్దిసేపు విద్యార్థులతో ముచ్చటించి వారికి అందిస్తున్న ఆహార నాణ్యత గురించి, మెనూ ప్రకారం రోజు వారికి అన్ని వండి పెడుతున్నారా లేదా అని అడిగి తెలుసుకున్నారు.వారికి పెడుతున్న మధ్యాహ్న భోజనంపై విద్యార్థులంతా సంతృప్తి వ్యక్తం చేసారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే తోపాటు ఎన్ డి ఏ కూటమి శ్రేణులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కమ్యూనిటీ హెల్త్ సెంటర్ లో ప్రసవాల సంఖ్య పెంచేందుకు చర్యలు తీసుకోవాలి

- పోలవరం డీ సీ హెచ్ ఎస్ డా.ఎం. నీలవేణి దేవి..
- ఖాళీగా ఉన్న డాక్టర్ పోస్టు త్వరలో పూర్తి చేసేటట్టు చూస్తారన్నారు..

ప్రజాభూమి ప్రతినిధి-కూనవరం



మండలం కోతులగుట్ట కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌లో (ప్రభుత్వ ఆసుపత్రి) ప్రసవాల సంఖ్య పెంచేందుకు చర్యలు తీసుకోవాలని పోలవరం జిల్లా డీ సీ హెచ్ ఎస్ డాక్టర్ ఎం. నీలవేణి దేవి తెలిపారు. గురువారం నాడు ఆమె మండలం కోతులగుట్ట కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ను ఆమె సందర్శించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆసుపత్రి ఆసుపత్రిలో ప్రతి నెల ఇచ్చిన లక్ష్యాలను తప్పకుండా సాధించేలా వైద్యాధికారులు వైద్య సిబ్బంది కృషి చేయాలని ఆమె తెలిపారు. ఆసుపత్రిలో ఎక్కువ కాన్పులు జరిగేలా స్టాఫ్ నర్సులు రోగులతో మంచి స్నేహపూరితమైన వాతావరణం కల్పించుకునేలా చూసుకోవాలన్నారు. ఆసుపత్రిలో అన్ని లక్ష్యాలు సాధించుకున్నప్పుడే ఆసుపత్రి అభివృద్ధి కావలసిన సౌకర్యాలు కూడా మెరుగుపడతాయి అన్నారు. అంతేకాకుండా ఆసుపత్రికి వచ్చే రోగులకు మంచి వైద్య సేవలు అందించేలా వైద్యులు వైద్య సిబ్బంది సమన్వయంతో పని పనిచేయాలన్నారు. ఆసుపత్రిలో మెరుగైన వైద్య సేవలు అందించేలా తాను కృషి చేస్తానని తెలిపారు. ఆసుపత్రి లో ఖాళీ గా ఉన్న వైద్యు ల పోస్టులు, వైద్య సిబ్బంది పోస్టులు భర్తీ చేసేందుకు కూడా కృషి చేస్తానన్నారు.ఆసుపత్రి కి వచ్చే రోగులకు ఆయుష్మాన్ భారత్ రిజిస్ట్రేషన్ వివరాలు ప్రతి రోజు ఆన్లైన్లో పొందుపరచాలని ప్రతి ఒక్క ఓపి రిజిస్ట్రేషన్ ఆన్లైన్లో కనిపించేలా చూడాలని తెలిపారు అలాగే ఆరోగ్యశ్రీ సేవలు కూడా ప్రతి రోజు ఆన్లైన్లో రిజిస్ట్రేషన్ చేయాలన్నారు తద్వారా ఆసుపత్రికి మంచి ఆదాయం వస్తుం దని తెలిపారు. ఆదాయంతో మందులు వైద్య పరికరాలు కొనుక్కునే వీలు ఉంటుందని తెలిపారు. ఆసుపత్రిలో చిన్న పిల్లలకు మెరుగైన వైద్య సేవలు అందించేలా చూడాలన్నారు. ఈ సందర్భంగా ఆమె రోగులతో వైద్య సిబ్బందితో మాట్లాడి ఆసుపత్రిలో వైద్య సేవలు గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో చింతూరు ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ఎం వి కోటిరెడ్డి, మండల ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. కె మహేష్ బాబు, వైద్యులు డా తేజ, డా. అరుణ్, హెడ్ నర్స్ బొజ్జి, ఫార్మసీ ఆఫీసర్ తుష్టి జోగారావు, జూనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్ రెడ్డి సిబ్బంది కే పలీనా రాజేశ్వరి అనసూయ తులసి రాజమణి, దేవి ప్రసన్న నగేష్ దిలీప్ కుమార్ సతీష్, నరసమ్మ తేజ ఎన్ ఆర్ సి కౌన్సిలర్ రమేష్ నాచుపల్లి వెంకన్న ఆరోగ్య మిత్ర సర్వేశ్వరరావు ప్రసాద్ రమాదేవి కాలేపు సాయికుమార్, సుబ్బయ్య భువనేశ్వరి తులసి శ్రావణి కన్నమ్మ కూర జోగయ్య, అఖిల్ బాపిరాజు సురేష్, భద్రకాళి, పావని,సుబ్బారావు, శివల్లి తదితరులు పాల్గొన్నారు.

# నిలకడగా క్షతగాత్రుల ఆరోగ్యం

వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి మంత్రి సత్యకుమార్ యాదవ్

ప్రజాభూమి ప్రతినిధి-అమరావతి

మార్కాపురం జిల్లాలో జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో గాయపడిన వారి ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉందని రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ వెల్లడించారు.

బస్సు ప్రమాదంపై గురువారం రాత్రి ప్రకాశం, మార్కాపురం జిల్లాల వైద్య ఆరోగ్య శాఖ అధికారులు టి వెంకటేశ్వర్లు, డాక్టర్ టి వాణిశ్రీ, డైరెక్టర్ ఆఫ్ పబ్లిక్ హెల్త్ పదాబవతి, డైరెక్టర్ అఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ డాక్టర్ రఘునందన్, ఒంగోలు జీజీహెచ్ వైద్యులు, ఇతర అధికారులతో మంత్రి సమీక్ష జరిపారు. ఈ సందర్భంగా ప్రకాశం, మార్కాపురం జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారులు మాట్లాడుతూ ఒంగోలు, మార్కాపురం సర్వజన అసుపత్రుల్లో చికిత్స పొందుతున్న 28 మందిలో ముగ్గురు డిశ్చార్జి (ఒంగోలు జీజీహెచ్ నుంచి) అయ్యారని తెలిపారు. ప్రైవేటు కార్పొరేట్ అసుపత్రిలో ఒకరు చికిత్స పొందుతున్నారని వెల్లడించారు. వీరందరి ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉందని, ఉన్నత వైద్యాన్ని అందిస్తున్నామని వెల్లడించారు. వైద్యుల సూచనలు అనుసరించి మాత్రమే క్షతగాత్రులను డిశ్చార్జి చేస్తున్నామని పేర్కొన్నారు ఉదయం 14 మందిని, సాయంత్రం మరో ఇద్దరిని మార్కాపురం జీజీహెచ్ నుంచి ఒంగోలు జీజీహెచ్ కు పంపించినట్లు వెల్లడించారు అందించిన చికిత్సతో నలుగురు పూర్తిగా కోలుకున్నారని ఒంగోలు జీజీహెచ్ వైద్యులు వెల్లడించారు. ఒకరికి 25% వరకు కాలిన గాయాలైనట్లు చెప్పారు. వేకువజామున ప్రమాద జరిగిన కాసేపటికే క్షతగాత్రులను 108 అంబులెన్సుల ద్వారా మార్కాపురం అసుపత్రికి తరలించి, అందించిన సత్వర చికిత్సతో క్షతగాత్రులు త్వరగా కోలుకోవడానికి వీలు ఏర్పడింది. ఎముకలు విరగడం, తల, కాళ్లు, చేతులకు గాయాలతో క్షతగాత్రులు అనుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు పలువురికి వెన్నుపూస (స్పైన్) దెబ్బతినడంతో అందుకు తగ్గ చికిత్స అందిస్తున్నామని మంత్రికి అధికారులు వివరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ బాధితులకు ఉన్నత వైద్యం అందించాలని, నిపుణుల సలహాలు సూచనలు తీసుకోవాలని, అప్రమత్తంగా ఉండాలని అధికారులను ఆదేశించారు. మరోవైపు..మంత్రి సత్యకుమార్ ఆదేశాల మేరకు ప్రకాశం జిల్లా కలెక్టర్ రాజబాబు కూడా వైద్యులు, అధికారులతో ఎప్పటికప్పుడు క్షతగాత్రుల ఆరోగ్య పరిస్థితిని తెలుసుకుంటూ తగిన ఆదేశాలిచ్చారు.

**హుటాహుటిన మార్కాపురం జీజీహెచ్ కు చేరుకున్న వైద్యులు**

ప్రమాదం గురించి సమాచారం అందిన వెంటనే అధికారులు మార్కాపురం అర్బన్, గజ్జలకొండ, తిప్పాయపాలెం, తర్లుపాడు, పెద్దారవీడు పీహెచ్సీల వైద్యులు, ఇతర సిబ్బందిని హుటాహుటిన మార్కాపురం జీజీహెచ్ కు పంపారు.

దీనివల్ల సత్వరం క్షతగాత్రులకు వైద్య సేవలు అందించేందుకు వీలు ఏర్పడింది. మరోపక్క న్యూరో, జనరల్ సర్జరీ, అర్థ, ఇతర వైద్యుల ద్వారా ఒంగోలు జీజీహెచ్లోని వారికి వైద్య సేవలు అందుతున్నాయి. మృతదేహాలకు పోస్టుమార్టం అనంతరం వాటిని మార్కాపురం జీజీహెచ్ లోని శవాగారంలో భద్రపరిచారు. ఈ మేరకు తగిన ఏర్పాట్లు జరిగాయి. మృతదేహాల నుంచి సేకరించిన నమూనాలను ఫోరెన్సిక్ ల్యాబ్కు పంపారు. అలాగే వారి రక్త సంబంధికుల నుంచి సేకరించిన నమూనాలను సైతం పరీక్షిస్తున్నారు ఈ రిపోర్టులకు అనుగుణంగా మృతదేహాలు అప్పగింత జరుగుతుంది గుర్తుపట్టలేని విధంగా మృతదేహాలు ఉన్నాయి నమూనాల పరీక్షల ఫలితాల అనుసరించి తదుపరి చర్యలు ఉంటాయి.

# అమరావతి కోసం అసెంబ్లీ తీర్మానం చంద్రబాబు డ్రామా

- రైతులు, ప్రజలను మభ్య పెట్టడానికి చేస్తున్న ఎత్తుగడ
- రాజధాని నిర్మాణం పేరుతో అంతులేని అవినీతి, దోపిడి
- ఇప్పటికీ రైతులకు ఇచ్చిన మాట నిలబెట్టుకోని ప్రభుత్వం
- రైతుల్లో మొదలైన అనుమానాలు. ప్రశ్నిస్తున్న అన్నదాతలు
- వీటన్నింటి నుంచి డైవర్షన్ కోసం చంద్రబాబు ప్రయత్నం
- అందుకే అసెంబ్లీ తీర్మానం అంటూ సజ్జల రామకృష్ణారెడ్డి వెల్లడి

ప్రజాభూమి ప్రతినిధి-తాడేపల్లి

అమరావతి కోసం అసెంబ్లీ తీర్మానం చంద్రబాబు కొత్తగా డ్రామా మొదలు పెట్టారని, రైతులు, ప్రజలను మభ్య పెట్టడానికి ఆయన చేస్తున్న మరో ఎత్తుగడ అది అని వైయస్సార్ సీపీ స్టేట్ కోఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి స్పష్టం చేశారు. రాజధాని నిర్మాణం పేరుతో అంతులేని అవినీతి, దోపిడి చేస్తున్నారన్న ఆయన, ఇప్పటికీ రైతులకు ఇచ్చిన మాట ప్రభుత్వం నిలబెట్టుకోలేదని, దీంతో రైతుల్లో అనుమానం మొదలై, ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్నారని, వీటన్నింటి నుంచి డైవర్షన్ కోసం చంద్రబాబు, అమరావతిపై అసెంబ్లీ తీర్మానం అంటూ, పక్కదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారని ఆక్షేపించారు.వైయస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో మీడియా ప్రశ్నలకు పార్టీ స్టేట్ కోఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి స్పష్టంగా సమాధానం చెబుతూ, అనేక విషయాలు తేటతెల్లం చేశారు.

అసలు అమరావతి కోసం తీర్మానం ఎందుకు? అన్న సజ్జల రామకృష్ణారెడ్డి, ఆ పరిస్థితి ఎందుకు వచ్చిందని, ఎవరు అభ్యంతరం చెప్పారని ప్రశ్నించారు. అమరావతి నిర్మాణాలను ఎవరు అడ్డుకున్నారని నిలదీసిన ఆయన, వీటన్నింటికీ చంద్రబాబు సమాధానం చెప్పాలని కోరారు. అసెంబ్లీలో తీర్మానంతో చంద్రబాబు ఏం చెప్పదల్చారన్న ఆయన, నిజంగా చర్చ కోరుకుంటే, కౌన్సిల్‌ను సమావేశపరచాలి కదా? అని ప్రశ్నించారు. నిజానికి అక్కడా చర్చ జరగాలి కానీ, అది చంద్రబాబు కోరుకోవడం లేదని, అందుకు కారణం, మండలిలో సభ్యులు లేవనెత్తే ప్రశ్నలకు ప్రభుత్వం వద్ద సమాధానం లేదని తేల్చి చెప్పారు.మీడియా ప్రశ్నలకు సమాధానంగా శ్రీ సజ్జల రామకృష్ణారెడ్డి ఇంకా ఏం మాట్లాడారంటే"అసలు రాజధాని అమరావతిపై తీర్మానం ప్రసక్తి ఎందుకొచ్చిందో ముందు చంద్రబాబుగారు సమాధానం చెప్పాలి. ఎవరు అభ్యంతరం చెప్పారు? ఎవరు అడ్డుపడ్డారు? అన్న దాన్ని చంద్రబాబు వివరించాలి. 2014లో కూడా శాశ్వత రాజధాని నిర్మాణం కోసం ఒక సరైన పద్ధతిలో త్వరగా పునాది వేయడం కానీ, వేగంగా పూర్తి చేసి, అందుబాటులోకి తీసుకురావడంపై కానీ దృష్టి పెట్టలేదు. ఆయన ఎంతసేపూ ఒక శాశ్వత కామధేనువుగానో, దోపిడికి సాధనంగానో రాజధానిని ఎంచుకున్నాడు అనేది నిజం. తర్వాత అదే రుజువైంది.ఆ దిశలోనే 2014--19 మధ్య కొత్తగా ల్యాండ్ పూలింగ్ అని పేరు పెట్టి వేల ఎకరాల భూసమీకరణ చేశారు. ఆ భూముల హద్దులన్నీ చెరిపేశారు. ఇంకా వేల కోట్లతో తాత్కాలిక సచివాలయం, అసెంబ్లీ కట్టారు. అవి కాదు, శాశ్వత నిర్మాణాలు చేస్తానని పనులు మొదలు పెట్టారు. అక్కడ రోడ్లు, కనీస మౌలిక వసతుల కల్పన కోసం ఎకరాకు రూ.2 కోట్లు కావాలి. అంటే దానికే ఏకంగా రూ.2 లక్షల కోట్లు కావాలి. ఆ స్థాయిలో ప్రణాళికలు వేశారు. అంతా చేసి, ఆ 5 ఏళ్లలో రాజధాని నిర్మాణం కోసం చంద్రబాబు చేసిన ఖర్చు కేవలం రూ.5 వేల కోట్లు మాత్రమే వేల కోట్లతో తాత్కాలిక అసెంబ్లీ, సచివాలయం కట్టారు. అది కూడా వర్షం వస్తే ఎటు వెళ్లాలో తెలియని పరిస్థితి. అదే వారు ఆ 5 ఏళ్లలో చేసిన పని. ఆ ప్రకారం మొత్తం రాజధాని కట్టడానికి ఎన్నేళ్లు పడుతుంది? దానికి ఎన్ని లక్షల కోట్లు కావాలి? రాజధాని పేరుతో చంద్రబాబు ఒక అవినీతి యజ్ఞం మొదలు పెట్టాడు. దానికి రాష్ట్ర ప్రజలు సమిధలు కావాలా?. ఆ తర్వాత వచ్చిన వైయస్సార్‌సీపీ ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమంలో అమరావతి కూడా ఒక భాగం. ఇప్పుడు చంద్రబాబు వచ్చి రెండేళ్లైంది.కానీ, చంద్రబాబు ఈరోజు తీర్మానం పేరుతో మరో డ్రామాకు తెర ఎత్తాడు. అందుకు ఈరోజు ఎల్లో మీడియాలో రాసిన కథనాలే రుజువు. తీర్మానం చేయగానే నిర్మాణం పూర్తైనట్లు కాదు కదా?

అమరావతిపై తీర్మానం చేయాలంటే, కౌన్సిల్‌ను కూడా సమావేశపర్చాలి. అక్కడ సభ్యులు ప్రశ్నలు వేస్తారు కాబట్టి, మండలిని సమావేశపర్చడం లేదు. ఎందుకంటే అక్కడ ప్రభుత్వం సమాధానం చెప్పలేదు. ఆరోజు 5 ఏళ్లలో తాత్కాలిక భవనాల నిర్మాణం పేరుతో వేల కోట్లు కొట్టేశారు. ఆరోజు అక్కడ తాత్కాలిక భవనాలను చదరపు అడుగు (ఎస్ఎఫ్టీ) రూ.3,500 అంచనా వ్యయంతో మొదలు పెట్టారు. కానీ, చివరకు పనులు పూర్తయ్యే సరికి ఒక్కో చదరపు అడుగుకు ఏకంగా రూ.19 వేలకు పైగా చెల్లించారు. ఇప్పుడూ దోపిడికి మార్గంగా చూస్తున్నారు.కొత్త ప్లాన్ కోసం రూ.400 కోట్లు ఇస్తున్నారట! మరి అప్పుడు తీసుకున్న డిజైన్లు ఏమయ్యాయి? బిల్డింగ్‌లకు నాడు పునాదులు తీసి మొదలుపెట్టిన టెండర్లన్నింటినీ ఎవరూ అడగకపోయినా రద్దు చేసి, మళ్లీ టెండర్లు





పిల్చారు. మళ్లీ అదే కాంట్రాక్టర్లకు 4.85 శాతం పెంచి ఇచ్చారు. ఎందుకంటే, 5 శాతానికి మించి అంచనా పెంచితే, కొత్తగా టెండర్లు పిలవాలి. అలా ఆ కాంట్రాక్టర్లకే 4.85 శాతం పెంచి ఇచ్చారు. ఈసారి చదరపు అడుగు నిర్మాణ అంచనా వ్యయం రూ.11 వేల నుంచి రూ.12 వేల వరకు ఉంది.దీన్ని బట్టి ప్రజలు ఊహించుకోవాలి. ఎస్ఎఫ్‌టీకి దాదాపు రూ.12 వేలకు ఇస్తున్నారు. పనులు పూర్తయ్యే వరకు అది ఏకంగా రూ.50 వేలకు చేరుతుందేమో! దీన్ని చూస్తేనే భయమేస్తోంది. అమరావతి పేరుతో చేస్తున్న దోపిడి, దాన్ని శాశ్వత దోపిడి వనరు కింద చేసుకున్న విధానం చూస్తేనే భయమేస్తుంది. ఈ ఊబి ఎక్కడికి పోతుందో తెలియదు. అవినీతి ఊబి చంద్రబాబు క్రియేట్ చేసింది ఎక్కడికి పోతుందో తెలియదు.అమరావతికి సంబంధించి ఒక్క సమాచారం అయినా వస్తుందా? మేము ఎన్ని విధాలుగా ఆర్టీఐ ద్వారా ప్రయత్నించినా, వివరాలు చెప్పడం లేదు.

పాత బిల్డింగ్‌లకు సంబంధించి రూ.5 వేల కోట్లు మొబిలైజేషన్ నిధులు ఇచ్చారు. ముందే అడ్వాన్స్ ఇచ్చి, పనులు చేయమనడం లేదు. రూ.47 వేల కోట్లు రుణాల్లో రూ.9 వేల కోట్లు విడుదల చేయించుకున్నారు. అందులో రూ.5 వేల కోట్లు మొబిలైజేషన్‌గా ఇచ్చారు. దాంట్లో నుంచే రూ.950 కోట్లు అన్నదాత సుఖీభవకు ఇచ్చారట. అంటే లెక్క లేదు. అప్పు ఇచ్చే వారుంటే ఎగబడుతున్నారు. అప్పుల కోసమే పలుకుబడి ఉపయోగిస్తున్నారు. అవినీతిని, ఎడాపెడా అప్పులను ఎవరైనా ప్రశ్నిస్తే, వారు అమరావతికి వ్యతిరేకం అని ప్రచారం చేస్తున్నారు. ఏం అమరావతి రాష్ట్రంలో భాగం కాదా? మాకు ఇక్కడ సీట్లు రాలేదా? ఇప్పుడు కూడా ఓట్లు తక్కువేం రాలేదు కదా?రైతుల భూములు లాక్కుని, వారికి ఇచ్చిన మాట ప్రకారం లేఅవుట్లు చేయకుండా ప్లాట్లు ఇవ్వ లేదు. నిజానికి లేఅవుట్లు ఎక్కడా చేయలేదు. అన్నీ పేపర్ల మీదే ఉన్నాయి. ఎక్కడైనా ఇచ్చినా.. చెరువులు, కుంటల్లోనే ఉన్నాయి. దాని వల్ల ఆ కుటుంబాలు నానా ఇబ్బంది పడుతున్నాయి. పిల్లల పెళ్లిళ్లు చేయాలన్నా నానా తంటా పడుతున్నారు. చివరకు వారు తమ ఆస్తి ఇది అని చెప్పుకోవడానికి కూడా ఏమీ లేదు. ఆ రైతులను చూస్తే, మాకు చాలా బాధనిపిస్తోంది.కనీసం కరకట్ట రోడ్డు విస్తరణ కూడా చేయలేదు. అదే సింగిల్ రోడ్. ప్రధానంగా వచ్చింది ఏదైనా ఉందంటే.. వెస్టన్ బైపాస్ రోడ్. ఖాజా నుంచి గొల్లపూడి వరకు. దాన్ని పూర్తి చేసింది జగన్‌గారే అయితే అది తామే పూర్తి చేసుకున్నట్టుగా చెప్పుకుంటున్నారు.

తమకు కావాల్సిన వారికే కాంట్రాక్ట్‌లు ఇస్తూ కమిషన్లు తీసుకుంటున్నారు. గతంలో రూ.2 వేల కోట్ల లావాదేవీలు, కమిషన్లపై ఆదాయపు పన్ను శాఖ నుంచి చంద్రబాబు పీఏ పెండ్యాల శ్రీనివాస్‌కు నోటీస్ ఇచ్చారు. అది అక్కడితో ఆగిపోయింది.ఈరోజు చంద్రబాబు ఎన్డీఏలో భాగస్వామిగా ఉన్నారు. కాబట్టి, అంతా మేనేజ్‌మెంట్.

రాజధాని సెల్ఫ్ ఫైనాన్స్ అంటున్నారు. అదెలా చేస్తారో తెలియదు. అంటే, లక్ష కోట్లు అప్పును ఎకరాల ధరతో విభజిస్తారట. మరి నిజంగా అక్కడ అంత ధర ఉందా? చంద్రబాబు అక్కడ భూమిని గజం రూ.7,500 చొప్పున కొన్నాడు. తన కోడలి పేరుతో కొన్నాడు. ఆ ప్రకారం చూస్తే ఎకరం రూ.4 కోట్లు మాత్రమే అవుతుంది. మరి 8 వేల ఎకరాలు. రూ.4 కోట్ల చొప్పున లెక్కిస్తే ఎంత అవుతుంది? అందుకే మళ్లీ చెబుతున్నాం. మా పార్టీ కానీ, మా నాయకుడికి కానీ ఒకటే స్థిరమైన అభిప్రాయం. మేము అమరావతి ప్రాంతానికి వ్యతిరేకం కాదు. రాజధాని నిర్మాణం పేరుతో చేస్తున్న దోపిడిని మాత్రమే వ్యతిరేకిస్తున్నాం.ఇప్పుడు అమరావతిలో సామాన్యులు, నిరుపేదలు ఉండే పరిస్థితి ఉందా? చివరకు అక్కడ పేదలకు ఇచ్చిన ప్లాట్లు కూడా రద్దు చేశారు కదా? అక్కడ ఆర్గానిక్‌గా ఎలా, ఎప్పుడు డెవలప్ అవుతుంది? అక్కడికి ప్రజలు ఎప్పుడొస్తారు? ప్రభుత్వానికి ఆదాయం ఎలా వస్తుంది?ఆరోజు అదే అమరావతిని ఇంటర్నేషనల్ సిటీ అన్నారు. అప్పుడు 33 వేల ఎకరాలు తీసుకున్నారు. మరి ఇప్పుడు మరో 30 వేల ఎకరాలు కావాలంటున్నాడు. ఆతర్వాత ఇంకా కావాలంట. ఎందుకయ్యా అంటే, ఇప్పుడున్న భూమితో కేవలం మున్సిపాలిటీ అవుతుంది అంటున్నారు. సింగపూర్ మాదిరిగా ఇంటర్నేషనల్ సిటీ కావాలంటే, మళ్లీ 30 వేలకు పైగా ఎకరాలు కావాలని చెబుతున్నాడు. దీ ం తో రైతులకు అనుమానం కలుగుతోంది. ఒకవేళ మీరు భూముల ఒకేసారి వేల ఎకరాలు అమ్మకానికి పెట్టినా, కొనడానికి ఎవరొస్తారు? అంత మొత్తం ఎవరు పెట్టుబడి పెడతారు? ఇంకా, మీరు అనుకున్న ధర వస్తుందా? ఈలోగా వడ్డీలు ఎంత పెరుగుతాయి? రుణాలు తిరిగి ఎలా చెల్లిస్తారు? ఇ వ నీ ్న గట్టిగా నిలదీస్తాం కాబట్టే, అమరావతిపై తీర్మానం కోసం మండలిని సమావేశపర్చడం లేదని" సజ్జల రామకృష్ణారెడ్డి స్పష్టం చేశారు.